ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 105 పేజీలు: 12 వెల: 6.50

**ప్రధాని మోడీ ఆస్తులు మొత్తం రూ. 3.02 కోట్లు!** 9లో

**తీహార్ జైలును పేల్చేస్తామని బెదిరింపులు**

## సిఎం జగన్‌పై గవర్నర్‌కు చంద్రబాబు ఫిర్యాదు

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ ప్రభుత్వం చివరి నిమిషంలో తన సొంత కాంట్రాక్టరుకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు చేసేందుకు సిద్దమైందని మాజీ సీఎం చంద్రబాబు ఆరోపించారు. దీనిని తక్షణమే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఆ మేకు ఆయన గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లేఖను రాసారు. లబ్దిదారులకు చెందాల్సిన నిధులను జగన్ సొంత కాంట్రాక్టర్లుకు విడుదల చేసారని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్‌ను కొన్ని నెలల ముందు డిబిటి పథకాలకు సిఎం జగన్ అధికారికంగా బటన్ నొక్కినా గడువులోపు లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ కాలేదో చెప్పాలని కేంద్ర ఎన్నికల సంఘం కుడా రాష్ట్ర ప్రభుత్వ ప్రశ్నించింది. ప్రభుత్వ నిర్వహణ కోసం రిజర్వు బ్యాంకు, బ్యాంకుల నుంచి తరచూ ఓవర్ డ్రాఫ్ట్ వెళ్లిందన్నారు. అప్పులపైనే ఆధారపడి రోజు వారీ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని లేఖలో ప్రస్తావించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, పిఎఫ్, మెడికల్ రీయింబర్స్ వంటి వాటిని కుడా చెల్లించ కుండా ప్రభుత్వ బకాయిలు పెట్టిందని విమర్శించారు.

ఆరోగ్యశ్రీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించక పోవడంతో సేవలు నిలిపేస్తామని ఆసుపత్రి యాజమాన్యాలు చెబుతున్నాని పేర్కొన్నారు. ఫైనాన్స్ కమీషన్ ద్వారా పంచాయతీ రాజ్‌కు చెందాల్సిన నిధులను సైతం >>2

# ఆగని 'పోల్' హింస



మంగళవారం కారంపూడిలో దుండగుల దాడిలో దగ్ధమవుతున్న కారు

**పలు ప్రాంతాల్లో కొనసాగిన ఘర్షణలు**

**కాల్పులు, లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం**

**టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై దాడి**

**పద్మావతి వర్సిటీలో భయానక వాతావరణం**

**అనిల్ నిర్బంధం, సురక్షితంగా తరలింపు**

**తాడిపత్రిలో అదనపు ఎస్పీకి తీవ్ర గాయాలు**



దాడిలో తీవ్రంగా గాయపడిన పులివర్తి నాని



కారంపూడి టిడిపి కార్యాలయంలో ధ్వంసమైన కుర్చీలు



తాడిపత్రిలో రాళ్లదాడిలో తీవ్రంగా గాయపడ్డ పోలీసుకు చికిత్స చేస్తున్న దృశ్యం

**(ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్)**

ఎన్నికల పోలింగ్ సమయంలో ప్రారంభమైన విధ్వంసకాండ మరుసటి రోజైన మంగళవారం మరింత తీవ్రరూపం దాల్చింది. వైఎస్సార్సీ తెలుగుదేశం పార్టీ వర్గాలు పరస్పర దాడులకు పాల్పడటంతో అనేక ప్రాంతాలు రణరంగంగా మారాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఘర్షణలు జరిగాయి. అల్లరి మూకలను చెదం గొట్టేందుకు పోలీసులు పలుమార్లు లాఠీ ఛార్జీ చేయాల్సి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో గాలిలో కాల్పులు జరిపారు. భాష్పవాయు ప్రయోగించి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ ఘటనల్లో అదనపు ఎస్పీ, సిఐతో పాటు కొందరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్రబలగాలు కూడా రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది. ఒక చోట ప్రశాంత వాతావరణం కల్పించే లోగా మరో ప్రాంతంలో అల్లర్లు చెలరేగడం ప్రారంభించాయి. వైఎస్సార్సీ, తెలుగుదేశం పార్టీ వర్గాల పరస్పర దాడుల్లో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లింది. పోలీసులు, మిలట్రీ దళాలు జోక్యం చేసుకుని ఎప్పటికప్పుడు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశాయి.

అయినప్పటికీ ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. ముఖ్యంగా దక్షిణ ఆంధ్ర, రాయలసీమల్లో ఈ ప్రభావం అధికంగా కనిపించింది. తిరుపతిలోని మహిళా వర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలకు వెళ్లి తిరిగి వస్తున్న చంద్రగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులవర్తి వెంకట మణిప్రసాద్ (నాని)పై ఒక్కసారిగా సుమారు వంద మంది వరకు మూకమ్మడి దాడి చేశారు. ఈ ఘటనలో నానితో పాటు గన్‌మెన్‌కు గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో అక్క డికి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేంద్రబలగాలు ఘటనాస్థలం >>2

## ప్రజల తీర్పు కూటమికే అనుకూలం



### వారణాసిలో విపక్ష నేత చంద్రబాబు

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజల తీర్పు ఎన్డీఏ కూటమికే అనుకూలరీతిలో ఉంటుందని, చెడుపై మంచి సాధించిన విజయంగా చరిత్రలో లిఖితమవుతుందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. మంగళవారం ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి వారణాసి వెళ్లారు. అక్కడ ప్రధాని నరేంద్రమోడీ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో క్లుప్తంగా మాట్లాడుతూ భారత సార్వభౌమ్యత్వాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి ప్రధాని నరేంద్రమోడీకి మాత్రమే ఉందన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400లకిపైగా స్థానాలు సాధించబోతుందని తెలిపారు. ఎపిలో కూటమి అత్యంత శక్తివంతంగా ఓటర్లను ప్రభావితం చేసిందన్నారు. ప్రజలు ముఖ్యంగా మహిళలు సిఎం జగన్‌పై అత్యంత వ్యతిరేకతతో అర్ధరాత్రి రెండు గంటలు దాటిన పోలింగ్‌లో పాల్గొన్నారన్నారు. పెరిగిన పోలింగ్ శాతం తమకు అనుకూలరీతిలో ఉంటుందన్నారు. ప్రపంచంలోనే ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోనే భారత్ ప్రపంచంలోనే కీలక పాత్రను పోషిస్తోందన్నారు. 2047కి భారత్ వికసిత్ భారత్‌గా మారుతుందన్నారు. ఎపిలో ఎన్‌డిఎ కూటమి అధికారం చేపడుతుందన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఎపి ప్రజలు సిఎం జగన్‌కు బై,బై చెప్పారన్నారు.



## మళ్లీ అధికారం మాదే

**మహిళలు, వృద్ధులు ఎంతో అండగా నిలిచారు: సిఎం జగన్**

**17 నుంచి సిఎం విదేశ పర్యటన**

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంపైన అత్యంత విశ్వాసం ఉన్నందునే మహిళలు, వృద్ధులు మనకు అండగా నిలిచారని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. మంగళవారం ఎక్స్ సామాజిక మాధ్యమంలో ట్వీట్‌లో అవ్వతాతలు, అక్కచెల్లెళ్లు, యువత, సచివాలయ ఉద్యోగులు తనపై అత్యంత ప్రేమతో అర్ధరాత్రుల వరకు బారులు తీరి ఓట్లు వేయడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన జీవితం ధన్యమైందన్నారు. నన్ను తిరిగి అధికారంలో చూడాలన్నదే వారి ఆకాంక్ష అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ అత్యధిక స్థానాలతో గెలుపును సాధిస్తున్నామని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. తాను ప్రజలకు రుణపడి ఉంటానన్నారు.. తిరిగి అధికారాన్ని చేపడుతున్నామన్నారు. గత ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన 99శాతం వాగ్దానాలను అమలు చేసామ న్నారు.. ఈ ఎన్నికల్లో తొమ్మిది కీలక హామీలో నవరత్నాలు ప్లస్ ప్రజలు ముందు ఉంచామ న్నారు. అమలుగాని వాగ్దానాలు చేయలేనని ప్రజలు స్పష్టంగా చెప్పానన్నారు. ఎవ్వరు ఎన్ని చెప్పిన, ఎంత దుష్ప్రచారం చేసిన జనం తన పక్కన నిలిచారన్నారు. తమ బిడ్డ మాట నిలబడతాడని నమ్మారన్నారు. అందుకే వారు తనకు తిరిగి పట్టం కడుతున్నా >>2



## అధికంగా పెరిగిన పోలింగ్ శాతం

**హింసాకాండకు పాల్పడిన పలువురిపై కేసులు**

**ఎక్కడా రీపోలింగ్ అవసరం లేదు: సిఇఓ మీనా**

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో చోటు చేసుకున్న అవాంఛనీయ పరిస్థితిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నామని ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. ఆయా ఘటనలకు బాధ్యులపైన కేసులు నమోదయినట్లు వివరించారు.

తెనాలి శాసనసభ్యుడు అన్నాబత్తునిపై కేసు నమోదైనట్లు వివరించారు. ఎక్కడా రీపోలింగ్ జరిపే పరిస్థితులు లేవని పునరుద్ఘాటించారు. ఎన్నికల పోలింగ్ శాతం ఎంత అనే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిన్న పోలింగ్ ముగిసే నాటికి బారుల్లో ఉన్న ఓటర్లుకు ఓటింగ్‌కు అనుమతిని ఇచ్చామన్నారు. దీని వలన రాత్రి 2గంటలు దాటిన తరువాత కూడా ఈ వేకువ జాము వరకు పోలింగ్ సాగిన పరిస్దితులు న్నాయన్నారు. ప్రాథమికంగా సోమవాకం అర్ధరాత్రి దాటే సమయానికి 78.25 శాతం నుంచి 79.14శాతం వరకు పోలింగ్ జరిగిందన్నారు 1.2శాతం పోస్టల్ బ్యాలెట్‌లను అనుసరించి తుది పోలింగ్ శాతం 81శాతం నుంచి 82శాతం ఉంటుందని భావిస్తున్నామన్నారు. కొద్దిగా పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. 2019 ఎన్నికల్లో 0.6పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌తో కలిపి 79.2శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పోటీ చేసిన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో 86.97 శాతం పోలింగ్ >>2



## నాలుగు రోజులు వర్ష సూచన

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో నాలుగురోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని మంగళవారం విజయవాడ వాతావరణ శాఖాధికారులు తెలిపారు. ఇప్పటికే ఎపిలో గత రెండు రోజులు ఆకాశం మేఘా వృతమై ఉంటుంది. అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురుస్తున్నాయి. విజయవాడ, గుంటూరు, ఏలూరు, ప్రకాశం, ఉత్తరాంధ్ర తదితర ప్రాంతాల్లో సాధారణ వర్షాలు కురిస్తాయి. నిన్న పోలింగ్ సందర్భంలో వర్షాలకు ఓటర్లు ఇబ్బందులు పడ్డ పరిస్దితులు ఏర్పడాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ ఇంకో నాలుగు రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వానలు కురుస్తాయని, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. రాష్ట్రంలో ఈ సారి ముందుగానే నైరుతుపవనాలు ప్రవేశించను న్నాయి. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, దాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళా ఖాతం, నికోబార్ దీవుల్లోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ చెబు తుంది. దక్షిణ కర్నాటక నుంచి వాయవ్య >>2

## ఛత్తీస్‌గఢ్‌లో 30 మంది మావోయిస్టుల లొంగుబాటు

**9 మందిపై రూ. 39 లక్షల రివార్డు**



పోలీసు అధికారుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు క్రమక్రమంగా ఉనికి కోల్పోతున్నారా ..? అంటే అవుననే సమాధానం వస్తుంది. ఇటీవల వరుస ఎన్‌కౌంటర్‌లు లొంగుబాట్లతో మావోయిస్టుల ఉద్యమం డైలమాలో పడింది. గడిచిన రెండు నెలల వ్యవధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటి వరకు సుమారు 100 మంది మావోయిస్టులు మృతిచెందగా ... బీజాపూర్ జిల్లాలోని 180 మందిని అరెస్టు చేయగా ... సైదు నెలల కాలంలో 76 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం పోలీసులు చేపట్టిన లోన్‌వర్రట్ (ఇంటికి రండి) మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాలు సఫలీకృతం అవుతు న్నాయి. అందులో భాగంగా బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట మంగళవారం 30 మంది మావోయిస్టులు లొంగిపోయారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఐజీ ఎస్కే మిత్ర, ఎస్పీ జితేందర్ యాదవ్ ఈ లొంగుబాట్లకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

లొంగిపోయిన వారిలో మిట్కీ కాకేమ్ అలియాస్ సరిత రూ. 8లక్షలు, మూరి ముహందా అలియాస్ మంకీ, ప్లాటూన్ నెంబర్ 32, రివార్డు రూ.8 లక్షలు, వెట్టి రజిత అలియాస్ రామే పాటి మూడ, ప్లాటూన్ నెంబర్ 4 సభ్యురాలు రూ.5 లక్షల రివార్డు, కోవాసి దేవే ప్లాటూన్ >>2

**పతంజలి కేసులో మెడికల్ బోర్డు చీఫ్‌పై సుప్రీం ఆగ్రహం!** 9లో

## కోనసీమలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఐదుగురు కూలీలు అక్కడికక్కడే మృతి**

**మరో నలుగురికి తీవ్ర గాయాలు**

**ధాన్యం ఎగుమతి కూలీలను ఢీకొన్న ఆర్టీసి బస్సు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 14, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో 5గురు కూలీలు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘోర రోడ్డు ప్రమాద సంఘటన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఊడిమూడిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ధాన్యం ఎగుమతి కూలీలను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో 5గురు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కొల్పోయారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. రహదారి పక్కనే >>2

## ప్రజల తీర్పు స్పష్టమే

**కూటమి విజయం తథ్యం: పవన్**

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం తథ్యమని, ఓటర్లు ఈ దిశగా స్పష్టమైన తీర్పు ఇచ్చారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అఖండ మెజార్టీతో కూటమి అభ్యర్థులు గెలవబోతున్నారని చెప్పారు. ఈఎన్నికల్లో ఫలి తాలు తరువాత జగన్ విముక్త ఏపీ ఏర్పడుతుందన్నారు. ప్రజలు జగన్ ఓటింగ్ ద్వారా గట్టి బుద్ధి చెప్పారని, ఎన్నికల పోలింగ్ సరళిని బట్టి చెబుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సిఎం జగన్ చిన్నాభిన్నం చేసా రన్నారు. ఆర్థికంగా ఎటువంటి సంక్షోభం >>2

15-5pg2exHMNWJQEf.qxd:15-5pg2exHMNWJQEf.qxd 01/01/01 7:31 AM Page 1





మంగళవారం తాడిపత్రిలో జరిగిన రాళ్ల దాడిలో తీవ్రంగా గాయపడిన పోలీసు



మంగళవారం తిరుపతిలో జరిగిన అల్లర్లలో దగ్ధమవుతున్న బైక్

# ఆగని 'పోల్' హింస

>> వద్దకు చేరుకుని గాలిలో కాల్పులు జరిపి పరిస్థితిని చక్కదిద్దారు. పల్నాడు జిల్లా కొత్త గణేషునిపాడులో పోలింగ్ సమయంలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించడానికి వైఎస్సార్సీ ఎంపి అభ్యర్థి మాజీ మంత్రి అనిల్‌కుమార్. సిట్టింగ్ ఎమ్మెల్యే కాసు మహేందర్‌రెడ్డిలు వెళ్లారు. దీనితో వీరిని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అనిల్‌కు సంబంధించిన కార్లపై రాళ్ల వర్షం కురిపించారు. కేంద్ర బలగాలు అక్కడికి చేరుకుని గాలిలో కాల్పులు జరిపారు. సుమారు మూడు గంటల పాటు ఈ ప్రాంతంలో ఉద్రిక్తత కొనసాగింది. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం మిన్నెకల్లు గ్రామంలో జరిగిన ఘర్షణలో ముగ్గురు వైఎస్సార్సీ, ఇద్దరు టిడిపి కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. ఇది నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమరకోట గ్రామంలో వైఎస్సార్సీ, తెలుగుదేశం పార్టీలు బాహాబాహికి దిగడంతో వైఎస్సార్సీ కార్యకర్త తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే అతనిని ఆసుపత్రికి తరలించారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కూచువారిపల్లిలో జరిగినఅల్లర్లలో ఎనిమిది మందికి గాయాలుఅయ్యాయి. ఒకకారును ధ్వంసం చేశారు.

మాచర్ల నియోయజకం కారంపూడిలో వైఎస్సార్సీ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. నాయకుల ఇళ్లపైనా పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారు. మాచర్ల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో దూరి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. కార్యాలయం బయట ఉన్న రెండు కార్లనుకూడా ధ్వంసం చేశారు. దీనితో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దుండగు లను అడ్డుకునే ప్రయత్నంలో సిఐ నారాయణ స్వామి స్వల్పంగా గాయపడ్డారు.

శ్రీకాళహస్తి పెళ్లకూరులో మహిళపై కొందరు దాడిచేసి గాయపరిచారు. తాడిపత్రిలో తెలుగుదేశం పార్టీ నాయకుడు సూర్యముని ఇంటిపై రాళ్లు రువ్వి దాడికి పాల్ప డ్డారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. తాడిపత్రి టౌన్ పోలీసు స్టేషన్ నుంచి ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటి వైపు వెళ్లడానికి ప్రయత్నించిన టిడీపీ నేత జెసి ప్రభాకర్‌రెడ్డి, అనుచరులను పోలీసులు అడ్డుకున్నారు. బాష్పవాయువును ఉపయోగించి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో కొందరు వైఎస్సార్సీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జెసి ఇంటికి చేరుకుని రాళ్ల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రామకృష్ణకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలతో తాడిపత్రి పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఎక్కడ చూసినా ఇరువర్గాల కార్యకర్తలు ఒకరిపై మరొకరు దాడులు చేసుకోవడం కనిపించింది. కాగా జనసేన మండపేట నియోజకవర్గం ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణను అరెస్ట్ చేయడాన్ని పవన్‌కల్యాణ్ ఖండించారు.

ఘర్షణకు కారణమైన వైఎస్సార్సీ ఎమ్మెల్యే. ఆయన అనుచరులపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై టిడిపి అధినేత డిజీపీతో మాట్లాడారు. మాచర్ల, చంద్రగిరి, తాడి పత్రి ఘటనలకు కారకులైన వారిని అరెస్ట్ చేయాలని ఆయన కోరారు. సమస్యత్మాక ప్రాంతా లకు అదనపు బలగాలను మోహరించ చేయాలని. పికెట్‌లు ఏర్పాటుచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మావోయిస్టుల లొంగుబాటు

>> నెంబర్ 32 సభ్యుడు, రివార్డు రూ.5లక్షలు, పదం శ్రీను అలియాస్ చిన్న, బెటాలియన్ 1 సభ్యుడు, రూ.5లక్షల రివార్డులు, సోది అయితు ఫ్లాటూన్ 32 సభ్యుడు, రూ.5లక్షల రివార్డు, కారం ఐతు దుమ్రి పల్నార్ ఆర్పీసీ జనతన సర్కార్ అధ్యక్షుడు రూ.1 రివార్డు, హేమ్లా మున్నా అలియాస్ చందు, పల్నార్ ఆర్పీసీ జనతన సర్కార్ అధ్యక్షుడు రూ.1 రివార్డు. మిడియం అటు అలియాస్ వర్గేష్, డీఏకేఎంఎస్ అధ్యక్షుడు రూ.1లక్ష రివార్డు, సన్ను కరమ్ ఆర్పీసీ సభ్యుడు మిలిషియా ప్లాటూన్ కమాండర్, సన్ను కరం, కరం ఒమన్, సుఖరామ్ కరమ్, మంకు తాటి, పోటం మున్నా అలియాస్ ముఖేష్, హేమ్లా సంతు, హేమ్లా రాహుల్, సుఖ్‌రామ్ అలియాస్ సురేష్, హేమ్లా మోతు, కవాసి మోటు అని వీరు దుమ్రి పల్నార్ ఆర్పీసీ మిలిషియా ప్లాటూన్ సభ్యులు. వీరితో పాటు లొంగిపోయిన వారిలో కొర్సా లక్కు, కుర్సం నందు, కడ్తి సోమ్లు, తాటి సోమ్లు, పదం సంతోష్, హప్కా పండు, లేకం జ్యోతి, కడియం సోను, కొర్సా రాజేష్, పల్లో లఖ్ములు ఉన్నారు. వీరు మావోయిస్టు దళంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. కాకేం మిత్కీ అలియాస్ సరిత 1999లో బాల సంఘం పదవిలో సంస్థలో నియమితులై అంచెలంచెలుగా ఎదుగుతూ 2014లో పీఎల్‌జీఏ పార్టీ సభ్యులుగా పనిచేసి ప్రస్తుతం పీపీసీఎం కంపెనీ 02 సభ్యురాలుగా పనిచేస్తూ ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్ కలిగి ఉంది.

ఈమె 2006లో అద్సమెటలో గుంగులూరు పోలీసు స్టేషన్‌పై జరిగిన కాల్పుల ఘటనలో నిందితురాలుగా ఉంది. 2008వ సంవత్సరంలో పోలీసులపై జరిగిన దాడిలో 11 మంది మృత్యువాత పడ్డారు. ఆ ఘటనతో పాటు కోర్చేలి పోలీసు పార్టీపై దాడి ఘటనలోను, తోడ్కాలో పోలీసు పార్టీపై దాడిలో నిందితురాలిగా ఉందని, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పడేడలో పోలీసు పార్టీలపై కాల్పుల ఘటనలోను ఆమె నిందితురాలు. లొంగిపోయిన 9 మందిలో ప్రధానంగా వెట్టి రజిత, మోరి ముకుంద, కొవాసి దేవే, పదం శ్రీను, అయిత సోది, కరం ఐతు, చందు, పలు ఘటనలో ప్రధాన నిందితులుగా ఉన్నారు. మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జన జీవన స్రవంతిలో కలిసిన వీరికి ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఒక్కొక్కరికి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ విలేకర్ల సమావేశంలో 222 బెటాలియన్ కమాండర్ వినోద్‌మోహరీల్, 168వ బెటాలియన్ కమాండర్ విక్రంసింగ్, 202 కోబ్రా కమాండెంట్ అమిత్‌కుమార్, 210 కోబ్రా కమాండెంట్ అశోక్‌కుమార్, అడిషనల్ సూపరింటెండెంట్ చంద్రకాంత్ గవర్న, బైరంగడ్ పోలీసు స్టేషన్ డీఎస్పీ థరీఫ్‌సోహో, ఆవుపల్లి సబ్ డివిజనల్ పోలీసు అధికారి ధీశ్వర్‌యాదవ్, డీఎస్పీ రాంసింగ్, ఏఎస్పీ సుధీర్‌సర్కార్, తదితరులు ఉన్నారు.

**ఐఇడి పేలి ఇద్దరు చిన్నారులు మృతి**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బైరంగడ్ పోలీసు స్టేషన్ పరిధిలోని బేడంగ గ్రామంలో ఐఇడి బాబు పేలి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి ... బేడంగ గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు సమీపంలోని ఇంద్రావతి నదికి వెళ్లి ఆడుకుంటుండగా భద్రత బలగాలను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన ఐఇడి బాంబు పేలి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. బాంబ్ పేలిన ఘటనను తెలుసుకున్న కుటుంబసభ్యులు గ్రామస్తులు అక్కడకు వెళ్లి పరిశీలించగా చిన్నారులు ఇద్దరు విగత జీవులుగా పడి ఉన్నారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# చేపడుతున్నా..

>> రన్నారు. చేసిన ప్రతి వాగ్దానం నేరవేర్చాను, నూటికి 99 శాతం పనులు చేసానన్నారు.చేయలేని వారికి వివరించానన్నారు. తాను నేరుగా ప్రజల మధ్యకు వెళ్లినప్పుడు.చేసిన పనులు చెప్పినప్పుడు వారు విశ్వసించా రన్నారు.వారి మన్ననలు,దేవుని దయతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తా నన్నారు. పోలింగ్ జరిగిన అన్ని చోట్ల నుంచి పాజిటీవ్ నివేదికలు వస్తున్నాయన్నారు.ఈ సమయంలో కూడా ప్రజలును మభ్యపెట్టడానికి చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు ప్రయత్నిస్తున్నారన్నారు.వారి మైండ్ గేమ్‌లకు కాలం చెల్లిందన్నారు. ప్రజలు తనతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి రీత్యా పునరేకిరణ అంశానికి కట్టుబడి ఉంటా నన్నారు. దేవుని చల్లని దీవెనతో తాను అధికారంలోకి వస్తానన్నారు.ఎవ్వరెవ్వరో ఏవో లెక్కలు చెబుతున్నారన్నారు.ప్రజలే మనకు స్టార్ కాంపెయినర్లు,ప్రచారకులు వారి కృషి వృధా పోదన్నారు.ఇదే సందర్భంలో సిఎం జగన్,ఆయన సతీమణి భారతీ విదేశాలకు ఈ నెల 17నుంచి జూన్1 వరకు వెళ్ళేందుకు హైదారాబాద్‌లోని సీబీఐ కోర్టు అనుమతినిచ్చింది.ఆయన లండన్. ఫ్రాన్స్,స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తారు.

# పోలింగ్ శాతం

>> జరిగింది,ఈ నియోజకవర్గంలో పురుషులు 1,03,604 మంది మహిళలు,1,01,762 మంది ఇతరులు ముగ్గురు ఇక్కడ ఓట్లు వేసారు,మొత్తం 2,36,409 ఓట్లుకుగాను 2,05,369 ఓట్లు పోలయ్యాయి,

ఇక రాష్ట్రంలో నాలుగుకోట్లకుపైగా ఓటర్లు ఉండగా 2,60 కోట్ల మంది దగ్గరగా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్‌ను దాదాపుగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించామని సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. ఎక్కడిక్కడ పోలింగ్ కేంద్రాల దగ్గర నిఘాతో పాటుగా,వెబ్ కాస్టింగ్ విధానం ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాయన్నారు.

ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై పోలింగ్ ముందు రోజున చర్యలు తీసుకున్నామన్నారు.ఈ విషయంలో ఎటువంటి వత్తిడి లేదన్నారు.

ప్రతి అంశాన్ని తాము ఎన్నికల అబ్జర్వులు నిశితంగా పరిశీలించిన తరువాత మాత్రమే ఎన్నికల నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకున్నామన్నారు.

# చంద్రబాబు ఫిర్యాదు

>> ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు.

**డిజిపితో మాట్లాడిన చంద్రబాబు**

మాచర్ల,చంద్రగిరి.తాడిపత్రి ఘటనలపై డిజిపితో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు.పోలింగ్ తరువాత ప్రణాళిక బద్దంగ మాచర్లలో వైకాంగ్రెస్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాడులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేసారు.మాచర్లలో వందల మంది ప్రైవేటు సైన్యంతో జరుపుతున్న దాడులను అరికట్టడానికి అదనపు బలగాలను పంపాలని కోరారు.అన్ని గ్రామాల్లో పోలీసు పికెట్లు ఏర్పాటు చేయాలని,దాడులకు పాల్పడుతన్న వారిని అరెస్ట్ చేయాలని విజ్ఞప్తి చేసారు.

# వర్ష సూచన

>> మధ్యప్రదేశ్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలో పిడుగులతో కూడిన వానలు పడతాయి. మంగళవారం ఉదయం నుంచి 12గంటల వరకు ఉక్కపోత, వడగాడ్పులు ఉన్నా, వాతావరణం ఒక్కసారిగా మారి వానలు పడ్డాయి. శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్టణం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో సాధారణ వర్షాలు కురిసాయి,ఒక్కటి.,రెండు పిడుగులు పడ్డాయి. రాయలసీమలో అక్కడక్కడ తెలికపాటి వానలు పడ్డాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:14/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 451963
2nd Prize Rs.7000/- 28066
3rd Prize Rs.3500/-
02495 20972 41604 41689 66617
69810 71186 86955 88014 94559
4th Prize Rs.200/-
0342 0472 2555 4169 5466 5610 6273
6950 9402 9484
5th Prize Rs.100/-
0485 0995 1771 3766 3838 4913 6245
6730 7250 8346
6th Prize Rs.50/-
0052 1967 2922 4814 6596 8234 9294
0055 1977 3163 4817 6630 8301 9382
0586 2003 3216 5057 6683 8310 9409
0593 2203 3226 5218 7234 8499 9422
0658 2211 3369 5775 7466 8557 9455
0716 2357 3975 5822 7551 8614 9464
0925 2452 4023 5847 7715 8687 9673
1197 2473 4065 6006 7769 8731 9821
1321 2525 4080 6057 7770 8818 9837
1444 2606 4260 6240 7830 8911 9934
1511 2734 4293 6418 7854 8913
1520 2859 4484 6474 7932 8949
1573 2868 4520 6483 8039 9156
1576 2872 4596 6490 8063 9189
1950 2883 4636 6561 8195 9221

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 173784
2nd Prize Rs.7000/- 35728
3rd Prize Rs.3500/-
18196 27283 34315 43604 61400
68732 70106 77467 92088 98166
4th Prize Rs.200/-
0288 1182 1792 2151 2600 5496 6593
7945 7983 9771
5th Prize Rs.100/-
0886 1577 1579 2405 3180 4743 5156
8046 8728 9166
6th Prize Rs.50/-
0067 1344 2853 4650 5500 7286 9141
0168 1517 2989 4707 5757 7317 9224
0222 1526 3143 4756 5886 7353 9321
0325 1649 3384 4772 6042 7554 9323
0393 1828 3496 4843 6058 7604 9465
0411 1992 3514 4933 6196 7719 9537
0628 2145 3573 4990 6459 7836 9678
0661 2331 3685 5010 6498 8302 9738
0682 2522 3761 5021 6511 8509 9807
0968 2611 3949 5218 6623 8533 9819
1015 2662 4029 5286 6690 8665
1046 2753 4084 5290 6712 8739
1049 2758 4301 5326 7058 8802
1204 2810 4544 5392 7067 8848
1291 2829 4642 5465 7251 8860

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:14/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 924451
2nd Prize Rs.7000/- 14205
3rd Prize Rs.3500/-
00162 33016 51980 63841 72305
83770 86948 87034 94606 99531
4th Prize Rs.200/-
0193 0246 2098 2481 3388 3980 4871
6506 9332 9838
5th Prize Rs.100/-
0197 1511 2658 3459 3614 4543 4544
8336 9646 9743
6th Prize Rs.50/-
0287 1870 3559 4793 6325 7776 9139
0443 1874 3814 4913 6348 7780 9175
0555 1886 3866 4952 6429 8077 9190
0586 1902 3885 5119 6709 8259 9240
0650 2022 3923 5218 6710 8344 9246
0774 2334 4004 5272 7121 8347 9308
1292 2549 4083 5278 7183 8570 9322
1336 2693 4108 5306 7265 8642 9760
1375 2719 4172 5384 7274 8657 9771
1462 2755 4178 5625 7425 8691 9780
1541 3100 4305 5870 7431 8811
1544 3207 4315 6103 7443 8812
1570 3271 4351 6120 7510 9079
1714 3284 4574 6170 7536 9122
1751 3454 4680 6228 7612 9137

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 349132
2nd Prize Rs.7000/- 87382
3rd Prize Rs.3500/-
08754 18393 20273 22886 30054
45671 67322 71650 85102 87019
4th Prize Rs.200/-
1605 2398 3420 3729 3976 5783 6093
8191 8749 9550
5th Prize Rs.100/-
0234 1971 2203 3621 4710 4788 5989
8862 9096 9481
6th Prize Rs.50/-
0021 1528 2604 3695 4855 6689 8698
0074 1565 2613 3968 5064 6988 8714
0334 1593 2630 4313 5108 7004 8985
0390 1658 2678 4351 5175 7020 9078
0504 1851 2776 4385 5178 7115 9109
0546 1855 2861 4451 5310 7446 9306
0560 2148 2903 4452 5414 7455 9319
0601 2276 3045 4557 5529 7570 9362
0970 2279 3094 4728 5831 7770 9780
1149 2317 3098 4768 5936 7891 9815
1278 2318 3112 4781 6053 8129
1381 2421 3154 4809 6120 8421
1419 2466 3446 4823 6293 8551
1430 2532 3457 4840 6487 8604
1494 2576 3505 4841 6586 8667

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:14/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 336339
2nd Prize Rs.7000/- 06814
3rd Prize Rs.3500/-
16849 22720 23446 33509 33684
36654 55139 56860 88784 95189
4th Prize Rs.200/-
1355 2228 2679 4734 5359 5365 5778
6205 7343 9752
5th Prize Rs.100/-
0456 2302 2470 3244 5344 5685 5842
6682 9308 9650
6th Prize Rs.50/-
0309 2234 3737 4908 6375 7788 9549
0520 2368 3782 4942 6407 7878 9581
0657 2417 3798 4977 6554 7921 9665
0725 2474 3848 5023 6686 8034 9704
1137 2526 3893 5124 6766 8062 9740
1477 2606 4014 5265 6794 8088 9781
1602 2725 4054 5405 6799 8285 9829
1616 2787 4116 5429 6979 8521 9858
1693 2858 4166 5515 7258 8698 9911
1754 2982 4220 5699 7302 8807 9954
1756 2995 4221 5792 7369 8810
1777 3025 4372 6070 7477 9134
2038 3103 4409 6102 7516 9145
2074 3166 4553 6169 7623 9157
2159 3441 4821 6210 7716 9497

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 697528
2nd Prize Rs.7000/- 07393
3rd Prize Rs.3500/-
40006 48516 48947 49794 63808
64225 77874 88442 89234 95680
4th Prize Rs.200/-
0612 1323 1927 2163 4162 7841 8079
9090 9205 9768
5th Prize Rs.100/-
0138 1895 2637 5037 6320 7091 7286
7509 8830 9573
6th Prize Rs.50/-
0025 1106 2441 4216 6194 7420 8586
0177 1144 2525 4282 6294 7549 8708
0262 1181 2717 4566 6366 7690 8747
0301 1215 2796 4862 6446 7720 8850
0369 1324 3008 4932 6555 7805 8965
0478 1343 3012 5155 6614 7927 9056
0613 1365 3352 5169 6624 8003 9350
0828 1403 3376 5200 6679 8051 9453
0835 1416 3552 5302 6855 8081 9553
0960 1548 3767 5643 6858 8180 9961
1068 1567 3788 5652 6864 8385
1072 1698 3833 5836 6946 8430
1074 1751 3935 5885 7187 8472
1099 2284 3986 5939 7266 8474
1102 2325 4000 5998 7408 8502

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:14/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 251965
2nd Prize Rs.7000/- 31531
3rd Prize Rs.3500/-
06080 22418 37146 42162 48589
66038 68342 88772 93746 98351
4th Prize Rs.200/-
2754 3148 3886 5602 6721 6747 7373
8915 9251 9970
5th Prize Rs.100/-
0007 1159 2072 2549 2759 3440 4680
5107 9633 9950
6th Prize Rs.50/-
0195 1718 3045 4399 5685 6730 9001
0439 1736 3139 4431 5703 6851 9095
0483 1856 3173 4594 5918 6874 9105
0584 1916 3301 4597 5950 6903 9352
0683 1973 3405 4720 5983 6959 9405
0782 2028 3676 4725 6023 7038 9571
0853 2032 3825 4824 6033 7437 9634
0898 2076 3868 5146 6037 7749 9692
0925 2087 3937 5154 6059 7780 9752
1022 2338 3988 5214 6070 7981 9996
1096 2494 4032 5220 6094 8106
1317 2503 4034 5320 6124 8256
1340 2861 4036 5332 6231 8514
1593 2986 4126 5530 6526 8774
1634 2991 4363 5629 6618 8892

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 929449
2nd Prize Rs.7000/- 46367
3rd Prize Rs.3500/-
09245 20207 24414 40518 40572
52956 62382 63733 63809 88619
4th Prize Rs.200/-
0129 0930 2933 3258 4508 5363 5440
5586 9095 9521
5th Prize Rs.100/-
1358 1391 1864 3255 4246 5613 5818
6028 7328 8938
6th Prize Rs.50/-
0107 1858 3502 4844 5993 7700 8915
0202 1872 3530 4905 6030 7714 8978
0243 1912 3752 4990 6071 7825 9030
0333 1994 3824 5033 6135 7883 9296
0360 2261 3833 5042 6212 7917 9311
0412 2359 3846 5329 6561 7918 9344
0604 2491 4142 5337 6752 8044 9450
0885 2527 4202 5339 6772 8064 9554
0927 2534 4275 5406 6826 8184 9614
1166 2746 4300 5407 6827 8375 9646
1255 2764 4343 5502 6895 8630
1286 2788 4391 5576 6987 8719
1313 2906 4588 5723 7019 8796
1519 3127 4683 5804 7223 8840
1553 3427 4808 5935 7501 8873

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:14/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 534342
2nd Prize Rs.7000/- 92648
3rd Prize Rs.3500/-
04025 15141 17467 24781 26265
26751 55005 75588 82563 92232
4th Prize Rs.200/-
2116 2332 3002 3016 3140 6759 6930
7771 8380 9512
5th Prize Rs.100/-
0714 2217 2369 3735 4253 6065 7495
8063 8663 8820
6th Prize Rs.50/-
0123 1165 2592 4917 6743 8284 8898
0161 1367 2755 4960 6814 8350 8945
0260 1376 2852 5020 6878 8440 8957
0263 1495 2911 5247 7099 8442 8958
0297 1666 2937 5419 7109 8447 8969
0360 1671 3158 5589 7238 8486 9310
0491 1687 3182 5661 7350 8505 9337
0574 1730 3208 5726 7380 8510 9785
0611 1814 3419 5905 7541 8544 9856
0617 2057 3879 5945 7556 8591 9889
0834 2118 3935 5958 7574 8596
0921 2129 4110 6385 7678 8650
0976 2373 4127 6412 7762 8678
1024 2439 4848 6498 7852 8765
1038 2448 4895 6659 8104 8777

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 756164
2nd Prize Rs.7000/- 28491
3rd Prize Rs.3500/-
23844 25541 31176 62515 66772
68698 82953 90094 93399 98397
4th Prize Rs.200/-
1242 4959 4998 5026 6514 7015 8113
9245 9325 9987
5th Prize Rs.100/-
0865 3081 3173 4099 4793 7521 8275
8932 9023 9547
6th Prize Rs.50/-
0034 1079 2967 4532 5608 7388 9258
0210 1158 2969 4574 5641 7554 9284
0232 1340 3128 4582 5946 7670 9319
0300 1535 3176 4610 6051 7822 9481
0467 1589 3254 4728 6194 8040 9486
0597 1716 3446 4741 6260 8242 9637
0618 1799 3452 4764 6425 8308 9658
0786 1938 3460 4768 6521 8353 9733
0876 1961 3765 5011 6576 8590 9782
0882 2004 3905 5195 6758 8904 9902
0888 2299 4058 5421 6939 8917
0985 2592 4150 5477 6991 8975
0986 2643 4205 5484 7013 9021
1003 2747 4220 5486 7199 9154
1047 2933 4349 5517 7238 9213

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:14/05/24

SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 187496
2nd Prize Rs.7000/- 72849
3rd Prize Rs.3500/-
14764 25826 28465 37850 43232
51908 67854 71156 85895 96441
4th Prize Rs.200/-
0605 1363 2270 3244 3376 5981 6294
6782 7083 8293
5th Prize Rs.100/-
1771 3296 3923 5884 7168 7713 8291
8496 8986 9495
6th Prize Rs.50/-
0143 1243 2581 4534 5421 7072 9109
0166 1423 2720 4570 5555 7106 9124
0302 1454 2777 4598 5571 7300 9342
0417 1559 2913 4634 5730 7375 9572
0439 1570 2971 4766 6022 7569 9672
0565 1628 3058 4853 6030 7586 9707
0736 1713 3086 4890 6087 7937 9811
0805 1864 3309 4956 6162 7952 9896
0836 1879 3524 5052 6213 8260 9898
0868 1943 3890 5066 6307 8450 9961
0939 1966 4040 5113 6512 8486
0967 2031 4087 5178 6628 8574
1078 2297 4187 5184 6715 8607
1141 2423 4228 5278 6733 8718
1219 2445 4459 5350 6796 9068

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 831457
2nd Prize Rs.7000/- 84658
3rd Prize Rs.3500/-
19946 25849 36479 48621 54286
65490 73471 83533 86398 94532
4th Prize Rs.200/-
0138 0248 1216 4443 6110 6338 7114
7554 9499 9739
5th Prize Rs.100/-
1174 1820 3022 3098 3421 3501 6151
7292 7824 8828
6th Prize Rs.50/-
0068 1267 2691 4402 5817 7499 9290
0159 1307 2741 4511 5835 7631 9299
0222 1374 2964 4523 5954 7750 9321
0231 1515 3272 4575 6090 7934 9549
0372 1550 3349 4754 6245 8334 9647
0445 1565 3428 4831 6340 8445 9711
0614 1614 3468 4932 6416 8588 9766
0707 1766 3661 4954 6450 8700 9815
0714 1888 3754 4980 6701 8853 9829
0781 1905 3761 5038 6826 9022 9937
0906 2294 3788 5176 7071 9174
0909 2369 4173 5178 7092 9179
1083 2435 4313 5287 7116 9187
1242 2560 4359 5486 7208 9188
1266 2568 4371 5664 7273 9287

# రోడ్డు ప్రమాదం

>> ట్రాక్టర్‌పై ధాన్యం బస్తాలు ఎగుమతి చేస్తుండగా ఆర్టీసీ బస్సు కూలీలను ఢీకొనడంతో అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. రెక్కాడితే గాని డొక్కాడినే ఈ పేద కూలీలు మృతిచెందడంతో కోనసీమలో విషాద చాయలు అలముకున్నాయి.

# ప్రజల తీర్పు స్పష్టమే

>> తలెత్తకుండా కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తోందన్నారు.యువత,మహిళలు,రైతులకు తమ ప్రభుత్వం మంచిచేయబోతుందన్నారు.ఏపీలో సీఎం జగన్ ఇక అధికారంలోకి రాలేదన్నారు.ఇక జగన్ ఛాన్స్‌లేదన్నారు. బైబై జగన్ అన్నారు. మహాకూటమి మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించారన్నారు.జగన్ సంక్షేమంతా డొల్లతనంతో కూడుకుందని గ్రహించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందించలా పాలన రాబోతోందన్నారు. వారణాసి నుంచి పోటీ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ..మంగళవారం నామినేషన్ దాఖలు చేసారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు పవన్ కల్యాణ్ సతీమేతంగా నిన్ననే వారణాసికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..మోదీ మూడోసారి ప్రధాని కావాలనే సంకల్పంతో ఆయనకు మద్దతు తెలిపేందుకు వచ్చినట్టు చెప్పారు. ఆయన హయాంలో దేశం అన్ని రంగాల్లోనూ ముందుకు దూసుకెళ్తోందన్నారు. రాష్ట్రంలోనూ ఎన్డీయే కూటమి ఆంధ్రప్రదేశ్ పురోగమనానికి తగిన విధంగా పనిచేస్తుందన్నారు. ప్రజాపాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విజేతగా నిలుపుతామన్నారు.

# తెలంగాణలో 66.3శాతం పోలింగ్

## 2019 ఎన్నికల కంటే 3శాతం పెరిగిన పోలింగ్

## రాష్ట్ర వ్యాప్తంగా ఓటేసిన 2,20,24,086 మంది ఓటర్లు

### జూన్ 4న కౌంటింగ్, అదేరోజు ఫలితాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే14:** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ 2019 లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే 3శాతం పెరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వెల్లడించారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఓటింగ్‌లో 66.3 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. మంగళవారం సాయంత్రం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాల ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా,సజావుగా జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 3కోట్ల 32లక్షల 16వేల 348 మంది ఓటర్లు ఉండగా, అందులో రెండు కోట్ల 20లక్షల 24వేల 806 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారని వివరించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 66.3శాతం పోలింగ్ జరిగిందని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... రాష్ట్రంలోని మొత్తం 35,809 పోలింగ్ కేంద్రాలలో 2 కోట్ల 20లక్షల 24వేల 806 మంది ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అంటే కోటీ 11 లక్షల 91వేల 542 మంది ఓటర్లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. వీరుకాకుండా హోమ్ వోటింగ్ ద్వారా వృద్దులు,వికలాంగులు, పోస్టల్ వోటింగ్ ద్వారా ఉద్యోగులు, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందితో పాటు ఇతరత్రా వీఎఫ్‌సీ ద్వారా కొందరు మొత్తం 2లక్షల 10వేల 771 మంది ఓట్లు వేశారు. కాగా, లోక్‌సభ స్థానాల వారీగా చూస్తే అత్యధిక ఓట్లు భువనగిరి నియోజకవర్గంలో 76.78శాతం పోలింగ్ జరిగింది. అత్యల్పంగా హైదరాబాద్ నియోజకవర్గంలో 48.48శాతం పోలింగ్ జరిగింది. లోక్‌సభ స్థానాల పరిధిలోని అసెంబ్లీ వారీగా చూస్తే నర్సాపూర్ అసెంబ్లీ నియోజక వర్గంలో అత్యధికంగా 84.25శాతం పోలింగ్ జరిగింది.

మలక్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యల్పంగా 42.76శాతం పోలింగ్ నమోదైంది. మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం పరిధిలోని మేడ్చల్ సెగ్మెంట్‌లో 3,85,149 మంది ఓట్లు వేశారు. మహబూబాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోని భద్రాచలంలో లక్షా 5వేల 383 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. కాగా, జూన్ 4న రాష్ట్రంలోని 34 ఓటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతుందని వికాస్‌రాజ్ తెలిపారు. ఈవీఎంలతో పాటు ఎన్నికల సామాగ్రి అంతా స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రంగా ఉన్నాయని, స్ట్రాంగ్ రూమ్‌లకు సీలింగ్ చేశామని, వాటి చుట్టూ సాయుధ బలగాలతో పాటు సిసిటీవీలను ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు కల్పిరామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-05-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
అష్టమి పూర్తి, ఆశ్లేష మ.3.24
వర్జ్యం తె.4.49-6.36
దు.ఉ.11.46-12.38
శుభసమయం ఉ.6.40-7.00,
సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సన్నిహితుల నుండి ధనలాభం పొందుతారు. కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**వృషభం :** అనుకోని ధనలాభం పొందుతారు. వ్యాపారాలలో మార్పులు సంభవిస్తాయి.

**మిథునం:** దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. వాహన యోగం పొందుతారు.

**కర్కాటకం :** ఋణ వత్తిడులు తొలగి ప్రశాంతత పొందుతారు. బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు.

**సింహం :** అనుకోని ప్రయాణాలు చేస్తారు. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** నూతన విషయాలపై దృష్టి సారిస్తారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**తుల :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. నూతన విద్యలపై ఆసక్తి కలిగివుంటారు.

**వృశ్చికం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. సన్నిహితుల సహాయం అందుకుంటారు.

**ధనుస్సు:** ఋణ వత్తిడుల నుండి బయటపడతారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** చేపట్టిన పనులలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఆకస్మిక ధనవస్తు లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

15-5pg3exHNWMJQE -ff.qxd:15-5pg3exHNWMJQE -ff.qxd 01/01/01 7:04 AM Page 1





ఇవిఎంల స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

# స్ట్రాంగ్ రూమ్‌లలో తీర్పు భద్రం

## అర్ధరాత్రి దాకా సాగిన పోలింగ్

## ఉంగుటూరులో 87.75శాతం ఓట్లు

## రికార్డు స్థాయిలో పోలింగ్ సరళి

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏలూరు, పశ్చిమ జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఓటింగ్ సరళి కాబడింది. అనేక గ్రామాల్లో రాత్రి 11 గంటలు వరకు క్యూలైన్‌లలో వుండి ఓట్లు వేసే పరిస్థితి కనబడింది. అధికారుల కృషి ప్రజల్లో ఓటు వేయాలనే భావం వెరశి పోలింగ్ శాతాన్ని పెంచాయి. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో 83.20శాతం ఓట్లు నమోదు కాగా ఈ జిల్లాలో తక్కువగా భీమవరంలో 79.35శాతం ఓట్లు నమోద య్యాయి. 7 నియోజకవర్గాలలోను 82. 60 శాతం సగటున పోలింగ్ జరిగింది. ఏలూరు జిల్లాలో 83.4శాతం పోలింగ్ జరిగింది. ఈ జిల్లాలో అత్యధికంగా ఉంగుటూరులో 87.75 శాతం ఓట్లు పోలయ్యాయి. నూజివీడు, కైక లూరులలో 87.5శాతం కాగా అతి తక్కువగా ఏలూరులో 71.02శాతం ఓట్లు పోలయ్యాయి. ఏలూరు, పశ్చిమ రెండు జిల్లా ల్లోను దెబ్బాదెబ్బగా పోలింగ్ నమోదయ్యింది ఇంత పెద్దఎత్తున పోలింగ్ జరగటానికి కారణం ప్రభుత్వంపట్ల ప్రజల్లో పెరిగిన వ్యతిరేకత కారణమని చెబుతుండగా అధికార పార్టీమాత్రం ఇచ్చిన సంక్షేమంపట్ల ప్రజలచూపిన కృతజ్ఞతని అంటున్నాయి. నగర ప్రాంతాల్లో కూడా పలు వార్డుల్లో 85శాతం దాటి పోలవటం పట్ల ఇది ఎవరికి లాభం అని చర్చ జరుగుతుంది.

ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నకుమార్ వెంకటేష్, పశ్చిమ జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించి సీల్ వెయించారు. ఇంత పెద్దఎత్తున జరిగిన లక్షల ఓట్ల పండుగలో ఎలాంటి అపశృతి లేకుండా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఎన్నికల్లో తీర్పు ఎలా ఉన్నా, ప్రజల మధ్యనే ఉంటాం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిని ఆదరిస్తారనే నమ్మకం తమకు ఉందని ఏపీ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ లౌకికత్వ పరిరక్షణ కోసం ఎన్నికల్లో పోటీ చేసామన్నారు. ప్రజల తీర్పు ఏలా ఉన్న సీపీఎం జనసమస్యలపై నిరంతరం పోరుసాగిస్తూనే ఉంటామన్నారు. రాష్ట్ర ప్రజల తరపున సీపీఎం నిరంతరాయంగా నిలబడి భవిష్యత్తులో పోరాడుతుందన్నారు. కార్మిక, ఉద్యోగ, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, సచివాలయ ఉద్యోగులకు సంబంధించి సీపీఎం చేసిన పోరాటాలను ప్రస్తావించారు. ఈ ఎన్నికలో సీపీఐ.కాంగ్రెస్‌తో కలిసి ఇండియా కూటమిగా ప్రజల ముందుకు వెళ్ళామన్నారు. రాష్ట్ర ప్రజలకు, తమ భాగస్వామ్య పక్షాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమతో పాటు సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీలకు ఓటేసిన పనిచేసిన వివిధ ప్రజాసంఘాలు ప్రత్యేకించి కార్మికులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. సీపీఎం అరకు ఎంపీ స్థానానికి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసిందని తెలిపారు. పార్టీ విజయానికి కృషి చేసిన ప్రత్యేకించి రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజల తరపున నిరంతరాయంగా పనిచేసిన పౌరసంఘాల నాయకులకు ప్రత్యేకించి రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, కె.విజయరావు, ప్రత్యేక హోదా నాయకులు చలసాని శ్రీనివాస్, మాజీ కేంద్రమంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ తదితరలకు వారి బృందాలకు సీపీఎం రాష్ట్ర కమిటీ కృతజ్ఞతాభినందనలను తెలిపారు. రాష్ట్రంలో ఓటర్లను ఆకర్షించడానికి అధికార పార్టీ వైకాంగ్రెస్, మోడీ వంటి నిరంకుశునితో కలిసి టీడీపీ, జనసేన ఎన్నికల్లో ప్రజల ముందుకు వచ్చాయన్నారు. కూటమి, అధికార పార్టీకి ప్రజలు గట్టి బుద్ది చెబుతారని నమ్ముతున్నామన్నారు.

## నేడు సికింద్రాబాద్-విశాఖల మధ్య ఎన్నికల ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే మే 14 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లోకసభ, శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలు, అనంతరం తమ జీవనోపాధి నిమిత్తం తమతమ ప్రాంతాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం రైల్వే శాఖ సికింద్రాబాద్-విశాఖపట్నంల మధ్య ఎన్నికల ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08590 ప్రత్యేక రైలు

ఈ నెల 15న బుధవారం ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి అదే రోజు రాత్రి 11:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

# తిరుపతిలో పులివర్తి నానిపై దాడి

- రాడ్లు, రాళ్లు, బ్యాట్స్, బీరు బాటిల్స్‌తో దాడి.. నాని కారు ధ్వంసం
- గన్‌మెన్ ధరణికి గాయాలు.. గాలిలో కాల్పులు
- అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి
- ప్రజలు, మీడియా ప్రతినిధులపై పోలీసులు లాఠీచార్జి

**తిరుపతిరూరల్, మే 14 ప్రభాతవార్త:** తిరుపతి శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయం వద్ద చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసిపి నాయకులు ఇనుపరాడ్లు, బీరుబాటిల్స్ దాడి చేసారు. దాడిలో నాని కారును ధ్వంసం చేయడంతో పాటు, అడ్డువచ్చిన గన్‌మెన్ ధరణిని గాయపరిచారు. మంగళవారం మహిళా వర్సిటీలో ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు వచ్చిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసిపి నాయకులు విరుచుకుపడ్డారు. నాని మహిళ వర్శిటీ వస్తారనే ముందస్తు సమాచారంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనుచరుడు, రామచంద్రాపురం జడ్పిటిసి భర్త భానుప్రకాష్‌రెడ్డి, అతని అనుచరులు ఉన్నఫలంగా మూకుమ్మడిగా నాని కారుపై దాడి చేసి, కారు అద్దాలను ధ్వంసం చేసారు. దీంతో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భయాందోళనకర వాతావరణం నెలకొంది. ఆత్మరక్షణ కోసం గన్‌మెన్ ధరణి గాల్లోకి కాల్పులు జరిపారు. సమాచారం తెలుసుకున్న టిడిపి శ్రేణులు పెద్దఎత్తున మహిళ వర్శికి చేరుకుని పులివర్తి నానికి మద్దతుగా ధర్నా చేపట్టారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి శ్రేణులతో పాటు, తిరుపతిలో ఉన్న టిడిపి శ్రేణులు కూడా మహిళ వర్శిటీకి చేరుకుని పులివర్తి నానికి ఆందోళన చేపట్టారు. ఓటమి భయంతోనే నానిపై దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. పోలింగ్ ముగిసిన కొన్ని గంటలలోనే ఓటమి భయంతో పులివర్తి నానిపై హత్యాయత్నానికి వైసిపి నాయకులు పాల్పడ్డారని టిడిపి నాయకులు ఆరోపించారు.

**అస్వస్థతకు గురైన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్‌లు పరిశీలనకు వచ్చిన పులివర్తి నానిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు హఠాత్తుగా దాడి చేయడంతో పులివర్తి నాని తీవ్ర అస్వస్థతకు గురైయ్యారు. తన కళ్ల ముందరే తాను ప్రయాణిస్తున్న కారును ధ్వంసం చేయడంతో పాటు, గన్‌మెన్‌ను ధరణిని గాయపరచడంతో స్పృహ కోల్పోయారు. స్పృహ కోల్పోయిన నానిని ప్రథమ చికిత్స నిమిత్తం స్విమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

ఈవిఎం స్ట్రాంగ్‌రూమ్స్‌కు పటిష్ట భద్రత... నిలకడగా నాని ఆరోగ్యం

**- తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్**

చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోగ్యం నిలకడగా ఉందని, స్విమ్స్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స అందిస్తున్నట్లు ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భద్రపరిచిన ఈవిఎం స్ట్రాంగ్‌రూమ్‌లకు మూడు అంచెల పటిష్ట బందోబస్త్‌ను ఏర్పాటు చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తెలిపారు.

# 16 నుండి వయోజనులకు బిసిజి టీకా

**సచివాలయం. మే 14. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025 నాటికి టిబి కేసులను పూర్తిగా నిర్మూలించటంతో పాటు కేసుల సంఖ్యను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో 18 ఏళ్ల పైబడిన వయోజనులకు బిసిజి టీకా అందించే కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీ నుండి రాష్ట్రంలోని 12 జిల్లాలలో మొదటి విడతలో ప్రారంభించనున్నట్లు వైద్యఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, విజయనగరం, కృష్ణా, గుంటూరు, పల్నాడు, నెల్లూరు, చిత్తూరు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాలలో ఆరు కేటగిరీలకు చెందిన అర్హులైన వ్యక్తులకు మూడు నెలల వ్యవధిలో ఈ బిసిజి టీకా అందించనున్నట్లు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా క్షయ నివారణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారులు సంయుక్తంగా అమలు చేస్తారన్నారు. క్షేత్ర స్థాయిలో ఎఎన్ఎం, ఆశా, సిహెచ్ఓ, మరియు టిబి ఛాంపియన్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు 12 జిల్లాలకు ఇప్పటికే నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఐదేళ్ల క్రితం మందులు వాడి వ్యాధి తగ్గించుకన్న వారు 2021 సంవత్సరంలో టిబి మందులు వాడిన టిబి పేషంట్స్ యొక్క కాంట్రాక్ట్స్, మధుమేహ వ్యాధిగ్రస్తులు, ధూమపానం అలవాటు వున్న వారు, 60 ఏళ్ల పైబడిన వారు వున్న కేటగిరిలలోని వ్యక్తులకు బిసిజి టీకాను వేస్తారన్నారు. బిసిజి టీకా వయోజనులకు సురక్షితమైనదన్నారు. టీబి వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ టీకా వేసుకోవాలని అధికారులు కోరారు. బిసిజి టీకాలు వేసే ప్రక్రియను 12 జిల్లాలకు నియమించిన నోడలాఫీసర్లు పర్యవేక్షిస్తారని అధికారులు ప్రకటనలో తెలిపారు.

# శ్రీకాళహస్తి, సత్యవేడుల్లో అత్యధిక పోలింగ్

## క్రాస్ ఓటింగ్‌తో పార్టీల అభ్యర్థుల గుండెల్లో గుబులు



ఓటు వేసేందుకు వేచి ఉన్న మహిళా ఓటర్లు

**శ్రీకాళహస్తి,మే 14 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో సోమవారం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. పుణ్యక్షేత్రం అయిన శ్రీకాళహస్తి పట్టణంలో సాయంత్రం ఆరుగంటలకు పోలింగ్ బూత్‌లను మూసివేసారు. ఒకటి రెండు చోట్ల సాయంత్రం 7గంటల వరకు పోలింగ్ జరిగింది. కానీ కొన్ని గ్రామాల్లో రాత్రి పదిన్నర గంటల వరకు కూఆ పోలింగ్ జరిగింది. తిరుపతి జిల్లాలోని తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళూరుపేట, వెంకటగిరి, గూడూరులలో పోలింగ్ సరళి గతంలో కన్నా మారింది. ఓటర్లు బారులు తీరి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. శ్రీకాళహస్తి, తిరుపతి నియోజకవర్గాల్లో భారీ ఎత్తున క్రాస్ ఓటింగ్ జరిగినట్లు సమాచారం. మరి ఈ క్రాస్ ఓటింగ్ ఎవరికి మేలు, ఎవరికి నష్టం అనే అంశంపై పరిశీలకులు ఓ కొలిక్కి రాలేకపోతున్నారు.

**సత్యవేడు, శ్రీకాళహస్తిలో అత్యధికం:** తిరుపతి జిల్లా లోని సత్యవేడు నియోజక వర్గంలో అత్యధిక పోలింగ్ జరిగింది, ఇక్కడ మొత్తం ఓటర్లు 2,15,385 కాగా అత్యధికంగా 85.28శాతం పోలైనట్లు ప్రకటించారు. కాగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఓటర్లు 2,48,536 ఉండగా 83.25 శాతం పోలైనట్లు సమాచారం. ఇక గూడూరు నియోజకవర్గంలో ఓటర్లు 2,45,205 మంది కాగా ఇక్కడ 78.89 శాతం అయ్యింది. ఇక సూళూరు పేట నియోజకవర్గంలో 1, 42,610 కాగా ఇక్కడ 82.92 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. వెంకట గిరి నియోజకవర్గం ఓటర్లు 2,43,582 కాగా 80.87శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 3,15,159 మంది కాగా 79.89శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా తిరుపతి ఓటర్లు 3,92,503 కాగా 63.25 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు జిల్లా అధికారులు ప్రకటించారు. ఓటింగ్‌లో అధిక శాతం మహిళా ఓటర్లు ఓటు వేసారు కాబట్టి తమకే అనుకూలంగా ఉంటుందని వైకాపా ప్రతినిధులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటికి కనీసం రూ.10లక్షలు తక్కువ కాకుండా పథకాలు అందించాము కాబట్టి తమకు తిరుగులేదని అంచనా కడుతున్నారు. అయితే పోలింగ్ శాతం పెరిగింది కాబట్టి ప్రజలు, ముఖ్యంగా మహిళలు 'సూపర్ సిక్స్'కు ఆకర్షితులై మహిళలు పాల్గొన్నారు.

**క్రాస్ ఓటింగ్‌తో గందరగోళం:** తిరుపతిజిల్లాలో రెండు స్థానాలు ఉమ్మడి అభ్యర్థులుగా తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ ఓటర్లు భారీ ఎత్తున క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు సమాచారం. శ్రీకాళహస్తిలో ఓటర్లు మొదటి ఓటను అధికార పార్టీ అభ్యర్థికి వేసినట్లు బహిరంగగానే చెప్పటం గమనించదగ్గ విషయం. తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో వైసిపి క్లీన్ స్వీప్ అని చెబుతున్నారు. ఈ మేరకు పోటీ చేసిన అభ్యర్థులు ధీమాగా ఉన్నారు. మరి ఈ ఉత్కంఠతకు తెర పడాలంటే జూన్ 4వ వరకు వేచి చూడాలి.

## అక్రమంగా ఓటు హక్కు తొలగించారు: ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన ఐపిఎస్ అధికారి

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** తన ఓటు హక్కు అక్రమంగా తొలిగించారంటూ ఏపీ ప్రభుత్వ ఐపిఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు. తనకు విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు ఉందని వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి ఆలూరి కవిత ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయవాడ లయోలా కళాశాల ప్రాంగణంలో 59వ నంబరు పోలింగ్ బూత్‌లో పరిధిలో తమ ఓట్లు ఉండేవని ఫిర్యాదులో వివరించారు. తమ దంపతులు ఇద్దరం సోమవారం ఓటు వేసేందుకు వెళ్ళగా ఓటర్లు జాబితాల్లో తమ పేర్లు తొలిగించారని, జాబితాలో తమ పేర్లు దగ్గర డిలిటెడ్ అని ఉందని వివరించారు. డిసెంబరు వరకు జాబితాలో ఉన్న తమ పేర్లు ఎటువంటి నోటీసులు లేకుండా తొలిగించడం దారుణమని వారు ఫిర్యాదులో అభియోగించారు.

ఈ వ్యవహారంపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని ఆలూరి కోరారు.



# ప్రజల రుణం తీర్చుకుంటాం!

## నియోజకవర్గంలో జనసేనను ప్రజలు ఆదరించారు

## ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి పిఠాపురాన్ని అభివృద్ధి చేస్తాం

## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 14, ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్‌ను పిఠాపురం ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరించినందుకు రుణం తీర్చుకుంటామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పిఠాపురం మండలం కుమారపురం గ్రామం గోకులం గ్రాండ్‌లో నియోజకవర్గ ఇంచార్జ్ మర్రేడు శ్రీనివాసరావు అధ్యక్షతన నాయకులతో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోయి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ఎన్నికల కోసం ఎదురు చూశారన్నారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఉదయం 6గంటల నుండే ఓట్లు వేసేందుకు బారులు తీయడం ఇందుకు నిదర్శనమన్నారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిఠాపురంలో పూర్తి స్థాయిలో పర్యటన చేయకపోయినా, ప్రజలను కలిసే సమయంలో లేకపోయినా కళ్యాణ్‌ను గెలిపించి తీరుతారని నమ్మకంతో మిగతా నియోజకవర్గాల్లో ప్రచారం చేయాల్సి వచ్చిందన్నారు. పవన్ పిఠాపురం ప్రజలపై పెట్టుకున్న నమ్మకాన్ని తూచా తప్పకుండా పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారన్నారు. నియోజక వర్గంలో ఎక్కడికక్కడ వయసుతో నిమిత్తం లేకుండా జనసేన హోరుతో జోరెక్కిం చారన్నారు. వచ్చే జూన్ నెలలో ఫలితాలు అనుకున్న దానికంటే మెజారిటీ ఎలా ఉన్నప్పటికీ గెలుపే లక్ష్యంగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి సభ్యులందరూ కష్టపడి పనిచేశారన్నారు. అధినేత పిఠాపురం ఎమ్మెల్యే అయిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా పూర్తిచేస్తూ పిఠాపురాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఎంతో ప్రేమతో ప్రజలు పవన్ కళ్యాణ్‌కు ఓట్లు వేశారని పిఠాపురం నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని ఎప్పటికీ మరువలేమని నాగేంద్ర బాబు తెలియజేశారు. పార్టీకి సహకరించి ముందుకు తీసుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే వర్మకు, జనసేన టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రాప్తాడులో మళ్లీ బంపర్ మెజారిటీతో గెలవబోతున్నాం..

- అనంతపురం రూరల్, ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాల్లోనే 30 వేల మెజార్టీ వచ్చే పరిస్థితి నెలకొంది
- రామగిరి మండలంలో వైఎస్సార్సీకే మెజార్టీ రాబోతోంది - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం మే 14 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా రాప్తాడులో మళ్లీ బంపర్ మెజార్టీతో తాను గెలవబోతున్నానని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం అనంతపురంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గంలో ఏకపక్షంగా వైఎస్ఆర్‌సిపి అనుకూలంగా ఓటింగ్ జరిగింది. ఉదయం నుంచే మహిళలు ప్రతి బూతు వద్ద బారులు తీరారు. 9 గంటలకే రాష్ట్ర వ్యాప్తంగా జగన్ ప్రభంజనం వీస్తోందనేది అర్థమైంది. వృద్దులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పోలింగ్ బూతుల వద్ద బారులు తీరడం, స్వచ్ఛందంగా ఓటర్లు ఇళ్ల నుంచి వచ్చి ఓట్లు వేయడం వంటివి గమనిస్తే జగన్‌మోహన్‌రెడ్డి అనే వ్యక్తి లేకపోతే తమకు పథకాలు ఇచ్చే దిక్కులేదని నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతోందన్నారు. మాజీ మంత్రి పర ఇటాల సునీత ఆమె కుమారుడు, తమ్ముళ్లు పోలింగ్‌బూత్‌ల్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. రామగిరి మ ండలం కొండాపురంలో ప్రజలు తిరగబడ్డారు. ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్‌ను అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాల్లో పేలవమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నా కుటుంబ సభ్యులు ఓటర్లు తొలగించారు. మైనార్టీ ఓట్లను పెద్ద ఎత్తున తొలగించారు అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. మెజార్టీ తగ్గించగలుగుతారేమోగాని ఫ్యాన్ ప్రభంజనాన్ని ఆపలేరు. పోలింగ్ రోజు మధ్యాహ్నానికే ప్రతిపక్ష పార్టీ చేతులెత్తేసింది. చాలా బూత్‌ల్లో పోలింగ్ సరళిని గమనించి టిడిపి ఏజెంట్లు బయటకు వచ్చిన పరిస్థితులు కనిపించాయి. అనంతపురం రూరల్, ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాల్లోనే 30 వేల మెజార్టీ వచ్చే పరిస్థితి నెలకొంది. ప్రతి ఎన్నికలోనూ టి డ ఇపికి మెజార్టీ వచ్చే ర ఆమగిరి మండలంలో ఈ సారి వైఎస్ఆర్‌సిపికే మెజార్టీ రాబోతోంది అన్నారు. రాప్తాడు, కనగానపల్లి మండలాల్లోనూ ఎప్పటిలాగానే వైఎస్ఆర్‌సిపికి మెజార్టీ రాబోతోంది. ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్ల కష్టానికి ప్రజలంతా ఆయనకు అండగా నిలిచారనేది పోలింగ్ సరళిని బట్టి చూస్తే అర్థమవుతోంది. ప్రతి సామాజిక వర్గమూ దన్నుగా నిలిచింది. రాప్తాడును జగన్‌కు కానుకగా ఇవ్వాలనే పట్టుదలగా పని చేశారు.

ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా చర్యలు తీసుకున్న వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, నాయకులు, శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్లు తమకు సేవ చేసే అవకాశం కల్పించి, మరో ఐదేళ్లు అవకాశం కల్పించబోతున్న నియోజకవర్గ ప్రజలకు జన్మజన్మలా రుణపడి ఉంటానని చెప్పారు. రాబోయే ఐదేళ్లు కూడా జగనన్న నేతృత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టబోతున్నం. రాప్తాడు నియోజకవర్గానికి ఏదైనా మేనిఫెస్టో ఇచ్చానో అవన్నీ అమలు చేస్తాం. ఇప్పటికే చేపట్టిన చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేస్తాం.

వైఎస్ఆర్‌సిపికి రాప్తాడు నియోజకవర్గం కంచుకోటలా మార్చేస్తాం. రాప్తాడు ప్రజల గళాన్ని మరోమారు అసెంబ్లీలో విని పించబోతున్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

# షణ్ముఖునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,మే 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. మంగళవారం తెలుగు సంవత్సరాది సందర్భంగా పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభి షేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూప రులను ఇట్టె ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. షణ్ముఖ స్వామి శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం.

ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శన మిస్తున్నారు.

# తాడిపత్రిలో ఉద్రిక్తత..హింసాత్మకం

- ఎమ్మెల్యే పెద్దారెడ్డి వర్సెస్ జెసి ప్రభాకర్‌రెడ్డి - టిడిపి, వైఎస్సార్సీ వర్గీయుల రాళ్ల దాడులు - బాష్పవాయువు ప్రయోగించిన పోలీసులు - అదుపులోకి వచ్చిన పరిస్థితి

**అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, టిడిపి నేత మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య మంగళవారం హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇరు వర్గాలు రాళ్ల దాడికి పాల్పడటంతో వైఎస్ఆర్ఇసపి, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుని ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంఘటనలో వాహనాలు ధ్వంసం అయ్యాయి. వైసీపీ, టిడిపి కార్యకర్తలకు, పోలీసులకు, పోలీస్ అధికారులు కూడా గాయాలు అయ్యాయి. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు స్వయంగా పర్యవేక్షించి బాష్పవాయువు కూడా ప్రయోగించి ఉద్రిక్త పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం తాడిపత్రి పట్టణం ప్రశాంతంగా ఉంది. వివరాల్లోకి వెళ్తే.. తాడిపత్రి పట్టణంలోని చింతల వెంకటరమణ స్వామి వీధిలో ఉన్న సంజీవులు అనే కార్యకర్తలను టిడిపి నాయకుడు సూర్యమునితోపాటు మరికొంత మ oది దాడి చేసి గాయపడినట్లు ఆరోపణలు ఉన్నాయి. గాయపడిన కార్యకర్తలను పరామర్శించేందుకు ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి ప్రభుత్వ అసుపత్రి చేరుకుని పరామర్శించి టిడిపి నాయకుడు సూర్యముని ఇంటి వద్దకు వచ్చారు. ఆ సమయంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి, ఆయన వర్గీయులపై సూర్యముని అనుచరులు దాడి చేశారు. ఈ సమయంలో సూర్యముని ఇంటిపై కూడా వైసీపీ క ఆర్యకర్తలు దాడి చేసినట్లు వర్గీయులకు సంబంధించిన ఐదు వాహనాలు ధ్వంసం అయ్యాయి.

రాళ్ల దాడిలో పట్టణ సీఎం మురళీ కృష్ణ తలకు గాయాలు అయ్యాయి. అనంతరం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కూడా తన అనుచరులతో కలసి టిడిపి నాయకుడు సూర్యముని నివాసం వద్దకు చేరుకుని పరామర్శించి తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లో నిరసనకు దిగి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జెసి ప్రభాకర్‌రెడ్డి అనుచరులకు సూర్యముని అనుచరులు జతకావడంతో ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటిని ముట్టడించడానికి సిబిరోడ్డు మీదుగా ఎక్కువ మందితో బయల్దేరి వెళ్లారు.

వార్త

కోపం తెలివి తక్కువ తనంతో ప్రారంభమై పశ్చాత్తాపంతో అంతం అవుతుంది.

-పైథాగరస్

# కష్టాల సాగులో కర్షకులు

తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల కోలాహలం ముగిసింది. దేశవ్యాప్తంగా కూడా వచ్చేనెలనాలుగో తేదీన ఫలితాల వెల్లడితో ఎన్నికల సంగ్రామం సమాప్తమవుతుంది. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు రైతుల చుట్టూ తిరుగుతూ వారికి బ్రహ్మరథం పట్టారు. అడిగినవే కాదు. అడగనివి కూడా ఇస్తామని హామీల వర్షం కురిపించారు. ఈ అంకం ఈ నెలాఖరుతో దేశవ్యాప్తంగా ముగిసిపోతుంది. అప్పుడు రైతులు నేతల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితులు వస్తాయి. ఇప్పుడేకాదు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి వారూవీరు అనే తేడా లేకుండా అందరు నాయకులు రాజకీయ పార్టీలు అంతా రైతుసంక్షేమం గురించి మాట్లాడేవారే. అధికారంలో ఉన్నవారు అయితే మరో అడుగు ముందుకు వేసి తమది రైతుల ప్రభుత్వమేనని, రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునేవారే. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామాల్లో ఉండి రైతు కుటుంబాల్లో జన్మించి నాయకులుగా ఎదిగినవారు సైతం అలా మాట్లాడి శాసనసభ్యులుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పదవుల్లోకి వచ్చిన తర్వాత రైతులను, గ్రామాలను విస్మరిస్తున్నారే మోననిపిస్తున్నది. ఎన్నికల ప్రణాళికల్లో కూడా రైతుల గురించి చేసే వాగ్దానాలు వింటుంటే, చూస్తుంటే అసలు రైతులకు ఇక స్వర్గమేననిపిస్తుంది. కానీ అధికారంలోకి రాగానే మరిచిపోవడం ఆనవాయితీ అయింది. ఎన్నికల ముందు ఈ నాయకులు చెప్పున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలు పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం రైతులకు కూడా తెలియంది కాదు. అంతేకాదు తాము వేదికలెక్కి ఇస్తున్న హామీలన్నీ అధికారంలోకి వస్తే అమలు చేయలేమని కూడా నాయకులకు సైతం తెలుసు. ఎన్నికల్లో పరాజయంపాలై ప్రతిపక్షంలో కూర్చుంటే పాలకపక్షాన్ని ఇబ్బంది పెట్టేందుకు తాము అధికారంలోకి వచ్చి ఉంటే రైతులకు ఎంతో చేసి ఉండేవారమని చెప్పుకునేందుకు మాత్రం ఉపయోగించుకుంటారు. గత ఏడు దశాబ్దాలుగా ఈ తంతు జరుగుతూనే ఉంది. ఇలా తమను ఎందరు ఎంతకాలం మోసం చేసినా రైతులు మాత్రం తమలో తాము కుమిలిపోవడం తప్ప నోరు విప్పలేరు. దీంతో వారికి కొంత బాధా, భారం తగ్గినట్లుగా భావన కలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాగా నష్టం కలిగించినవారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. వారిని కొట్టడంతోనో, తిట్టడంతోనో లేక వారికి కూడా అంతకు రెట్టింపుస్థాయిలో నష్టం కలిగించడంతో కొందరు తృప్తి చెందడం పరిపాటి. అలాంటి వారిపై ప్రతీకార చర్యలు తీసుకోలేనని నిస్సహాయకస్థితి ఏర్పడితే మళ్లీ ఈ రోదనే శరణ్యం. అయితే కొందరు బయటపడకుండా తమలో తాము రోదిస్తుంటారు. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా సమస్య పరిష్కారానికి కనుచూపుమేరలో కన్పించని పరిస్థితి నెలకొంటే కొందరు ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు.


తెలుగు రాష్ట్రాల్లో రైతుల పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నట్లు చెప్పొచ్చు. రోజూ ఒకరోఇద్దరో రైతులు బలవంతపు మరణాలకు పాల్పడుతున్నారు. రానురాను సమస్యలు పెరుగుతున్నాయి. ప్రకృతిపెట్టే ఇక్కట్లు కొన్ని అయితే తోటి మానవుడు పడుతున్న బాధలు మరికొన్ని. అయితే ప్రకృతి సిద్ధంగా పడుతున్న ఇబ్బందులు ఎదుర్కొనడానికి కొంతమేరకు సిద్ధమవుతున్నారు. ఇటీవల తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్న అకాల వర్షాలతో రైతులకు జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. అవన్నీ ఏదో రకంగా ఎదుర్కొని ముందుకు అడుగువేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మనుషులు చేస్తున్న మోసాలు భరించలేకపోతున్నారు. అలాగని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. విత్తనాల నుండే రైతుల కష్టాలు ఆరంభమవుతాయి. నకిలీ, నాసిరకంతో మోసపోయి పెట్టిన పెట్టుబడి సర్వం కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక తమను మోసం చేసినవారిని నిలదీస్తే దాడిచేయడానికి వచ్చారని రైతులపై కేసులు పెట్టడానికి దళారులు వెనుకాడడం లేదు. ఏమి చేయాలనే నిస్సహాయకస్థితిలో మౌనవేదనకు గురవుతున్నారు. ఇప్పుడు ఖరీఫ్ సీజన్ ఆరంభం కాబోతున్నది. వానాకాలం సాగుకు సంబంధించి సమాయత్తం కావాల్సిన తరుణమిది. మరో పదిరోజుల్లో ఈ నెల ఇరవైఐదో తేదీన రోహిణికార్తె ఆరంభంతో వానాకాలం సాగు మొదలవుతుంది. విత్తనాలు, ఎరువులు, తదితర సాగుకు సంబంధించిన వాటి కొరకు సంసిద్ధం కావాలి. మరొకపక్క రైతులను దగాచేసేందుకు నకిలీ,నాసిరకం విత్తన వ్యాపారులు ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోకి తమ సరుకులను చేర్చినట్టు సమాచారం. ప్రతియేడాది ఇలా నకిలీ, నాసిరకం విత్తనాలు పెద్దఎత్తున రైతులకు అంటగట్టడం మరికొన్ని సందర్భాల్లో పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు దాడులు చేసి పట్టుకొని కేసులుపెట్టి జైళ్లకు పంపడం కూడా జరుగుతున్నది. అయినా ఇది ఆగడం లేదు. జైలుకు వెళ్లివచ్చిన వారు ఏదో ఒక పేరుతో మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ దోపిడీ ఆగడం లేదు. ఇలాంటి కారణాలే వ్యవసాయ సంక్షోభానికి మూలం అవుతున్నది. లోపం ఎక్కడుంది? కారణాలు ఏమిటి? కారకులెవరు? ఇవన్నీ పాలకులకు తెలియని విషయాలు ఏమీ కావు. కానీ పరిష్కారంవైపు అడుగులు వేయలేకపోతున్నారు. మరొకపక్క పెట్టుబడితోపాటు ఇతర ఖర్చులన్నీ పెరిగి రైతులకు మోయలేని భారంగా తయారయ్యాయి. కానీ అందుకు అనుగుణంగా వ్యవసాయఆదాయం పెరగలేదు. ఈకోణంలో పరిశీలించి పరిగణనలోకి తీసుకోవాలి. ప్రపంచం మొత్తంలో ఎక్కడైనా ప్రజలను బతికించడానికి రైతులు పంటలు పండిస్తారు. అలాంటి రైతులు స్వయంగా ప్రాణాలు తీసుకునే పరిస్థితి వచ్చిందంటే అర్థం చేసుకోవాలి. మాటలు, హామీలతో కాలం గడపకుండా చేతల్లో పరిష్కారం చూపాలి.

పాఠకుల తక్కువ సమయం తీసుకుని ఎక్కువ విజ్ఞానం అందించే రచయిత ప్రతిభావంతుడు.



సి.సి. కోల్టన్

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్ ఫెలో

# ప్రజావాక్కు



### బెంబేలెత్తిస్తున్న ఇరాన్

కోరి వైరాన్ని తెచ్చుకోవటమంటే ఇదే. గమ్మున ఉన్న ఇరాన్‌ను అనవసరంగా ఇజ్రాయెల్ గెలికినట్లుఅయింది. పాలస్తీనీయులపై ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ వ్యతిరేకించింది. అందుకు సూచనగా ఇజ్రాయెల్ మండి పడింది. ఈదిశలో ఏప్రిల్ మాసంలో సిరియా రాజధానిలో ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. కేవలం ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించిన నేపథ్యంలో ఈ దాడి జరిగింది. గాజాలో ఇజ్రాయెల్ చేసిన దాడి వల్ల ఎంతో మంది బలి కావాల్సివచ్చింది. అనే విమర్శల వల్ల ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడి చేస్తామని హెచ్చరించింది. ఈ హెచ్చరికను ఇరాన్‌తీవ్రంగా ఖండించింది. మా భూభాగంపై ఎటువంటి కవ్వింపుచర్యలకు పాల్పడినా ఇజ్రాయెల్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ముందుగానే హెచ్చరిక జారీ చేసింది.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### ఎగుమతులను ప్రోత్సహించాలి

గ్లోబల్ ట్రేడ్ రిపోర్టు ప్రకారం ఇప్పుడు భారత్‌కి అతిపెద్ద ట్రేడ్‌పార్టనర్‌గా చైనాఆవిర్భవించింది. కానీభారత్‌తో వ్యాపారం చేసే చాలా దేశాలతో ఎక్కువ మొత్తంలో దిగుమతులు ఉండగా తక్కువ మొత్తంలో ఎగుమతులున్నాయి. అయితే భారత్‌లో తయారీ, ప్రొడక్ట్ లింక్డ్ ఇంసెంటివ్ ప్రోగ్రాం ద్వారా వివిధ రకాల ప్రోత్సాహకాలు అందించడం ద్వారా దేశంలో గ్రోత్ ఇంజన్‌గా పేరుగాంచిన ఫార్మా స్యూటికల్ లాంటి పరిశ్రమను ప్రోత్సాహకాలు ఇవ్వడం అలాగే దేశంలో సెమికండక్టర్ యూనిట్లను విరివిగా ఫామ్ చేసి అందులో ప్రోత్సహకాలు ద్వారా పెద్ద మొత్తంలో యువ జనానికి ఉద్యోగాల కల్పన దిశగా కృషిచేసి ఎగుమతులను ప్రోత్సహించి తద్వారా స్వయం సమృద్ధి భారత్ ఫామ్ చేయడం ముఖ్య విధానంగా ముందుకు సాగాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలుఅధికంగా ఉండటానికి ఎక్కడికక్కడ పెచ్చరిల్లుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి. ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి. ప్రజల్లో అవగాహన పెంచడానికి కృషి చేయాలి.

-టి.రమణారావు, అక్కరాపల్లి

### కొత్త పంచాయతీలకు గూడు కరవు

పాలన సౌలభ్యం క్షేత్రస్థాయిలో గ్రామాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో 500 జనాభా ఉన్న తండాలు, గిరిజన ఆవాసాలను గత ప్రభుత్వం 2018లో కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. పంచాయతీల పునర్విభజనలో భాగంగా అన్ని జిల్లాలో పంచాయతీలుండగా వానికి గూడు లేదు. ఇందులో పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కాభవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటు కేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలా అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పెరుగుతున్న విద్యుత్ అవసరాలు

ప్రపంచంలో విద్యుత్ అవసరాలు పెరిగిపోయాయి. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే వనరులను మనం అత్యంత వేగంగా వాడేస్తున్నాం. కానీ ఆవనరులు తయారీకి కోట్లాది సంవత్సరాల సమయం పడుతుంది. విచ్చలవిడిగావిద్యుచ్ఛక్తి వినియోగించడం వల్ల భవిష్యత్ అవసరాలకు కొరత ఏర్పడబోతోంది అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డబ్బు ఖర్చు చేయకుండా దాచుకుంటే అది రేపటి అవసరాలకు ఉపయోగపడుతుంది. విద్యుత్ వృథా చేయకపోతే అది మిగులుగా మారుతుంది. ప్రస్తుతం మనదేశ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 375 గిగావాట్లు. గరిష్ట డిమాండ్ 184 గిగావాట్లుగా ఉంటోంది. ఇప్పటికిప్పుడు తీవ్రమైన కొరత ఎదురయ్యే పరిస్థితి లేకపోయినా పెరుగుతున్న జనాభా అవసరాలు, ఉత్పత్తిపరంగా ఎదురవుతున్న నష్టాలు, పంపిణీల్లో లోపాలు తదితర పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే విద్యుత్ వినియోగంలో పొదుపుపాటించడం అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రైల్వే ఛార్జీలు తగ్గించాలి

తాజావార్తల్లో మనదేశంలో పూర్తి ప్రైవేట్ యాజమాన్యంతో స్పెషల్ ట్రెయిన్ త్రివేండ్రం నుండి గోవాకి పట్టాలెక్కనుంది. ప్రీమియం తత్కాల్ రైల్ చార్జీలు కూడా క్లాస్ మూడు ఉద్యోగులకి ఆశ్చర్యం కలిగించాయి. ఇప్పుడు ఈ ప్రైవేట్ రైల్ ఛార్జీలు థర్డ్ ఎసి విషయానికొస్తే అది త్రివేండ్రం నుండి గోవాకి ఒక వ్యక్తికి వారం రోజులకు భోజనం, అల్పాహారం కలిపి ఒక వారం రోజుల ప్రయాణానికి సరి పడేదిగా ఉంది. ఇంచుమించు విమాన ఛార్జీలా ఉంది.

-బొల్లోజు మేఘానదాం, హైదరాబాద్


# వెనుకబడిన వర్గాలు ఇక వెనుకేనా?

*ప్రభుత్వం వెనుకబడిన వర్గాలవారికి విద్య,ఉపాధిలో వారి జనాభా దామాషా ప్రకారం సరైన ప్రాతినిధ్యం కల్పించి ఆర్థికంగా వీరిని ప్రోత్సహిస్తూ సంపద కొందరి చేతుల్లో పోగుపడకుండా అందరికీ అందేలా చూడాలని రాజ్యాంగంలోని 38,39 అధికరణలు చెపుతున్నాయి. వెనుకబడినవర్గాల వారి వెనుకబాటుతనం పోవాలంటే ప్రభుత్వాలు వారికోసం నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలి. వారి ఆశయాలను నెరవేర్చుకునే అవకాశం కల్పించాలి. అధిక సంఖ్యాకులైన బడుగు బలహీనవర్గాలు బాగుపడిన నాడే దేశం బాగుపడుతుంది.*

డాక్టర్ కావలి చెన్నయ్య

భారత రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాలను నిర్వచించకపోవడం వలన వెనుకబడిన వర్గాలు అనే పదానికి నిర్దిష్టమైన నిర్వచనం లభించడం లేదు. కనీసం రాజ్యాంగ రచయితలైనా లేదా సామాజికవేత్తలైనా వెనుకబాటుతనాన్ని నిర్వచించకపోవడం శోచనీయాంశం. 1956లో ప్రచురించిన వెనుకబడిన వర్గాల నివేదిక ఎస్సీలు,ఎస్టీలు,బిసిలను కలిపి వెనుకబడిన వర్గాలుగా పేర్కొన్నది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు నిర్వచించిన దాని ప్రకారం వెనుకబడిన వర్గం అంటే కులం, మతం, జాతి, భాష, వృత్తి, తదితర ప్రాతిపదికలపై నిర్ధారించదగిన గుర్తించదగిన వ్యక్తుల సమూహమై సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక,రాజకీయ అంశాలలో వెనుకబాటు లక్షణాలతో ఉన్నదే వెనుకబడిన వర్గం. తక్కువ అక్షరాస్యత, విద్యలేమి, పేదరికం, శ్రామిక దోపిడీ, అంటరానితనం వంటి లక్షణాలతో కూడిన సాంఘిక సమూహాలు వర్గాలు లేదా కులాలే వెనుకబడిన వర్గాలు. సాంఘికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా, రాజకీయంగా, వెనుకబడిన వర్గాలైనా కూలీలు తెగలు కలిసి ఏర్పడిన సామాజికవర్గమే వెనుకబడిన వర్గం. ఆర్టికల్ 15(4) సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గం గురించి చెప్పింది. ఆర్టికల్ 16(4) వెనుకబాటు వర్గం గురించి చెప్పి సేవా రంగాలలోవారికి సరైన ప్రాతినిధ్యం లేదని చెప్పింది. ఆర్టికల్ 45 ఉచిత నిర్బంధ విద్య గురించి చెప్పింది. ఆర్టికల్ 46 ఎస్సీలు, ఎస్టీలు అంతర్భాగంగా బలహీనవర్గాల అందరినీ కలుపుకొని వెనుకబడిన వర్గాలు అవుతారని చెప్పింది. పైన పేర్కొన్న అభిప్రాయాలు, ఆర్టికల్స్‌ను పరిశీలిస్తే ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు కలిపి వెనుకబడిన వర్గాలుగా చెప్పవచ్చు. కానీ ఎస్సీ,ఎస్టీ విషయానికి వచ్చేసరికి రాజ్యాంగం వారికి రక్షణ కల్పించింది. కానీ అదే బిసిల విషయానికి వస్తే రాజ్యాంగ రక్షణ లేదు. నిర్దిష్టమైన నిర్వచనం లేదు. భారతదేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న సమయంలోనే కొన్ని కులాలకు రిజర్వేషన్లు ఉండేవి. కాలక్రమేణ 1882-91 ప్రాంతంలో కొల్హాపూర్ సంస్థానాధీషుడైనటువంటి ఛత్రపతి సాహుమహరాజ్ సాంఘికంగా వెనుకబడిన జాతుల ప్రజలకు మొదటిసారి రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. 1918లో మైసూరు రాజు కృష్ణరాజు వడియార్ నల్వాడి సాంఘికంగా అణగారిన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించారు. కానీ దీనికి నిరసనగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య తన పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత 1921లో ప్రథమ జస్టిస్ పార్టీ ప్రభుత్వం మొదటి కమ్యూనల్ గవర్నమెంట్ ఆర్డర్ (జీవో నెంబర్ 613)నీ ఆమోదించి తద్వారా భారతదేశ శాసన చరిత్రలో రిజర్వేషన్లను చట్టబద్ధం చేసిన మొట్టమొదటి ఎన్నికైన ప్రభుత్వంగా చరిత్రలో నిలిచింది. ఈవిధానం అప్పటి నుండి దేశవ్యాప్తంగా ప్రామాణికతను సంతరించుకుంది. ఆనాటి కేంద్రప్రభుత్వం ఆర్టికల్ 340 అనుసరించి 30 జనవరి 1953లో కాకా కాలేల్కర్ ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల సామాజిక ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు కమిషన్ వేసింది. ఇక్కడ వెనుకబడిన వర్గాలు అంటే ముఖ్యంగా బిసిల స్థితిగతులపై పరిశీలన ఈ కమిషన్ 30 మార్చి 1955న వెనుకబాటుతనాన్ని నిర్ణయించేందుకు ప్రమాణాలు నిర్ణయిస్తూ నివేదిక సమర్పించింది.

ఈ నివేదిక ప్రకారం హిందూ మతంలోని సాంప్రదాయకనిచ్చెన మెట్ల కులాల అమరికలో సాంఘికంగా అట్టడుగు స్థాయిలో ఉండటం. ఒక కుల సముదాయంలో అంతర్భాగంగా లేదా ఆ కులంలో అభివృద్ధికి ఆమడదూరంగా ఉండడం, ప్రభుత్వ సేవల్లో ప్రాతినిధ్యం లేకపోవడం, ఈ కొలమాన అంశాల పరంగా కాకా కాలేల్కర్ కమిషన్ 2399 సముదాయ సమూహాలను విద్యాపరంగా, సాంఘికంగా వెనుకబడినవిగా ప్రకటించింది. వీటిలో 913 సముదాయాల జనాభా 11.5 కోట్లుగా పేర్కొంది. ఎస్సీ,ఎస్టీల జాబితాలు తరువాత తిరిగి ప్రకటించింది. అప్పటి దేశ జనాభా సుమారు 398577992. మిగిలిన 1486 సముదాయాల జనాభా పరిగణనలోకి తీసుకోబడలేదు. అంటే వారి జనాభా ఇంకెంత ఉంటుందో ఊహించుకోవచ్చు. నాటి నుండి నేటివరకు బిసిల జనాభా 50 శాతానికిపైగా మాటే. కమిషన్ చేసిన కొన్ని సిఫారసులను పరిశీలించినట్లయితే 1961 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని వారిగా జనాభా లెక్కలు తయారు చేయాలి. కానీ కులాల వారి జనాభా లెక్కలు నేటి వరకు లెక్కించకపోవడం బిసిల దౌర్భాగ్యం, బిసిలపై పాలకులకు ఉన్న కుటిలనీతికి నిదర్శనం. సిక్కు, క్రిస్టియన్, ముస్లింలలోని కొన్ని సమూహాలను ఒబిసి వర్గాలుగా గుర్తించాలి. రాజ్యాంగపరంగా చట్టపరమైన రక్షణను కల్పించే పరిపాలన వ్యవస్థ మొత్తం కులతత్వంతో నిండిపోయింది. కనుక ఈ పరిస్థితిని వెంటనే చక్కదిద్దకపోతే దేశంలో కులవర్గ చెలరేగి జాతీయ సమైక్యతకు పెను విఘాతం కలుగుతుందని చెప్పింది. ఒబిసి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలి. వృత్తి విద్య కళాశాలలో 70 శాతం సీట్లు కేటాయించాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్థానిక సర్వీసుల్లో క్లాస్-1 ఉద్యోగాల్లో 25శాతం, రెండో తరగతి ఉద్యోగాల్లో 33.33 శాతం, మూడవ, నాలుగవ తరగతి ఉద్యోగాల్లో 40 శాతం ఒబిసిలకు కేటాయించాలి. వీటికి ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు చేర్చబడవు. అన్ని రిజర్వేషన్లు 49శాతం దాటవద్దని కోరింది. గమనించాల్సిన విషయం ఏమిటంటే కాకా కాలేల్కర్ కమిషన్ నివేదికను కేంద్రం తోసిపుచ్చింది. 70 సంవత్సరాల రిజర్వేషన్ చరిత్రలో అణగారిన వర్గాల బతుకులు పూరి గుడిసెల్లో పూట గడవని స్థితిలోనే కొనసాగుతున్నాయి. 2015 బీహార్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం చీఫ్ మోహన్‌భగవత్ రిజర్వేషన్ విధానంపై సామాజిక సమీక్ష జరగాలని అన్నారు. దాని పరమార్థం




ఏమిటో నేటికీ అంతుచిక్కడం లేదు. ఎందుకంటే ఈ మధ్య కాలంలో అంటే 2024 పార్లమెంటు ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీవారు రిజర్వేషన్లు రద్దు చేస్తారు అని ఆరోపించడం జరిగింది. ప్రతిగా మోహన్ భగవత్ మళ్లీ రిజర్వేషన్ రద్దు అనేది జరగదు అనిసెలవిచ్చారు. ఎస్సీ,ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగాలతోపాటు చట్టసభలలో సైతం రిజర్వేషన్ విధానం అమలవుతుంది. కానీ ఇప్పుడు వారి జనాభా సైతంపెరిగింది. వారి రిజర్వేషన్లను కూడా సరిచేయాల్సి ఉంది. రిజర్వేషన్లు 50శాతం దాటకూడదని సుప్రీంకోర్టు గీత గీసింది. కానీ గతంలో విపి సింగ్ ప్రభుత్వం, పివి నరసింహారావు ప్రభుత్వాలు అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించడానికి ప్రయత్నించి విఫలమైనవి. 2019లో బిజెపి ప్రభుత్వంమాత్రం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15(6), ఆర్టికల్ 16(6)లను సవరించి అగ్రవర్ణ పేదలకు,పదిశాతం రిజర్వేషన్లు కల్పించారు. 103వ రాజ్యాంగ సవరణ మొత్తం రిజర్వేషన్లను 59.50 శాతానికి నెట్టింది అనేది గమనార్హం. బిసిలకు కూడా రాజ్యాంగ సవరణచేసి 50 శాతం రిజర్వేషన్ కల్పించినట్లయితే సముచితంగాఉండేది. బిసిల విషయంలో క్రీమీలేయర్ పేరిట కాస్త అభివృద్ధి చెందిన ఎనిమిది లక్షలపైబడి ఆదాయం కలిగిన బిసిలందరికీ ఆ కొద్దిపాటి రిజర్వేషన్లు కూడా అందడంలేదు. ముఖ్యవిషయం ఏమిటంటే అగ్రవర్ణ పేదలకుఇచ్చే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఆదాయ పరిమితి కూడా ఎనిమిది లక్షలు మాత్రమే. క్రిమిలేయర్ అనేది బిసిల మధ్య అనైక్యతకు దారితీస్తుంది. ఎందుకంటే క్రిమిలేయర్‌లో ఉన్నబిసిలకుఎలాంటి రిజర్వేషన్లు వర్తించవు. నాన్ క్రిమిలేయర్‌లో ఉన్న బిసిలకు మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తుంది. భారత రాజ్యాంగం ప్రభుత్వాలు సంక్షేమ రాజ్యం ఏర్పడేటట్లు చూడాలని నిర్దేశిస్తుంది. అందరికీ సమాన అవకాశాలు కల్పించి ఆర్థిక సామాజిక న్యాయం సమకూర్చాలని చెప్పింది. దేశంలో జాతీయ ప్రాముఖ్యత గల ప్రభుత్వ విద్యాసంస్థలలో, కొన్ని జాతీయ ప్రాముఖ్యమున్న సంస్థలలో నేటికీ వెనుకబడిన వర్గాలు రిజర్వేషన్లకు నోచుకోలేకపోతున్నవి. కానీ జరుగుతున్న పరిణామక్రమాన్ని పరిశీలించినట్లయితే ఆర్థిక అంతరాలే కాదు సామాజిక వెనుకబాటు తనంకూడా రోజురోజుకు పెరిగిపోతుంది. కారణం కొందరు ఉన్నత సామాజిక వర్గాల వారు మేము ఉన్నతులమని వెనుకబడిన వర్గాలు తక్కువ వారని భావిస్తున్నారు. ఫలితంగా సమాజంలో ప్రజల మధ్యలో శత్రుభావం పెరిగి అశాంతి రాజుకునే అవకాశం ఉంది. ఇది దేశ సమగ్రతను ప్రమాదంలోకి నెట్టుతుంది. ప్రభుత్వం వెను కబడిన వర్గాలవారికి విద్య ఉపాధిలో వారి జనాభా దామా షా ప్రకారం సరైన ప్రాతినిధ్యం కల్పించి ఆర్థికంగా వీరిని ప్రోత్సహిస్తూ సంపద కొందరి చేతుల్లో పోగుపడకుండా అందరికీ అందేలా చూడాలని రాజ్యాంగంలోని 38, 39 అధికరణలు చెపుతున్నాయి. ఆర్థికంగా కింది వరుసలో ఉన్న వెనుకబడిన వర్గాల వారి వెనుకబాటు తనం పోవాలంటే ప్రభుత్వాలువారికోసం నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలి. వారి ఆశయాలను నెరవేర్చుకునే అవకాశం కల్పించాలి. అధిక సంఖ్యాకులైన బడుగు బలహీనవర్గాలు బాగుపడిన నాడే దేశం బాగుపడుతుంది.

# ప్రజా సమస్యలకు పరిష్కారమేది?

ఎం.సురేష్ బాబు

కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్, సంచాయిని యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన, మేక్ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి పథకాలేవి యువత ఉపాధికి తోడ్పడలేదు. పైగా పరిస్థితులు మరింత దిగజారిపోతున్నాయని ఇటీవల అధికారిక సర్వేలు చెప్తున్నాయి. 2014 ఎన్నికల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ అటకెక్కింది. నిరుద్యోగ సైన్యంలో 83శాతం మంది యువతేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ మార్చి 26న వెల్లడించాయి. ఐఎల్‌ఓ ఐహెచ్‌డి సంయుక్తంగా రూపొందించిన 'ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024'ను ప్రధాన ఆర్థిక సలహాదారు విడుదల చేశారు. దేశంలో ఎన్నడూలేనంతగా నిరుద్యోగం పెరిగిపోయింది. ఆందోళనకరంగా 25 యేళ్లలోపు నూతన గ్రాడ్యుయేట్లలో 45 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని సెంటర్ ఫర్ మానిటరింగ్ ది ఇండియన్ ఎకానమీ నివేదిక ప్రకటించింది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాకపోగా 2017-22 మధ్య రెండు కోట్ల మంది మహిళా కార్మికులు ఉపాధి కోల్పోయి నిరుద్యోగులుగా మిగిలిపోయారు. 2023-24 స్థూల దేశీయ ఉత్పత్తి జిడిపి 2019-20 కంటే దాదాపు 18 శాతం ఎక్కువగా ఉంటుందని ప్రభుత్వగణాంకాలు అంచనా వేస్తుంటే ఉపాధి అవకాశాలు మాత్రం గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంతగా 'సున్నా' వృద్ధిని సూచిస్తున్నాయని ఈ నివేదిక తేల్చింది. 2023-24లో నిరుద్యోగానికి కూడా కులం, లింగం, ఆర్థిక వివక్ష ఉంటుందని ప్రముఖ పారిశ్రామికవేత్త అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా 2023' రిపోర్టు నిరుద్యోగంలోని మరో కోణాన్ని వెలుగులోకి తెచ్చింది. డిగ్రీలు, పిజి, రీసెర్చ్ చేసిన యువతకు ఏ చిన్నపాటి ఉద్యోగమైన చేయడానికి సిద్ధపడినా మార్కెట్‌లో ఉపాధి లభించని స్థితి నెలకొంది. కార్మికశక్తిలో ఉపాధి పొందుతున్న వారు దేశంలో



2016-17లో 46.2 శాతం ఉండగా, 2022-23 నాటికి 39.5 శాతానికి పడిపోయింది. ఈ సంవత్సరాల్లో శ్రమశక్తి ఉపాధి పట్టణ ప్రాంతాల్లో 44.7 శాతం నుండి 37.5 శాతానికి, గ్రామీణ ప్రాంతాల్లో 47శాతం నుండి 40.5 శాతానికి తగ్గిపోయింది. ఇదే సంవత్సరాల్లో మహిళల ఉపాధి 14.9 శాతం నుండి 8.7కు పట్టణాల్లో 14.6 నుండి 6.9కి గ్రామీణ ప్రాంతాల్లో 15.9 నుండి 9.7 శాతానికి పడిపోయిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ నివేదిక తెలిపింది. 25 సంవత్సరాలలోపు వయసు ఉన్న నిరుద్యోగులు పట్టణాల్లో 45.98 శాతం మంది, గ్రామీణ ప్రాంతాల్లో 43.79 శాతం మందిఉన్నారు. గత పదిసంవత్సరాల పాలన కాలంలో ప్రజల మధ్య మత విభజన తీసుకురావడానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, ఢిల్లీ, మణిపూర్‌లో అల్లర్లు, ఉమ్మడి పౌరస్మృతి, అయోధ్యలో రామాలయం ఇలా అన్నింటిలోనూ మతతత్వ ఎజెండాను అమలు చేశారు. ఎన్నికల ముందు విద్య,వ్యవసాయం, ఆరోగ్యం, ఉపాధి,నీరు, పర్యావరణం,హక్కులు, జీవనశైలి, సంస్కృతి, కళలు అన్నీ తుచ్ఛమైనవి. పది సంవత్సరాల క్రితం ఇతర దేశాల్లో ఉన్న నల్లడబ్బు తెచ్చి ఒక్కోమనిషికి 15 లక్షలు ఇస్తానన్న సంగతి మరిచిపోయింది. సమాన విద్యావకాశాలు లేని నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, వ్యాపారీకరణ, కేంద్రీకరణకు పెద్దపీట వేస్తున్నది. ఒక్కటంటే ఒక్క పరిశోధన సంస్థను స్థాపించింది లేదు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో పేరెన్నికగల సంస్థలలో ఉద్యోగ క్షీణత నలభైశాతం దాటింది. మూత పడుతున్న లక్షల ప్రభుత్వ రంగ సంస్థల గురించి ఏనాడూ చింతించలేదు. హిడెన్ బర్గ్ రిపోర్టు ద్వారా గత సంవత్సరం స్టాక్ మార్కెట్లో సామాన్య మదుపరుల ఆస్తి లక్షలకోట్లు ఆవిరైపోయినా పట్టించుకోలేదు. ఇరవై లక్షల కార్పొరేట్ ఎగవేతదారుల రుణాలను మాఫీచేసింది. గిట్టుబాటు ధరలు లేకప్రతిరోజూ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చీమకుట్టినట్లు లేకుండా రోజూ రాష్ట్రాల వెంట తిరుగుతున్నారు. పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి ఈ సమస్యకు తగిన పరిష్కారాన్ని కనుగొనాలని విద్యావేత్తలు, నిపుణులు, సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు.

# ఆర్థిక సంక్షోభంలో పశ్చిమాసియా దేశాలు!

డాక్టర్ కె. ఆసయ్య ఐఐఎస్

నేటి ప్రపంచ దేశాలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఏకైక అగ్రరాజ్యం తన ఆధిపత్యాన్ని చూపించడం లేదు. ఉగ్రవాద సంస్థలు పెరిగిపోయాయి. ఐక్యరాజ్యసమితి మాట ఎవరు వినడం లేదు. ఆయుధ నిల్వలు పెరిగి దేశాలు యుద్ధానికి కాలుదువ్వుతున్నాయి. ఆయుధ స్మగ్లర్లు యుద్ధ బలహీనతలను సొమ్ము చేసుకొంటున్నాయి. ఈ స్థితిలోనే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం రెండు సంవత్సరాల నుండి కొనసాగుతూ ఉంది. మరో రెండు దేశాలు పాలస్తీనీయుల హమాస్ ఉగ్రవాదులు హైతీయులపై దాడులు చేయడంతో పశ్చిమ ఆసియా దేశాలన్నీ ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా యుద్ధంలో పాలస్తీనీయులకు మద్దతుగా చేరాయి. ఇజ్రాయెలు, పాలస్తీనా, సిరియా, లెబనాన్, ఈజిప్టు, ఇరాన్, సౌదీ అరేబియా, ఖతార్‌లు ఇజ్రాయెల్ మీద యుద్ధం చేస్తున్నాయి. ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా, పశ్చిమదేశాలు ఇంగ్లాండు, ఫ్రాన్సులు, మద్దతునిస్తూ తమ నౌకయాన యుద్ధ నౌకలను మధ్యధరా సముద్రం, రెడ్ సముద్రంలో నిలిపాయి. దానితో అమెరికా, ఇరాన్ సౌదీ అరేబియాలతో యుద్ధం చేస్తుంది. ఇన్ని దేశాలు ఇజ్రాయెల్ మీద యుద్ధం ప్రకటిస్తున్నా ఎవరు ఇజ్రాయెల్‌ను ఓడించలేకపోతున్నాయి. లెబనాన్, సిరియా, ఈజిప్టు, సౌదీ అరేబియా, ఖతార్, ఇరాన్‌లు ఎవరుకూడా తమ ఉగ్ర సంస్థలు లెబనాన్, ఐఎస్ఐఎస్, సిరియా, హిజబుల్లాలు హమాస్, పాలస్తీనా, ఈజిప్టులు, ఆల్‌ఖైదా, ఖతార్, హౌతీ, సౌది అరేబియా ఉగ్రవాద సంస్థలు కానీ ప్రైవేట్ ఆర్మీలు ఇజ్రాయెల్ మొస్సాద్‌ను ఓడించలేకపోతున్నాయి. ఇజ్రాయెల్ వద్దనున్న ఆయుధాలు మరే దేశం వద్ద లేవు. పెగసాస్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ పనిచేస్తున్న ఇజ్రాయెల్‌కు ఏ నష్టం కలుగకుండా మేనేజ్ చేస్తుంది. జయిషే మహ్మద్ మీద పాకిస్తానీయుల మీద సౌదీ అరేబియా కూడా దాడులు చేసింది. పశ్చిమ ఆసియా ఉగ్రవాద సంస్థల హమాస్ పాలస్తీనాను స్వతంత్ర దేశంగా చేయడానికి కృషి సల్పుతుంది. పాలస్తీనాకు చెందిన గాజా, వెస్ట్‌బ్యాంక్‌ల మీద ఇజ్రాయెల్ మొస్సాద్, ఐడిఎస్‌లు



మిగతా దేశాల దాడులను చాకచాక్యంగా ఎదుర్కొంటుంది. ఇజ్రాయెల్ దేశం 1948 మే 14 నుండి 16సార్లు యుద్ధం చేసింది. కాని ఏనాడూ ఇజ్రాయెల్ ఓడిపోలేదు. ఇజ్రాయెల్ ఏ దేశానికి కానీ, అంతర్జాతీయ సంస్థలకు కానీ తలొగ్గదు. పశ్చిమాసియా దేశాలు ఇజ్రాయెల్‌ను శిక్షించాలని పాలస్తీనా హమాస్‌లకు పూర్తి మద్దతును తెలియచేస్తున్నాయి. ఈ ఉగ్రవాద సంసకు ఆర్థికసహాయం, రాజకీయ మద్దతును ఏ దేశం తెలియచేయడం లేదు. ఒక్కో ఉగ్రవాద సంస్థ వద్ద ఆరు లక్షల డాలర్ల నుండి అరవై లక్షల డాలర్ల నిధులు సమకూర్చుకొన్నాయి. హమాస్ ఉగ్రవాదులు ఈజిప్టు, సౌదీ అరేబియా, లెబనాన్‌లలో తలదాచుకుంటుండగా వారికి హిజుబుల్లా ఉగ్రవాదులు, జయిషే మహ్మద్ ఉగ్రవాదులు తోడ్పడడంతో ఇజ్రాయెల్, లెబనాన్, సిరియా, ఈజిప్టులతో కూడా యుద్ధం చేయాల్సి వస్తుంది. ఖతార్‌కు చెందిన హౌతీ ఉగ్రవాద సంస్థ, సముద్ర దొంగల ముఠా మధ్యధార, రెడ్ సముద్రాలలో ఇజ్రాయెల్‌కు సహాయపడడానికి వచ్చినయుద్ధ నౌకల మీదదాడులు చేస్తూ అమెరికా సైన్యం యుకె సైన్యానికి నష్టం కలిగిస్తున్నాయి. అంతేకాక సూయాజ్ కాలువ నుండి వెళ్లే సరుకుల ఓడలను, ఆయిల్ ఓడలను నిలిపివేసి పశ్చిమ దేశాలలో ఆహారం, ఇంధనం కొరతను సృష్టించుటకు ప్రయత్నిస్తున్నాయి. వీటన్నింటినీ ఇజ్రాయెల్ మొస్సాద్ పసిగట్టి చిత్తు చేస్తుంది. కానీ అప్పుడప్పుడు హౌతీ ఉగ్రవాదులు, హిజుబుల్లా ఉగ్రసంస్థలు గెరిల్లా యుద్ధం చేసి ఇజ్రాయెల్‌కు నష్టం కలిగిస్తున్నాయి. ఇదే అదనుగా తీసుకొని అమెరికా ఇరాన్‌పై యుద్ధం చేస్తూ వారి ఆయుధాలను నాశనం చేస్తుంది. ఖతార్, ఇరాన్, సౌది అరేబియా, రష్యాకు ఆయుధాలను పరోక్షంగా సరఫరాచేస్తూ ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగించేటట్లు చేస్తుంది. పాలస్తీనా, వెస్ట్‌బ్యాంక్‌లలో నీరు, ఆహార పదార్థాల కొరత ఏర్పడి దాదాపు పది మిలియన్‌ల మంది ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. వీరికి యుఎన్ ఫుడ్ సెక్యూరిటీల వారు మందులు, ఆహారాన్ని అందిస్తున్నాయి. ఇజ్రాయెల్ పౌరులు కొంత మంది ఇప్పటికీ హమాస్ వద్ద బందీలుగానే ఉన్నారు. అందువలన ఇజ్రాయెలీలు యుద్ధాన్ని ఆపడం లేదు. ఇజ్రాయెల్‌కు అమెరికాపూర్తి మద్దతును ఇస్తూ ఆయుధాలు, సరుకులు సరఫరా చేస్తూ ఆదుకొంటుంది. పశ్చిమాసియాపై అమెరికా పట్టు సాధించే వరకు ఇజ్రాయెల్‌ను ప్రోత్సహిస్తూ ఉంటుంది.

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## వర్షం ఈదుర గాలులు

**యడ్లపాడు, మే 14, ప్రభాతవార్త**



మండల పరిధిలో మంగళవారం మధ్యాహ్నం నుండి ఈదరు గాలులలో కూడిన వర్షం, భారీ ఉరుములు, మెరుపులతో కూడి నల్లటి మేగాలతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో ఇంటి ముందు ఉన్న కొబ్బరి చెట్టుపై పిడుగు పడటం వల్ల చెట్టు మాడిపోవటం జరిగింది. కళ్ళాలలో ఉన్న మిర్చి పంట తడిచి పోకుండా టార్బాల్ పట్టలు కప్పినా ఈదురుగాలులకు టారా బ్లల్ పట్టలు సైతం చెల్లా చెదురు అయి యిందని, దీనికి కారణంగా కళ్లాలలో ఉన్న పంట తడిచిపోయిందని రైతులు తెలుపుతున్నారు. ఈదురుగాలులు భారీగా వీయటంతో అంతా ఇబ్బందులకు గురైనామని అంటున్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**యడ్లపాడు, మే 14, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఉన్నవ గ్రామం ఉదయపురి కాలనీకి చెందిన మద్దు విజయసారధి(40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం జరిగింది. చిలకలూరిపేట పట్టణంలో ఓ సెల్‌షాపులో రిపేరుకు ఇచ్చిన ఫోన్ తెచ్చుకునేందుకు బంధువు మద్దు ఏసోబుతో కలిసి బైక్‌పై వెళ్లటం జరిగిందని, ఈ క్రమంలో యడ్లపాడు సమీపంలోని ఎన్ఎస్ఎల్ వద్ద జాతీయ రహదారిపై పోలీసులు ఏర్పాటుచేసిన చెక్‌పోష్టు బారికెడ్లుకు అదుపుతప్పి ఢీకొనటం జరిగిందని, ఈ ప్రమాదంలో విజయసారధి తీవ్రంగానూ, ఏసోబుకు స్వల్ప గాయాలైయ్యాయని, స్దానికులు గమనించి గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందటం జరిగిందని ఎస్సై శామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు. ఇతను అర్మీలో సొల్జర్‌గా చేరి దేశానికి సేవచేశాడని, వ్యక్తిగత కారణాలతో వాలంటీరీ రిటైర్డ్‌మెంట్ తీసుకున్నాడని, అప్పటి నుండి గ్రామంలో స్వయం ఉపాధిగా సెంట్రింగ్ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నాడని తెలిపారు అయనకు భార్య ప్రియదర్శిని, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారని, వారిచ్చిన పిర్యాదు అదారంగా కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని, పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించటం జరిగిందన్నారు.

## సిబిఎస్‌సి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో చౌదరయ్య స్కూల్ విద్యార్థులు జయకేతనం

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త**






సిబిఎస్‌సి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణానికి చెందిన సాదినేని చౌదరయ్య పాఠశాల విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షా ఫలితాలలో 59మంది విద్యార్థులు హాజరుకాగా 400 మార్కులకు పైగా 16మంది, 300 మార్కులకు పైగా 43మంది విద్యార్థులు విజయం సాధించారు. కాగా వీరిలో సిహెచ్ తేజస్విని 467 మార్కులు సాదించి పాఠశాలలో ప్రథమస్దానాన్ని సాధించింది. అదేవిధంగా కె జాహ్నవి 463 మార్కులతో ద్వితియస్దానం, యం రాకేష్ 456, యం రేవంత్‌కుమార్ కూడా 456 మార్కులు సాధించి తృతియ స్దానంలో నిలిచారు. కాగా మంగళవారం సాయంత్రం పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ విద్యార్థులందరిని పాఠశాల కమిటి సెక్రటరి అండ్ కరస్పాండెంట్ పేర్ని వీరనారాయణ, పాఠశాల డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ భాషా, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## వైకే నాగేశ్వరరావు స్మారక పురస్కారాల ప్రధానం

**గుంటూరు కల్చరల్,మే 14,ప్రభాతవార్త**

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై బుధవారం సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు ఆధ్వర్యంలో యువకళావాహిని నిర్వహణలో వైకే నాగేశ్వరరావు 73వ జయంతి సందర్భంగా పురస్కారాల ప్రధానం జరుగుతుందని సంస్థ అధ్యక్షులు కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి జి. మల్లికార్జునరావు మాట్లాడుతూ పురస్కార గ్రహీతలుగా హాస్య రస సార్వభౌమ డాక్టర్ శంకర నారాయణ, లఘుచిత్ర దర్శకుడు గుమ్మడి ప్రేమ్‌చంద్, ప్రముఖ రంగస్థల నటి లహరి, ప్రముఖ రంగస్థల పౌరాణిక నటులు డాక్టర్ ముప్వా పెద్ద బాపిరెడ్డి లకు పురస్కార ప్రధానం జరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సింహప్రసాద్ రచించిన వెంకట్ గోవాడ దర్శకత్వం వహించిన గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారిచే మూల్యం నాటిక ప్రదర్శన జరుగుతుందని విశేషంగా కార్యక్రమంలో పాల్గొని కళాకారులను ఆశీర్వదించాలని కోరారు.

## అవగాహన ఓటర్ల చైతన్యసభ కార్యక్రమాలు ముగింపు

**గుంటూరు కల్చరల్,మే 14,ప్రభాతవార్త :**



అవగాహన సంస్థ గత 10రోజులుగా వివిధ కూడళ్ళలో ఓటర్ల చైతన్యసభ పేరుతో సమావేశాలు నిర్వహించడం, కరపత్రాలు, గోడప్రతులు, బ్యానర్లతో చైతన్య కార్యక్రమాలు నిర్వహించిందని వాటికి మంచి స్పందన లభించిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. అవగాహన సంస్థ కార్యాలయంలో ఓటర్ల చైతన్యసభ ముగింపు కార్యక్రమం జరిగింది. సమావేశంలో కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మే2నుంచి 12వ తేది వరకు విస్తృతస్థాయిలో గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల్లోని 18ప్రాంతాల్లో ఓటర్ల చైతన్య సమావేశాలు నిర్వహించారన్నారు. ఏపి లీగల్ ఫోరం కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ అవగాహన లాంటి స్వచ్ఛంద సంస్థలు ఓటింగ్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించడం ద్వారానే మధ్యతరగతి పౌరులు ఈసారి ఓటింగ్‌లో ఎక్కువ శాతం పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో మల్లేశ్వరరావు, సాయిబాబు, జమదగ్ని, భాగ్యలక్ష్మి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## సార్వత్రిక ఎన్నికల స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీలు

**నరసరావుపేట టౌన్, మే 14 ప్రభాతవార్త :**

పల్నాడు జిల్లాకు సంబంధించి సార్వత్రిక ఎన్నికలు-2024 ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎల్ శివశంకర్, జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్‌లు మంగళవారం జనరల్ అబ్జర్వర్ బి సర్వేశ్వర్ నరేంద్రతో కలిసి పరిశీలించారు. మండలంలోని జెఎన్టీయూ కళాశాలలో వారు స్ట్రాంగ్ రూమ్‌లు పరిశీలించి అక్కడి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. పోలీస్ గార్డులతో పాటు ఇతర బందోబస్తుపై ఆరా తీసారు. జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలలో జరిగిన అల్లర్లకు సంబంధించి అక్కడ తిరిగి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసామని ఈ సందర్భంగా వారు తెలిపారు. రాజకీయ పార్టీలు, ప్రజలు సంయమనం పాటించాలని ఇబ్బందులు ఎవైన ఉంటే పోలీస్ సహాయం ఉంటుందన్నారు. అందుబాటులో అధికారులు ఉంటారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎస్పీ జి బిందు మాధవ్‌లు తెలిపారు.



# అమరావతి వార్త



## సగరుల మూల పురుషుడు భగీరధ జయంతి వేడుకలు

**మంగళగిరి,మే 14,ప్రభాతవార్త**



నగర పరిధిలోని భగీరథ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం ట్రస్ట్ చైర్మన్ పొందేటి సాంబశివరావు ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు. భగీరధుడు దివి నుంచి భువికి గంగను తీసుకొచ్చారన్నారు. తొలుత భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కర్నాటి శివ సత్యనారాయణ, జూట్రు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, గండికోట వీర రాఘవులు, అచ్చయ్య, దుంపల సోములు, రెడ్డి సుబ్బారావు, వీర రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# రణరంగంగా మారిన కారంపూడి






- *తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ నేతల మధ్య ఘర్షణ*
- *టీడీపీ నేత వాహనం దగ్ధం*
- *వైఎస్సార్‌సీపీ నేతల వాహనాలు దగ్ధం చేసిన టీడీపీ నేతలు*
- *భారీగా మొహరించిన పోలీసులు*

**కారంపూడి, మే 14 ప్రభాతవార్త:**

యుద్ధభూమి రణక్షేత్రంగా మారింది. తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ నేతల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన కారంపూడిలో మంగళవారం చోటు చేసుకుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామం పరిధిలో పోతురాజు గుట్టలో వైసీపీ నేతలపై టీడీపీ కార్యకర్తలు దాడులకు దిగడంతో వారిని పరామర్శించేందుకు మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులతో కారంపూడి వచ్చారు. అదే సమయంలో టీడీపీకి చెందిన వ్యక్తి జై జేబీఆర్ అంటూ నినాదాలు చేశారు. దీంతో వైసీపీ కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహం వద్ద నుంచి కర్రలు, రాళ్లతో దాడులకు దిగారు. చెక్‌పోస్టు సెంటర్‌లో తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి కారును దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న సీఐ నారాయణస్వామి శాంతి భద్రతలు కాపాడేందుకు సంఘటనా స్థలానికి వెళ్లారు. ఆగ్రహానికి గురైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు సీఐ నారాయణస్వామిపై దాడి చేశారు. గురజాల డీఎస్పీ జగదీష్ సిబ్బందితో వచ్చి ఎమ్మెల్యే అభ్యర్థి రామకృష్ణారెడ్డితో చర్చించి మాచర్లకు తీసుకువెళ్తుండగా మండలంలోని ఒప్పిచర్ల, చింతపల్లి, వేపకంపల్లి కారంపూడికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకొని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులకు ప్రయత్నించారు. వైసీపీ నేత చీతిరాల వెంకటకోటేశ్వరరావుకు చెందిన ద్విచక్రవాహనాన్ని దగ్ధం చేశారు. ఇందిరాగాంధీ బొమ్మసెంటర్లో ఉన్న ఎంపీటీసీ సభ్యుడు వేముల లింగయ్యకు చెందిన బైక్ కన్సల్టెన్సీలో ఉన్న వాహనాలను దగ్ధం చేశారు. దీంతో భారీ నష్టం జరిగింది. పోలీసులు సంఘటన వివరాలను సేకరిస్తున్నారు. తెలుగుదేవం, వైఎస్సార్‌సీపీ నేతలు చేసిన విధ్వంసాలపై పూర్తిస్థాయిలో విచారిస్తున్నారు. పట్టణంలో భారీగా పోలీసులు మొహరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 2024 సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని ఇరుపార్టీ నేతలు దాడులకు పాల్పడ్డారు. ఇరుపార్టీల దాడులతో పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వ్యాపార సంస్థలు షాపులను మూసివేసుకున్నారు. ప్రజలు ఇళ్లలోకి వెళ్లి భయం గుప్పిట్లో వణుకుతున్నారు. గతంలో ఫ్యాక్షన్ గ్రామాలు ఉన్నాయి కానీ ఇలాంటి దాడులు తొలిసారిగా మండల కేంద్రమైన కారంపూడిలో జరగడంతో ప్రజలు ముందుముందు ఎన్ని సంఘటనలు చూడాలోనని భయపడుతున్నారు.

## శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి

*- విధ్వంసాలకు పాల్పడితే ఉపేక్షించం - జిల్లా ఎస్పీ బిందుమాధవ్*

**కారంపూడి, మే 14 ప్రభాతవార్త**



పల్నాడులో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. మంగళవారం కారంపూడిలో తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ నేతలు చేసిన విధ్వంసాలను పరిశీలించారు. నేతలు ధ్వంసం చేసిన వాహనాలను పరిశీలించారు. ఆదినారాయణ కాలనీ, వడ్డెర కాలనీ తదితర ప్రాంతాలను పరిశీలించారు. విధ్వంసాలకు పాల్పడిన సంఘటనలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ నేతల దాడిలో గాయపడిన సీఐ నారాయణస్వామిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల అనంతరం కారంపూడిలో జరిగిన ఘర్షణలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మాచర్ల నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. ఉత్రిక్తతలు కొనసాగు అవకాశం ఉండటంతో ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపుతున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శాంతిభద్రతలు అదుపులోకి వచ్చేవరకు నియోజకవర్గంలో అందుబాటులో ఉన్నానన్నారు. ఎస్పీ బిందుమాధవ్ వెంట సీఐ నారాయణస్వామి, ఎస్సై రామాంజనేయులు ఉన్నారు.

# ఎస్పీ, కలెక్టర్ జిల్లా అధికారులు టిడిపికి కొమ్ముకాశారు..

*- పచ్చ చొక్కలు వేసుకుని పోలింగ్ చేసారు*

*- వైకాపా ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి*

**నరసరావుపేట, మే 14 ప్రభాతవార్త**



పల్నాడు జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను జిల్లా ఎస్పీ, కలెక్టర్, అధికారులు పచ్చ చొక్కలు వేసుకుని నిర్వహించారని టిడిపికి పూర్తి అనుకూలంగా వారు విధులు నిర్వహించారని వైకాపా ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు ఆరోపించారు. మంగళవారం స్దానిక ఎంపీ అభ్యర్థి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దాడులు, పోలింగ్ బూత్‌లలో వైకాపా ఎంజెంట్ల పై దాడులు జరిగే సమయంలో, బూత్‌లను టిడిపి వారు అక్రమించుకున్న సందర్భంలో సమాచారం ఇచ్చేందుకు ఫోన్ చేసిన జిల్లా ఎస్పీ బిందుమాధవ్, కలెక్టర్ ఎల్ శివశంకర్ కనీసం స్పందించలేదన్నారు. టిడిపికి అనుకూలమైన బూత్‌ల వద్ద వారు దౌర్జన్యం చేసే చోట ఒక కానిస్టేబుల్‌ను బందోబస్తుకు పంపటం జరిగిందన్నారు. వైకాపా అనుకూలంగా భావించే గ్రామాలలో డిఎస్పీ స్దాయి అధికారులతో భారీగా పోలీస్‌లు కాపాల ఉండటం ఎస్పీ, కలెక్టర్ పనితీరును స్పష్టంగా చెప్పుతున్నట్లు తెలిపారు. ఫోన్‌చేసి టిడిపి వారు ఓటు వేయకుండా అడ్డుకుంటున్నారని, సాక్షతూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంటిపై, హాస్పిటల్ పైన, పమిడిపాడు వంటి చోట స్వచ్ఛగా దాడులు చేస్తున్నారని చెప్పిన కనీస స్పందన లేదన్నారు. పోలీస్ వ్యవస్థపై ఉన్న గౌరవం తొలిగించే విధంగా అధికారులు పనిచేసారని వారు విమర్శించారు. ఖచ్చితంగా దాడులకు సరైన సమాధానం చెప్పుతామని, పల్నాడులో వారు ఇచ్చింది తిరిగి ఇవ్వటం జరుగుతుందన్నారు. టిడిపి దాడులకు రెండు అదనంగా తిరిగి ఇస్తామన్నారు. ఎజెంట్లను కొట్టారని, మహిళల చీరలు చించి అవమానం చేసారని, రాళ్లు, పెట్రోల్ బాంబులతో వీర విహారం టిడిపి నాయకులు చేయటం జరిగిందన్నారు. ఇంత వరకు కేసులు నమోదు లేదన్నారు. వైకాపా తమ కార్యకర్తలను తమే కాపాడుకునే బాధ్యత తీసుకుంటుందన్నారు. ఖచ్చితంగా ఓటమి భయంతో టిడిపి గతంలో పల్నాడులో అందరూ మరిచిపోయిన దాడులను తిరిగి ఈ ఎన్నికలలో తీసుకు వచ్చిందని ఎంపీ అభ్యర్థి డా.పి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు డాక్టర్ గజ్జెల బ్రహ్మరెడ్డి, డాక్టర్ గజ్జెల సుధీర్ భార్గవ్‌రెడ్డిలతో పాటు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్‌పి మినహా పోలిసులంతా ఎన్నికల విధులలో విఫలం : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- పల్నాడు జిల్లాలో హింసాత్మక ఘటనలపై ఎస్‌పికి టిడిపి నేతల పిర్యాదు**

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త**



ఎన్నికల సంఘం నియమించిన జిల్లా ఎస్‌పి మినహ కిందిస్దాయి పోలీసులంతా తమ విదులలో విఫలం కావడం, మెతక వైఖరి అవలంబించడం కారణంగానే పల్నాడులో హింస చెలరేగిందని మాజీమంత్రి ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎస్‌పి, సిఐ, ఎస్ఐ స్దాయి అధికారులంతా వైకాపాకు వీర విధేయులుగా పనిచేయడం వలనే కొన్ని ప్రాంతాలలో అధికార పార్టీ చేసిన హింసను వారు చూస్తూ ఉండిపోయారన్నారు. ఈ ఘటనలన్నింటిపై తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సోమవారం పల్నాడుజిల్లాలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలతో కలసి ప్రత్తిపాటి ఎస్‌పి బిందుమాదవ్‌కు మంగళవారం పిర్యాదు చేశారు. పోలీస్ యంత్రాంగం సరిగా పనిచేయలేదని ఎస్‌పి దృష్టికి తీసుకువెళ్లారు. పోలింగ్ సందర్భంగా చెలరేగిన హింసపై చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి ముందు పార్టీ కార్యాలయంలో మాజీమంత్రులు, కూటమి అభ్యర్థులైన ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, జివి ఆంజనేయులు, చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మరెడ్డి, భాష్యం ప్రవీణ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్‌లు సమావేశమయ్యారు ఈ సమావేశంలో జిల్లాలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ ఎజెంట్లపై జరిగిన దాడిపై చర్చించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్టాడుతూ ఎన్నికలకు సంబందించి శాంతి భద్రతల నిర్వహణలో పోలీసుల వైఫల్యానికి వారి మెతక వైఖరి ప్రధాన కారణంగా కనిపిస్తుందన్నారు. మరీ ముఖ్యంగా వైసిపి ప్రభుత్వంలో పోస్టింగ్‌లు పొందిన సిఐలు, ఎస్‌ఐలు పక్షపాతంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ దాడులు, అల్లర్లు, అరాచకాలకు వారే కారణమని అన్నారు. శాంతి భద్రతలను కాపాడటం ఒక్క ఎస్‌పి వలనే కాదని, కిందిస్దాయి యంత్రాంగం కూడా పూర్తిగా నిష్పక్షపాతంగా పనిచేసినప్పుడే ఈ అరాచకాలు, అల్లర్లు, రాళ్లదాడులు, కర్రలతో దాడులు, బాంబులు వేయడం లాంటివి ఉండేవి కాదని అన్నారు. అదే సమయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈవియం యంత్రాలు నెమ్మదిగా పనిచేశాయని ఆ కారణంగా ఓటింగ్‌శాతం తగ్గిందని ప్రత్తిపాటి వివరించారు. దీని వెనుక కుట్ర దాగి ఉన్నదని తనకు స్పష్టంగా తెలుస్తుందని ప్రత్తిపాటి అన్నారు. ఓటింగ్‌శాతం పెరిగితే తెలుగుదేశం కూటమికి 160కన్నా ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉండేదని అన్నారు. అందుకే ఓటింగ్‌శాతం తగ్గించేందుకు ఈవియం యంత్రాలు నెమ్మదిగా పనిచేశేలా కుట్రలు చేసినట్లు స్పష్టంగా కనపడుతుందన్నారు. అధికార పార్టీ వైసిపికి ఓటమి భయం లేకపోతే ఏ ఊరికి ఆ ఊరిలో రాళ్ల కుప్పలు, కర్రలతో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. కావూరు ఎస్‌సీ కాలనీలలో పోలింగ్ కేంద్రం వద్ద రాళ్లతో వైసిపి వాళ్లు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావూరిలో వైసిపి రాళ్లదాడితో నలుగురు టిడిపి కార్యకర్తలకు తలలకు తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. నాదెండ్ల మండలం గొరిజవోలు, బుక్కాపురం, సాతులూరు గ్రామాలలో దౌర్జన్యాలు చేసేందుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు యత్నించారని ప్రత్తిపాటి మండిపడ్డారు. పల్నాడు జల్లాలోని 7అసెంబ్లీ స్దానాలలో వైసిపికి ఓటమి తప్పదని వారికి ఆర్ధమయ్యే ఇలాంటి దాడులకు తెగబడ్డారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట పట్టణ పరిధిలో పురుషోత్తమపట్నం, ఎస్‌టి కాలనీలోని ఒక పోలింగ్ బూత్‌తో రౌడీయిజం చేసి ఈవియంలను బద్దలు కొట్టాలని వైసిపివారు ప్రయత్నం చేశారన్నారు. వారి గ్రూప్‌ను కాపాడుకునేందుకే ఈ హింసకు పాల్పడ్డారని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. ఏదిఏమైనా రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

tera 1 Final.qxd:tera 1 Final.qxd 01/01/01 7:27 AM Page 1



# 'శివం భజ్జే ఫస్ట్ లుక్ సూపర్!

అశ్విన్ బాబు హీరోగా గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం 'శివంభజే' ఈ చిత్రం దర్శకుడు అప్సర్. ఇటీవల విడుదల టైటిల్ 'శివం భజ్జే అందరి దృష్టిని ఆకర్షించగా ఈ రోజు చిత్రం నుండి హీరో అశ్విన్ బాబు ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 'ఒక వైవిధ్య మైన కథతో మా సంస్థ గంగా ఎంటర్టై న్మంట్స్ నిర్మాణంలో అశ్విన్ బాబు హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'శివం భజ్జే కొత్త కథ, కథనాలతో అప్సర్ దర్శకత్వంలో రూపొం దుతున్న న్యూజేజ్ సినిమా ఇది. టైటిల్ కంటే ఫస్టలుక్‌కి అద్భుతమైన స్పందన లభిస్తుంది.



అర్బాజ్ ఖాన్, సాయి ధీనా, హైపర్ ఆది, మురళీ శర్మ, బ్రహ్మాజీ, తులసి లాంటి నటులు మా చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించారు. ఇటీ వల షూటింగ్ పూర్తవడంతో నిర్మా ణాంతర కార్యక్రమాలు వేగంగా జరు గుతున్నాయి. సాంకేతికంగా ఎక్కడా తగ్గకుండా వినూత్నంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా జూన్‌లో విడుదల చేయడానికి సిద్ధమ వుతున్నాం. చిత్రానికి సంబం ధించిన మరిన్ని వివరాలు త్వర లో వెల్లడిస్తాం అని అన్నారు. దర్శకుడు అప్సర్ మాట్లాడుతూ, 'మా 'శివం భజ్జే టైటిల్‌కి మించిన స్పందన ఫస్టలుక్‌కి రావడం చాలా సంతోషంగా ఉంది. మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, మా నిర్మాత మహేశ్వర రెడ్డి గారి సహకారంతో అంచనాలకి మించి చిత్రం రూపొందింది. మా టీజర్, పాటలు విడుదల గురించి మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేస్తాం అన్నారు. నటీనటులు: అశ్విన్ బాబు, అర్బాజ్ ఖాన్, దిగంగనా సూర్యవంశీ, హైపర్ ఆది, మురళీ శర్మ, సాయి ధీన, బ్రహ్మాజీ,తులసి, దేవి ప్రసాద్, అయ్యప్ప శర్మ, శకలక శంకర్, కాశీవిశ్వనాథ్, ఇనాయసుల్తానా తదితరులు. ఎడిటర్: చోటా కె.ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: సాహి సురేష్, మ్యూజిక్ డైరెక్టర్: వికాస్ బడిస,ఫైట్ మాస్టర్: పృథ్వీ, రామకృష్ణ, డీఓపి: దాశరథి శివేంద్ర, పి.ఆర్ఓ:నాయడు సురేంద్ర కుమార్-ఫని కందుకూరి(బియాండ్ మీడియా) మార్కెటింగ్: టాక్ స్కూప్,నిర్మాత: మహేశ్వర్ రెడ్డి మూలి,మార్కెటింగ్: టాక్ స్కూప్.




# దర్శకురాలిగా ఆర్జే శ్వేత

పెళ్లి చూపులు, డియర్ కామ్రేడ్, దొరసాని, అన్నపూర్ణ ఫొటో స్టూడియో వంటి డిఫరెంట్ మూవీస్ నిర్మించిన ప్రేక్షకుల్లో, ఇండస్ట్రీలో తెచ్చుకున్న నిర్మాణసంస్థ బ్యానర్ బిగ్ బెన్ సినిమాస్. ఈ సంస్థ తమ కొత్త ప్రాజెక్ట్‌ను లాంఛ్ చేసేందుకు రెడీఅయ్యింది. ఈ సంస్థలో ఇప్పటికే తరుణ్ భాస్కర్, భరత్ కమ్మ, కేవి మహేంద్ర, సంజీవ్ రెడ్డి వంటి పలువురు యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్‌ను పరిచయం చేశారు. నిర్మాత యుష్ రంగినేని. తాజాగా మరో డైరెక్టర్‌ను ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. ఉప్పెన సినిమాలో హీరోయిన్ కృతి శెట్టికి డబ్బింగ్ చెప్పిన ఆర్జే శ్వేత పీవీఎస్‌ను దర్శకురాలిగా పరిచయం చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ పోస్టర్ రేపు ఉదయం 11.07 నిమిషాలకు రీవిల్ చేయబోతున్నారు. బిగ్ బెన్ సినిమాస్ గత సినిమాల్లాగే రిచ్ కంటెంట్, న్యూ కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది.

# 'రక్షణ్ణ టైటిల్ పోస్టర్ విడుదల!

'ఆర్ఎక్స్ 100, 'మంగళవార్ణం వంటి సినిమాలతో తనదైన గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న సినిమా 'రక్షణ్ణ,రోషన్, మానస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో మెప్పించబోతున్నారు. ఈ మూవీ శరవేగంగా రూపొందుతోంది. హరిప్రియ క్రియోషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరవేగంగా రూపొందుతోన్న ఈ సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు. దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇప్పటి వరకు పాయల్ రాజ్‌పుత్ చేసిన సినిమాలకు ఇది పూర్తి భిన్నమైన సినిమా సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఆసాంతం కట్టిపడేయనున్న ఈ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌లో తొలిసారి పోలీస్ ఆఫీసర్‌గా పాయల్ మెప్పించబోతున్నారు. ఈ సందర్భంగా, దర్శక, నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ మాట్లాడుతూ 'రక్షణ ఓ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ డ్రామా. పాయిల్ రాజ్‌పుత్ సరికొత్త కోణంలో చూపించే సినిమా.నటిగా ఆమెకు మంచి ఇమేజ్‌ను తీసు కొస్తుంది. నిర్మాణాంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమానువిడుదల చేయడా నికి సన్నాహాలు చేస్తున్నాం అన్నారు.



నటీనటులు: పాయల్ రాజ్‌పుత్, రోషన్, మానస్, రాజీవ్ కనకాల, వినోద్ బాల, శివనారాయణ తదితరులు. సాంకేతిక వర్గం: దర్శకుడు: ప్రణదీప్ ఠాకోర్, నిర్మాత, ప్రణదీప్ ఠాకోర్, నిర్మాణ సంస్థ :హరిప్రియ క్రియేషన్స్, ఛాయాగ్రహణం: అనిల్ బండారి, సంగీతం: మహతి స్వర సాగార్, సౌండ్ డిజైనర్: జె.ఆర్.ఎతిరాజ్, ఎడిటర్: గ్యారి బిహెచ్, స్టంట్స్: వెంకట్ మాస్టర్, ప్రొడక్షన్ డిజైన్: రాజీవ్ నాయర్, రైటర్: తయనిధి శివకుమార్, స్టిల్స్: ఎ.దాస్, పబ్లిసిటీ డిజైనర్:రమాకాంత్, వీఎఫ్ఎక్స్: అలగర్‌సామి,మయూన్ - ప్రదీప్ ఉడి, కోడైరెక్టర్: రాఘవేంద్ర శ్రీనివాస్, పి.ఆర్.ఓ నాయుడు సురేంద్రకుమార్, ఫణి కందుకూరి(బియాండ్ మీడియా),ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు, ప్రకాష్ జోసెఫ్, రమేష్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: శరద్ వాఘ్రే, ప్రొడక్షన్ కంట్రోలర్: శ్రీనివాస్ కమ్మెల, కాస్ట్యూమ్స్ : శ్రీను కనుమోలు, మేకప్ కోటి లకావత్.

# 'ప్రేమ్‌చంద్ మానవతా వాదం ఎవరికైనా అర్ధమయ్యే భాషను మాట్లాడుతుంద్ణివివాన్ షా

తన తల్లిదండ్రులు నసీరుద్దీన్ షా, రత్న పాఠక్ షా 'మెట్లీ ప్రొడక్షన్ణ్ అనే నాటక బృందంలో వెచ్చించిన సమయాన్ని, అభిరుచిని గమనించిన వివాన్ షాకు ఒక నాటకాన్ని ప్రదర్శించినడానికి అవసరమైన క్రమశిక్షణ, పడాల్సిన కష్టాలు కొత్తకాదు. "ఇస్మత్ చుగ్తాయ్, మంటో, అనేక మంది కథనాలను ప్రదర్శించినా నా తల్లిదండ్రుల కారణంగా, భారతీయ సాహిత్యంలోని సంపద గురించి నాకు తెలుసు. ప్రేమ్‌చంద్ అంటే నాకు వ్యక్తిగతంగా అభిమానం, అతని కథ 'గుల్లీ దండ్ణా నేను చదివిన అతని సున్నితమైన కదిలించే కథలలో ఒకటి. సీమా పహ్వా దర్శకత్వం వహించిన జీ థియేటర్ వారి 'కోయిబాత్ ఛలే'లో భాగం చాలా ఆనందంగా గౌరవంగా, అదృష్టంగా అనిపించింది.ప్రేమ్ చంద్ మానవతా వాదం ఎవరికైనా అర్థమయ్యే భాషను మాట్లాడుతుంది, ఈ కథను ఇప్పుడు తెలుగులోకి అనువదించినందుకు సంతోషంగా ఉంది.

ఒక క్లాసిక్ కథను సరైన శృతిలో చెప్పడం,ఎక్కువ ప్రాప్స్ లేకుండా బహుళ పాత్రలు పోషించడం సవాలుతో కూడుకున్నదే అయినా ప్రత్యేకంగా 'గుల్లీదండ్ణా అనే కథలో ఆత్మను ఆవిష్కరించడాన్ని ఆస్వాదించాలని వివాన్ అన్నారు. 'ప్రేమ్‌చంద్ణ్ మనం విస్మరించే వర్గ విభేదాలను, సామాజిక అసమానతలను చాలా సున్నింగా వెల్లడిస్తారు. దాన్ని బయటకు తీసుకురావడానికి, పాత్రలు గద్యంలోని సూక్ష్మాంశాల న్యాయం చేయడానికి సీమగారు నాకు సహాయపడ్డార్ణు అని చెప్పారు.




# సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో 'రాయన్'

తలవంచి ఎరగడే ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోను విడుదల చేయడం ద్వారా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎఆర్ రెహమాన్ మాస్ నంబర్‌ను కంపోజ్ చేశారు. పాటని గ్రాండ్‌గా చిత్రీకరించారు. ధనుష్ ఒక కార్నివాల్‌లో చాలా మంది గ్రామస్థులతో కలిసి మాస్ డ్యాన్స్‌లు చేస్తూ కనిపించారు. ఆస్కార్ ఆవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ లిరిక్స్‌తో హేమచంద్ర, సంతోష్ పవర్ ఫుల్‌గా పాడిన ఈ పాటకు ప్రభుదేవా అద్భుతమైన కొరియోగ్రఫీ అందించారు. ఈ పాట అన్ని వర్గాలను ఆకట్టుకుంటుంది. ప్రత్యేకించి మాస్‌కు బాగా నచ్చుతుంది. ఈ చిత్రంలో ధనుష్ హ్యాండిల్ బార్ మీసాలతో షార్ట్ హెయిర్‌తో కనిపిస్తున్నారు. సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ప్రారంభించడానికి తలవంచి ఎరగడే పాటు పర్ఫెక్ట్. ఫస్ట్‌క్లాస్ ప్రొడక్షణన స్టాండర్డ్స్‌తో హై టెక్నికల్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, అపర్ల బాలమురళి, ధుషార విజయన్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ఓం ప్రకాష్ కెమెరా హ్యాండిల్ చేస్తున్నారు. ప్రస్తున్న జికె ఎడిటర్ గా, జాకీ ప్రొడక్షన్ డిజైనర్‌గా , పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.



జూన్ 13న ప్రపంచ వ్యాప్తంగా రాయన్‌ని విడుదల చేయన్ను నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్ మెంట్ ఎల్ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను విడుదల చేయనుంది. తారాగణం: ధనుష్, సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్, ఎస్.జె.సూర్య, సెల్వరాఘవన్, అపర్ణ బాలమురళి, దుషార విజయన్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ధనుష్, నిర్మాత:సన్ పిక్చర్స్, తెలుగు విడుదల: ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి.సంగీతం: ఏఆర్ రెహమాన్, డీవోపీ: ఓం ప్రకాష్, ఎడిటర్: ప్రసన్న జికె ప్రొడక్షన్ డిజైనర్: జాకీ, యాక్షన్ కొరియోగ్రాఫర్: పీటర్ హెయిన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యుసర్: శ్రేయాస్ శ్రీనివాసన్, పీఆర్వో: వంశీ-శేఖర్.

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావర్ణి

తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభ గల యువ కథానాయకులలో మాస్‌కా దాస్ విశ్వక్ సేన్ ఒకరు. కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, వరుస విజయాలు ఖాతాలో వేసుకుంటూ, ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. త్వరలో విశ్వక్ సేన్, మరో భిన్నమైన చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావర్ణి తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఇందులో ఆయన 'లంక రత్నం అనే ఒక బలమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమాకి కృష్ణ చైతన్య కథ అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తన బ్లాక్ బస్టర్ చిత్రం 'ఫల్ నుమా దాస్ణ్‌తో ప్రేక్షకులలో మంచి ఆదరణ సంపాదించాడు. ఇప్పుడు, విశ్వక్ గ్యాంగ్‌స్టర్ డ్రామా 'గ్యాంగ్స్ ఆప్ గోదావరి'లో దమ్మున్న గ్యాంగ్ స్టర్ లంకల రత్నగా ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, మే 31న ఫలక్‌నుమా దాస్ విడుదలైన తేదీనే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావర్ణి చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్‌రాజా ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. ఇక ఈ ఆల్బమ్‌లోని 'సుట్టంలా సూస్ణి అనే మెలోడియన్ సాంగ్ ఇప్పటికే వైరల్‌గా మారింది. మే 10వ తేదీన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి థీమ్ సాంగ్ 'బ్యాడ్ణ్ ని చిత్ర బృందం విడుదల చేసింది. ఇక ఇటీవల విడుదలైన టీజర్‌తో, మేకర్స్ లంకల రత్న పాత్ర ఎలా ఉండనుంది? అతని ప్రపంచం ఎలా ఉండనుంది? అనే స్పష్టత ఇచ్చేశారు. మేకర్స్. ఈ టీజర్ సినీ ప్రేమికులను ఆకర్షించింది. ఈ టీజర్ తర్వాత సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. యువ అందాల నటి నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో, ప్రముఖ నటి అంజలి కీలక పాత్ర పోషిస్తున్నారు. అనిత్ మదాడి ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తుం డగా, జాతీయఅవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.



# 'డార్లింగ్ణ్ షూటింగ్ పూర్తి

పాన్ ఇండియా సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హనుమాన్‌ని అందించిన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె.నిరంజన్ రెడ్డి నిర్మాతగా, శ్రీమతి చైతన్య సమర్పణలో, వరుస విజయా వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. 'వై దిస్ కొలవెర్ణి అనే ఆసక్తికరమైన ట్యాగ్ లైన్‌తో రూపొందుతున్న ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదలైన ఫస్ట్‌లుక్,టై భారీగానే ఉన్నాయి. పలువురు ప్రముఖ నటీనటులు నటి



స్తున్న ఈ సినిమాలో అనన్య నాగళ్ల కీలక పాత్ర పోషిస్తోంది. సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. నటినటులు: ప్రియదర్శి, నభానటేష్. నటీనటులు: ప్రియ దర్శి, నభానటేష్ సాంకేతిక విభాగం: దర్శకత్వం: అశ్విన్ రామ్, సంగీతం: వివేక్‌సాగర్.

# 'మిస్టర్ ఇడియట్ణ్ టీజర్ రిలీజ్..!

మాస్ మహరాజ్ రవితేజ వారసుడు మాధవ్ హీరోగా హోరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది.జేజేఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాణ జెజేఆర్ రవిచంద్ 'మిస్టర్ ఇడియట్ణ్ సినిమాను నిర్మిస్తున్నారు. 'పెళ్లి సందడి' చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. ఈ రోజు 'మిస్టర్ ఇడియట్ణ్ టీజర్‌ను రవితేజ్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. 'మిస్టర్ ఇడియట్' టీజర్ ఎలా ఉందో చూస్తే-ధృవ ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజ్‌లో చదివే సత్య (హీరోయిన్ సిమ్రాన్ శర్మ) కాలేజీ టాపర్. ఆమె డిజైన్ గేస్తే ది బెస్ట్‌గా నిలవాల్సిందే. కాలేజీలో సత్య మెరిట్‌ను బీట్ చేయడం ఎవరి వల్లా కాదు. అలాంటి టైమ్‌లో కాలేజ్‌లో అడుగుపెడతాడు. హీరో(మాధవ్) సత్యను గుణింతంతో పిలుస్తూ సరదాగా టీజ్ చేస్తుంటారు. హీరోయిన్‌ను హీరోను గుణింతంతో ఎందుకు పిలుస్తున్నాడు. అల్లరిగా సాగే వీరి స్నేహం ప్రేమగా ఎలా మారింది. అఏది టీజర్‌లో ఇంట్రెస్టింగ్‌గా చూపించారు. మాధవ్ రవితేజలా ఎనర్జిటిక్‌గా కనిపించాడు. స్టైలిస్‌లుక్స్‌తోపాటు పర్‌ఫార్మెన్స్‌లోనూ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'మిస్టర్ ఇడియట్ణ్‌సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.నటీనటులు: మాధవ్, సిమ్రాన్ శర్మ, తదితరులు. టెక్నికల్ టీమ్: సంగీతం:అనూప్ రూబెన్స్, సినిమాటోగ్రఫీ-రామ్, ఆర్ట్-కిరణ్ కుమార్ మన్నె, ఎడిటింగ్- విప్లవ్,పీఆర్వో-జేజేఆర్ రవిచంద్,రచన, దర్శకత్వం-గౌరి రోణంకి.



# 'సికిందర్ణ్‌లో సల్మాన్ జోడిగా రష్మిక మందన్న



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస అవకాశాలతో పాన్ ఇండియా స్థాయిలో దూసుకెళ్తోంది. పుష్ప 2సినిమాతో దేశవ్యాప్తంగా రష్మిక గుర్తింపు తెచ్చుకుంది. ఆమెకు తెలుగుతో పాటు హిందీలో భారతీ ఆఫర్స్ దక్కుతున్నాయి. యూనిమల్ బ్లాక్‌బస్టర్ తర్వాత బాలీ వుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారింది. రష్మిక మందన్న. ఆమె తాజాగా మరో బిగ్గెస్ట్ మూవీ దక్కించుకుంది. సల్మాన్ ఖాన్ హీరోగా దర్శకుడు ఏఆర్ మురగదాస్ రూపొందిస్తున్న సికిందర్ సినిమాలో రష్మిక హీరోయిన్‌గా ఎంపికైంది. మేకర్స్ ఈ విషయాన్ని ఈ రోజు అనౌన్స్ చేశారు. సికిందర్ సినిమాలో సల్మాన్‌ఖాన్ జోడిగా నటించేందుకు రష్మిక మందన్నకు ఆహ్వానం పలుకుతున్నాం. ఈ జంట ఆన్‌స్క్రీన్ మ్యాజిక్ త్వరగా చూడాలని కోరుకుంటున్నామన్నారు.

# సరికొత్తగా నవదీప్ 2.0 లవ్

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్తగా అవతార్‌లో నవదీప్‌గా 2.0గా కనిపించబోతున్న చిత్రం లవ్, మౌళి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంటెటో అందరిలోనూ సినిమా చూడాలనే ఆసక్తిని పెంచాయి.ఈ విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్ని షియన్స్‌కి అడ్డాగా మారిన సిస్పేస్ బాధ్యతలు తీసుకుంది. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి సెన్సారు వారు 'ఏ్ణ సర్టిఫికెట్‌ను అందజేశారు. కాగా నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 7న విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.చిత్రయూనిట్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఈ చిత్రంలో చాలా డిఫరెంట్‌గా నవదీప్ కనిపించడంతో ఈ సినిమా నవదీప్ 2.0గా అభిమానులంతా ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వుంటుందని మంచి అంచనాలతో ఈ సినిమా గురించి ఎదురుచూస్తున్నారు.



ఎందుకంటే నవదీప్‌ను సరికొత్తగా చూసిన వాళ్లంతా ఈ సినిమాతో ఆయన కొత్త ట్రెండ్ క్రియేట్ చెయ్యబోతున్నాడని అంటున్నారు. నా లైఫ్‌లో జరిగిన ప్రేమకథకు ఫలితమే ఈ సినిమా కథ. నేను పాన్ ఇండియా లెవల్‌లో ప్రేమించేవాడ్ని. ప్రేమ అనే టాపిక్‌లో సోమెనీ వెరియేసన్స్ లైఫ్‌లో జరిగిన ప్రేమకథలకు ఫలితమే. ఈ సినిమా కథ. నేను పాన్ ఇండియా లెవల్‌లో ప్రేమించేవాడ్ని. ప్రేమ అనే టాపిక్‌లో సోమెనీ వెరియేషన్స్ వున్నాయి. నీ స్వీయ అనుభవాలే ఈ సినిమా కథ, జూన్ 7న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. విభిన్న ప్రేమ కథలు కోరుకునే ప్రేక్షకులందరికీ మా లవ్ మౌళి మనసుకు హత్తుకుంటుంది. అన్నారు.

నటీనటులు: నవదీప్, ఫంఖురి గిద్వానీ, భావన సాగి, మిర్చి హేమంత్, మిర్చి కిరణ్ తదితరులు బ్యానర్..నైరా క్రియోషన్స్ అండ్ శ్రీకర స్టూడియోస్ నిర్మాణం.. సిస్పేస్, రచన -దర్శకత్వం, సినిమాటోగ్రఫీ,ఎడిటింగ్: అవనీంద్ర సంగీత దర్శకులు: గోవింద్ వసంత పాటల రచన.. అనంతర శ్రీరామ్ ఆర్ట్.. కిరణ్ మామిడి పిఆర్ఓ: ఏలూరు శ్రీను-మధు మదూరి.

## ఎన్నికల సందర్భంగా మిన్నెకల్లులో టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడిన కోటేశ్వరరావుకు కైపు మహేష్‌రెడ్డి పరామర్శ



**అద్దంకి రూరల్ మే 14 ప్రభాతవార్త**

ఎన్నికల సందర్భంగా సోమవారం మిన్నెకల్లు పోలింగ్ బూత్ నెంబర్ 55 లో టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడిన కంఘంపాటి కోటేశ్వరరావు నరసరావుపేట వైద్యశాలలో చికిత్స పొందుతుండగా మంగళవారం అద్దంకి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి పానెం చన్న హనిమిరెడ్డి సోదరుడు కైపు మహేష్‌రెడ్డి స్థానిక నాయకులతో కలసి వెళ్లి పరామర్శించారు. కోటేశ్వరరావు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బొల్లినేని నామకృష్ణ, కెల్లంపల్లి శ్రీకృష్ణపానకాలరావు తదితరులు ఉన్నారు.



## పాత్రికేయ వృత్తికి అడ్డుతగిలి దుర్భాషలాడిన

### బొడ్డువానిపాలెం సర్పంచ్ సుబ్బయ్యపై చర్యలు తీసుకోవాలి

### – ఏపీయూడబ్ల్యుజె నాయకులు కృష్ణారెడ్డి

**అద్దంకి రూరల్ ,మే 14, ప్రభాతవార్త**

వృత్తి లోభాగంగా విధులు నిర్వహిస్తున్న కొరిశపాడు వార్త విలేకరి సీహెచ్. కొండలరావు విధులను అడ్డగించడమే కాకుండా నానా దుర్భాషలాడిన బొడ్డువానిపాలెం గ్రామ సర్పంచ్ నేరెళ్ల సుబ్బయ్య పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీయూ డబ్ల్యుజే సీనియర్ నాయకులు బి.కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికలు జరుగుతున్న నేపద్యంలో గ్రామానికి వెళ్లిన విలేకరి కొండలరావు విధులకు అడ్డుతగలడంతోపాటు దుర్భాషాలడటం దుర్మార్గపు చర్యలను ఖండించారు. గతంలోనూ పలు వివాదాలకుకారకుడైన నేరెళ్ల సుబ్బయ్య పై తక్షణమే కేసులు నమోదు చేయాలన్నారు. తరచూ వివాదాస్పదుడైన ఇటువంటి చట్టంపై గౌరవం లేని వ్యక్తులపై రైడీ షీట్ తెరచి భవిష్యత్‌లో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలుతీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

## వెలుగొండ గురుకుల విద్యార్థికి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలో స్వర్ణ పతకం

**కొనకనమిట్ల, మే 14, ప్రభాతవార్త**



మండలంలోని వెలుగొండ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి ఇంట్లా శివయ్యకు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో స్వర్ణపతకం లభించిందని ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తెలిపారు. గురుకుల పాఠశాల నుంచి శివయ్యతో పాటు విష్ణువర్ధన్, హమంత్‌లు చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపరిచారు. ఇట్లా శివయ్య జాతీయ స్థాయిలో ఈ నెలాఖరులో జార్ఖండ్‌లో జరిగే రెజ్లింగ్ పోటీలో పాల్గొంటారన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థి శివయ్యను తర్ఫిధు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఎస్‌కే ఖాదర్‌భాషాను ప్రిన్సిపల్, అద్యాపకులు అభినందించారు.

## మాగుంట,కందులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### – టీడీపి జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

**పొదిలిటౌన్,మే14,ప్రభాతవార్త**



2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి ,మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిలకు ఓటు వేసేందుకు మండుటెండను సైతంలెక్క చేయకుండా ఓపికగా క్యూలైన్‌లో నిలబడి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి టిడిపి జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే అనేక వ్యప్రయాసలు పడి సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులు మాగుంట,కందులకు క్యూలైన్లలో నిలబడి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఓటింగ్ సరళి టిడిపి అభ్యర్థుల విజయానికి సుభసూచకమని ఆయన పేర్కొన్నారు.

## ఎస్సీ కాలనీలపై విద్యుత్ ఏఈ చిన్నచూపు



**కొండపి, మే 14, ప్రభాతవార్త**

ఎస్సీ కాలనీపై కొండపి విద్యుత్ ఏఈ చిన్న చూస్తున్నారని గత అయిదు సంవత్సరాలుగా విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతూ ఆ సమస్య పరిష్కరించాలని విద్యుత్ ఏఈని ఎన్నిసార్లు వన్నివించిన పట్టించుకోకపోవడమే అందుకు నిదర్శమని కొండపిలోని ఎస్సీ కాలనీ వాసులు ఆరోపించారు. కొండపి ఏప ఎస్సీ కాలనీ వాసులు నిత్యం విద్యుత్ సమస్యతో పోరాటం చేస్తున్నారు. కాలనీకి ఒకే ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న కారణంగా అధిక వినియోగం వలన ట్రాన్స్‌ఫార్మర్ పాడవడం వలన విద్యుత్ నిలిచిపోతుంది. గృహాల్లో విద్యుత్ లేక వేసవి కాలంలో కాలనీ వాసులు ఇబ్బందులు సర్వ సాధారణంగా మారింది. సోమవారం సాయంత్రం ట్రాన్స్‌ఫార్మర్‌లో నిప్పులు చెలరేగి కాలనీలో విద్యుత్ నిలిచిపోయింది. ఈ విషయం ఏఈకి విన్నవించేందుకు ఏఈ ఆఫీసు కార్యాలయానికి కాలనీ వాసులు వెళ్ళగా ఏఈ అందుబాటులో లేరు. గంటల కొద్ది నిరీక్షించిన ఏఈ రాకపోవడంతో విద్యుత్ కార్యాలయం ముందు ఎస్సీ కాలనీ వాసులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో సమస్య ఉందని ఎన్ని సార్లు తెలియజేసిన ఏఈ పట్టించుకోకపోవడం ఎస్సీ కాలనీలపై ఆయనకున్న వివక్షత స్పష్టంగా కనిపిస్తుందని వారు ఆరోపించారు. కావున అధికారులు స్పందించి కాలనీ విద్యుత్ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

### ఏఈ వివరణ :

విద్యుత్ లైన్లు పునరుద్దరించడానికి ప్రతిపాదనపై అధికారులకు పంపించడం జరిగింది. మంజూరు కావడంతో కాలనీలు విద్యుత్ సమస్య పరిష్కరిస్తామని ఏఈ కోటయ్య తెలిపారు.

## నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### – తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, మే 14, ప్రభాతవార్త**

నాకు ఓటేసి నాకు అండగా నిలిచి ఎదురొడ్డి పోరాడి మా విజయానికి కృషి చేసిన తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమి కార్యకర్తలకు, నాయకులకు, వీర మహిళలకు నా శ్రేయోభిలాషులకు అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, ఓటమి భయంతో వైసీపీ దాడులకు తెగబడ్డా ఎదురొడ్డి పోరాడిన సైనికులుగా నా వెంట నిలబడ్డ తెలుగుదేశం, జనసేన పార్టీ కేడర్‌కు మా ధన్యవాదాలు నేను మీకు అండగా ఉంటాను మీకు భరోసాగా నిలుస్తాను, మీ కుటుంబ సభ్యురాలుగా మీ ఆపదలో నేనుంటాను అని మాట ఇస్తున్నాను, ప్రతి గ్రామంలో వైసీపీ వారు దాడులకు దిగారు. అయినా మన కార్యకర్తలు అదరలేదు, బెదరలేదు, మన అధినే చంద్రబాబు దిశా నిర్ధేశంతో నన్ను ఆదరించిన మీ అందరి కృషిని నేను ఎన్నటికి మర్చిపోను, మీకు మరొకసారి చెప్తున్నాను గొట్టిపాటి వారసురాలుగా మాట ఇస్తున్నాను, నేను మీకు అండగా ఉంటాను, నిన్న దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో మన పార్టీ వారిని ఓటేయకుండా బీసీలపై దాడులు చేసి గాయపరిచి ఏజెంట్లను లాగి పడేశారు, నేను అక్కడికి వెళ్లి మన పార్టీ వారికి అండగా నిలబడ్డాను, మీ అందరికి తెలుసు నాపై వైసీపీ వారు కత్తితో దాడికి దిగారు, దుర్భాషలాడారు, మహిళా డాక్టర్లని చూడకుండా పరుష పదజాలం వాడి నన్ను అవమానించారు. అయినా నేను ఒక క్రమశిక్షణ గల తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మా నాయకుడు చంద్రబాబు నాయుడు, అదే విధంగా పవన్ కళ్యాణ్ స్పూర్తితో న్యాయం జరిగే వరకు అక్కడే కూర్చొని ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేశాను, అదే విధంగా దర్శి పట్టణంలో కురిచేడు రోడ్లో ఓటమి భయంతో ఎన్నికలు ముగిసే సమయంలో వైసీపీ నాయకులు రిగ్గింగ్‌కు ప్రయత్నించడం అడ్డుకున్న, మా కార్యకర్తలపై దాడులకు దిగడం చాలా ఓటమి భయంతో వైఈపీ నాయకులు స్వయంగా వైసీపీ అభ్యర్థి శివప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైసీపీ నాయకులు మా కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారు. అయినా మేము క్రమశిక్షణ గల కార్యకర్తలుగా ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్తారని మౌనం వహించాము. అయితే పోలీసులు కూడా వారి ఆగడాలను ఆపడంలో విఫలమయ్యారని, మా కార్యకర్తలు ఆవేదన చెందారు. నేను మళ్లీ మళ్ళీ చెప్తున్నాను, నేనున్నాను మీకు భరోసాగా ఉంటాను, మీకు అండగా ఉంటాను, మీ కృషిని మర్చిపోను, మరొకసారి ప్రతి ఒక్కరికి నాకు ఓటు వేసి నన్ను ఆదరించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు చేసిన కృషిని ప్రతి ఒక్కరిని పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, మన ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్‌రెడ్డికి, అన్న రాఘవరెడ్డికి దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, చైర్మన్ పిచ్చయ్య, పార్టీ పెద్దలు పమిడి రమేష్‌కి నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, బీజేపీ నాయకులు, వ్యాపార వర్గాలు ముస్లిం మైనార్టీలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, నా కాపు సోదరులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి తెలియజేశారు. మంగళవారం దర్శి నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు గొట్టిపాటి లక్ష్మిని కలుసుకుని అభినందించారు. ఆమె కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వారికి భరోసానిచ్చారు.

## గాయపడ్డ వైసీపీ కార్యకర్తని పరామర్శించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



**దర్శి, మే 14, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని దేవవరం గ్రామంలో పోలింగ్ రోజున వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య గొడవ జరగగా, టీడీపీ గూండాల దాడిలో గాయపడ్డ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను దేవవరం గ్రామంలో వారి ఇంటి వద్ద పరామర్శించిన డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు అండగా ఉంటా అధైర్య పడొద్దు, మీ కుటుంబాలకు అండగా ఉంటామని తెలియజేశారు. వారి కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈ ఎని ్నకల్లో ఎవరు గెలిచినా ఓడేది మాత్రం ప్రజలే

**గుంటూరు కల్చరల్,మే 14,ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు లక్ష కోట్లకు పైగా ఖర్చుపెట్టి తమ గెలుపు ఓటములను నిర్ణయించుకుంటున్న ఈ ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఓడేది మాత్రం ప్రజలేనని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో విశ్లేషకులు,విద్యావేత్తలు,మేధావులు అభిప్రాయపడ్డారు.సంస్థ కార్యాలయంలో ఈ ఎన్నికల్లో గెలిచేది ఎవరూ? ఓడేది ఎవరూ? అన్న అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది.చర్చలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ కాసులు వెదజల్లి ఓట్లు కొనుక్కొని పదవులును తమచేతుల్లోకి తెచ్చుకొని అంతకంతా రాబట్టుకునే అక్రమార్కుల సంతతి దేశమంతా విస ృతమైన ఈ పరిస్థితుల్లో జరిగే ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించలేవన్నారు.విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ ఒక్కో ఓటుకు రూ.2వేల నుండి రూ.10వేల వరకు ఖరీదు గడుతున్న ఈ ఎన్నికల్లో రియల్ ఏస్టేట్,మైనింగ్,కార్పొరేట్ వ్యాపార సంస్థలు,కాంట్రాక్టర్లు తప్ప వేరే వారెవరూ పోటీచేసే పరిస్థితి లేదన్నారు.నిజాయితీ పరులు,నిజమైన ప్రజాసేవకులు చట్టసభల్లో అడుగు పెట్టలేకపోతున్నారన్నారు.ఎవరు గెలిచినా ఓడిపోయేది ప్రజలే అన్నారు.చర్చలో కోటేశ్వరరావు, మల్లేశ్వరరావు,ఎ.హరి తదితరులు ప్రసంగించారు.

## అర్ధరాత్రి 2 గంటల వరకు ఓటింగ్‌లో పాల్గొన్న ఓటర్లకు అవగాహన...అభినందన

**గుంటూరు కల్చరల్,మే 14,ప్రభాతవార్త :**

కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువత మొదలుకొని వృద్ధులవరకు వికలాంగులు మొదలుకొని అనారోగ్యంతో ఉన్న పెద్దలవరకు వేసవి తీవ్రతను లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటింగ్‌లోపాల్గొనటం గొప్పవిషయమని అర్ధరాత్రి 2గంటల వరకు జరిగిన ఓటింగ్‌లో మహిళలుకూడా పట్టువదలకుండా పాల్గొన్నారంటే సామాన్యమైన విషయం కాదని ఓటర్లందర్ని అవగాహన సంస్థ అభినందిస్తుంది.ఉదయం 7గంటల నుంచి ఓటర్లు ఆసక్తిగా,స్వచ్ఛంధంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ఓటర్లలో చైతన్యానికి నిదర్శనమన్నారు.తొలిసారిగా ఓటుహక్కు పొందినవారు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడం ప్రజాస్వామ్యం పరిఢవిల్లిన తీరుకు నిదర్శమని,మరి ముఖ్యంగా యువతులు ఆనందంతో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన దృశ్యాలు ప్రత్యేకంగా ఉన్నాయని అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.

## 1048 పొగాకుబేళ్ళకు విక్రయాలు

**సంతనూతలపాడు, మే 14, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు 1వ పొగాకువేలం కేంద్రంలో మంగళవారం జరిగిన వేలంలో 1048 పొగాకు బేళ్ళకు విక్రయాలు జరిగాయి. పందులూరు సెక్టారు పరిదిలో 1137 పొగాకు బేళ్ళను వేలానికి అనుమతించారు. వివిధ కారణాలచే 89 పొగాకు బేళ్ళను తిరస్కరించారు. పొగాకు కిలో ఒక్కింటికి అత్యధిక రూ.299, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.263.69 పైసలు లభించాయి. వేలంలో 19 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వేలాన్ని నిర్వహణాధికారి ఎం.రవికాంత్ పర్యవేక్షించారు.

## ఆకట్టుకున్న ఓటర్ల ప్రత్యేక మోడల్ కేంద్రాలు

**సంతనూతలపాడు,మే14, ప్రభాతవార్త**







సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి మండలాల్లో జిల్లాజాయింట్ కలెక్టర్ సంతనూతలపాడు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్.గోపాలకృష్ణ పర్యవేక్షణలో ఓటింగ్ పట్ల ప్రజలను చైతన్య పరిచేందుకు గాను ప్రత్యేక మోడల్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సంతనూతలపాడు మండలం కామేపల్లివారిపాలెం గ్రామంలో, మద్దిపాడు మండలం ఇనమనమెల్లూరు గ్రామంలో, చీమకుర్తి, నాగులుప్పలపాడు గ్రామాల్లో ఈ ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మద్దిపాడు మండలం ఇనమనమెల్లూరు గ్రామంలో ప్రత్యేకంగా మోడల్ మహిళా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ పోలింగ్ సిబ్బంది అందరూ మహిళలే ఉన్నారు. వీరికి ప్రత్యేక వసతులు కూడా ఏర్పాటు చేశారు. చీమకుర్తి కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రంలో ఒంగోలు పౌరుషానికి చిహ్నంగా ఏర్పాటు చేసిన ఒంగోలు జట్ల ఎద్దు ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ మోడల్ పోలింగ్ కేంద్రాలు ఓటర్లను భాగా ఆకట్టుకున్నాయి . ఇందుకు గాను ఓటర్లు చైతన్యవంతం అయ్యేందుకు గాను జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కాగా సంతనూతలపాడు నియోజకవర్గం లో ఈనెల 13వ తేదీన జరిగిన పోలింగ్‌కు సంబంధించి రూ.2లక్షల 14వేల 638 మంది ఓటర్లు ఉన్నారు. వీటిలో 1 లక్షా 87 వేల 912 మంది ఓట్లను వేశారు. వీరిలో 92వేల 708 పురుషులు కాగా 95వేల 202 మంది మహిళలు ఓట్లు వేశారు. నియోజకవర్గంలో 87.85 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లా జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి గోపాలకృష్ణ పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ముఖ్యంగా ఏఆర్వోలు, ఎంపీడీఓలు, డిప్యూటీ తహాశీల్దార్‌లు, వీఆర్వోలు, కార్యదర్శులు, బీఎల్‌ఓలు ఈ ఓటింగ్‌ను పకడ్బందీగా పర్యవేక్షించారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జూన్ 4న వల్లూరు సమీపంలోని రైస్ ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ నిర్వహించనున్నారు. 6గంటలు తదుపరి కూడా సోమవారం రాత్రి పొద్దుపోయే వరకు క్యూలో ఉన్నవారు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



### మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను కలిసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు



**సంతనూతలపాడు, మే 14, ప్రభాతవార్త**

ఒంగోలులోని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్‌ను మంగళవారం సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల నుండి ఆయా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పోలింగ్ పట్ల వీరు విజయ్‌కుమార్‌తో చర్చించారు. గెలుపు పట్ల విజయ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

## వైసీపీ నేతలకు ధన్యవాదాలు

**సంతనూతలపాడు, మే 14, ప్రభాతవార్త**

ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎంతగానో సహకరించిన వైసీపీ నేతలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు, సంతనూతలపాడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మేరుగ నాగార్జున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. చీమకుర్తి పట్టణంలోని వైపీపీ కార్యాలయం నందు చీమకుర్తి పట్టణ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల నిర్వహణపై డాక్టర్ నాగార్జున సమీక్షించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు నాగార్జున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తొలి దశ నుంచి పోలింగ్ పక్రియ పూర్తయ్యేందువరకు సహకరించిన నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండగలనని ఆయన పేర్కొన్నారు. వైసీపీ గెలుపు తథ్యమని నాగార్జున ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, ఎంపీపీ వై.శ్రీనివాసరావు, చీమకుర్తి పట్టణ అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు గోగినేని వెంకటేశ్వర్లు, జి.ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏపి పీ సెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 14,ప్రభాతవార్త**

వర్సిటీ నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024 విద్యా సంవత్సరానికి దరఖాస్తు చేసుకునే తేదీలను పొడిగించినట్లు పీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి.జాన్సన్ తెలిపారు.అభ్యర్థులు అపరాధ రుసుము లేకుండా ఈనెల 31వ తేది వరకు తమ దరఖాస్తులు సమర్పించుకోవచ్చున్నారు.రూ.500ల అపరాధ రుసుముతో జూన్ 7వరకు,రూ.1000ల అపరాధ రుసుముతో జూన్ 14వరకు తేదీలను ఖరారుచేసినట్లు పేర్కొన్నారు.దేహదారుడ్య పరీక్షలు జూన్ 25నుంచి విశ్వవిద్యాలయంలోని క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.పీ సెట్‌కు మారిన తేదీలను పీసెట్ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు.అలాగే పీసెట్ దరఖాస్తులకు సంబంధించి ఏదైనా సందేహాలుంటే 0863-2346218నంబర్‌లో సంప్రదించాలని జాన్సన్ తెలిపారు.

## వైకే నాగేశ్వరరావు స్మారక పురస్కారాల ప్రధానం

**గుంటూరు కల చ్రరల్,మే 14,ప్రభాతవార్త**

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై బుధవారం సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు ఆధ్వర్యంలో యువకళావాహిని నిర్వహణలో వైకే నాగేశ్వరరావు 73వ జయంతి సందర్భంగా పురస్కారాల ప్రధానం జరుగుతుందని సంస్థ అధ్యక్షులు కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా కార్యదర్శి జి.మల్లికార్జునరావు మాట్లాడుతూ పురస్కార గ్రహీతలుగా హాస్య రస సార్వభౌమ డాక్టర్ శంకర నారాయణ,లఘుచిత్ర దర్శకుడు గుమ్మడి ప్రేమ్‌చంద్,ప్రముఖ రంగస్థల నటి లహరి,ప్రముఖ రంగస్థల పౌరాణిక నటులు డాక్టర్ మువ్వా పెద్ద బాపిరెడ్డి లకు పురస్కార ప్రధానం జరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సింహాప్రసాద్ రచించిన వెంకట్ గోవాడ దర్శకత్వం వహించిన గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారిచే మూల్యం నాటిక ప్రదర్శన జరుగుతుందని విశేషంగా కార్యక్రమంలో పాల్గొని కళాకారులను ఆశీర్వదించాలని కోరారు.

## టిడిపి విజయాన్ని ప్రజలు నిర్ణయించి ఓటు వేసారు

### : డాక్టర్ అరవిందబాబు



**నరసరావుపేట, మే 14, ప్రభాతవార్త**

నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి విజయాన్ని ప్రజలు నిర్ణయించి తమ ఓటును వేయటం జరిగిందని ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్ధి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. తనను ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపాలని ప్రేమ అభిమానలు చూపిన పార్టీ శ్రేణులు, ప్రజలకు వారు కృతఘ్నతలు తెలిపారు. ఓటమి భయంతో వైకాపా దాడులు, దౌర్జన్యాలకు తెగబడిందన్నారు. అయితే ప్రజలు విజ్ఞత చూపి అవాంతరాలు దాటి ఓటింగ్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతామని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి శుభకాంక్షలు చెప్పుతున్నారని అన్నారు. నరసరావుపేటలో ఇక నుండి టిడిపి జెండా ఎగురుతుందన్నారు. ప్రజలతో పాటు ఎంతో శ్రమ పడిన ఉద్యోగులు, మీడియా ఇతర వర్గాలకు డాక్టర్ అరవిందబాబు అభినందనాలు తెలిపారు. పోలింగ్‌లో గందరగోళం చేసి బూత్‌లను హైజాక్ చేసేందుకు వైకాపా ప్రయత్నించిందన్నారు. జూన్ 4నుండి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్య పరిష్కారానికి అడుగులు వేస్తామని డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు.

## నరసరావుపేటలో పోలీస్ కవాతు..



**నరసరావుపేట, మే 14 ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో మంగళవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కవాతును నిర్వహిం చారు. డిఎస్పీ విఎస్ఎన్ వర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధులలో కవాతు కొనసాగింది. పల్నాడు రోడ్డు నుండి గుంటూరు రోడ్డు వరకు నిర్వహించిన కవాతులో పాల్గొన్న డిఎస్పీ విఎస్ఎన్ వర్మ మాట్లాడారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిందని, ప్రతిఒక్కరూ పోలీస్ శాఖకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో 144సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎవ్వరూ పార్టీ కార్యాలయాల వద్ద గుమ్మికూడి ఉండవద్దన్నారు. తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, రెచ్చగొట్టే మాటలు, సవాళ్లు చేస్తే సహించేది లేదన్నారు. చట్ట ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ప్రజలకు రక్షణ, శాంతి అందించేందుకు బిఎస్ఎఫ్, సెంట్రల్ ఫోర్స్, సాధారణ పోలీస్‌లు కవాతు జరిపి, పరిస్దితిని సమీక్ష నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ విఎస్ఎన్ వర్మ తెలిపారు.

## పల్నాడులో ఓటమిని గ్రహించి వైకాపా దాడులు : టిడిపి

**నరసరావుపేట, మే 14 ప్రభాతవార్త :**



పల్నాడు జిల్లాలో ఓటమిని ఎన్నికలలో తప్పదని గ్రహించి వైకాపా నాయకులు రెచ్చగొట్టి మరి దాడులకు పాల్పడ్డారని, పోలింగ్ ముగిసిన అనేక గ్రామాలలో ఇదే పరిస్దితి ఉందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం వారు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధులు జివి ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎంపీ అభ్యర్ధి శ్రీకృష్ణదేవరాయులు, కన్నా లక్ష్మీనారాయణ, బాష్యం ప్రవీణ్‌లు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. టిడిపి కార్యకర్తలు ప్రజలపై వైకాపా దాడులను వారు ఖండించారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేసారు. దాడులకు అధికారులు వత్తాసు పలికారని తెలిపారు. పల్నాడులో కళ్ళలో కారం కొట్టి దాడులు చేసారని, వారి వాహనాలలో కర్రలు, మారణాయుధాలు పెట్టుకుని తిరిగి ఇటువంటి వాటికి పాల్పడ్డారని ఆరోపించారు. పోలీస్‌లు సైతం టిడిపి ఓటింగ్ శాతం తగ్గించే ప్రయత్నం చేసారని అన్నారు. అధికారులపై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. చిలకలూరిపేట, సత్తెనపల్లి, నరసరావుపేటలలో ప్రణాళిక ప్రకారం దాడులకు వైకాపా దిగిందన్నారు. వైకాపా దౌర్జన్యాలకు ఎదురు నిలిచి టిడిపి కార్యకర్తలు, ప్రజలు ఓటింగ్‌లో పాల్గొన్నారని, విజయం జిల్లాలో అన్నింటా ఉంటుందని జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

## ఈ ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఓడేది మాత్రం ప్రజలే

**గుంటూరు కల్చరల్,మే 14,ప్రభాతవార్త**



దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు లక్ష కోట్లకు పైగా ఖర్చుపెట్టి తమ గెలుపు ఓటములను నిర్ణయించుకుంటున్న ఈ ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఓడేది మాత్రం ప్రజలేనని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో విశ్లేషకులు,విద్యావేత్తలు, మేధావులు అభిప్రాయ పడ్డారు. సంస్థ కార్యాలయంలో ఈ ఎన్నికల్లో గెలిచేది ఎవరూ? ఓడేది ఎవరూ? అన్న అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. చర్చలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ కాసులు వెదజల్లి ఓట్లు కొనుక్కొని పదవులును తమచేతుల్లోకి తెచ్చుకొని అంతకంతా రాబట్టుకునే అక్రమార్కుల సంతతి దేశమంతా విస ృతమైన ఈ పరిస్థితుల్లో జరిగే ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించలేవన్నారు. విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ ఒక్కో ఓటుకు రూ. 2వేల నుండి రూ. 10వేల వరకు ఖరీదు గడుతున్న ఈ ఎన్నికల్లో రియల్ ఏస్టేట్, మైనింగ్, కార్పొరేట్ వ్యాపార సంస్థలు, కాంట్రాక్టర్లు తప్ప వేరే వారెవరూ పోటీచేసే పరిస్థితి లేదన్నారు. నిజాయితీ పరులు, నిజమైన ప్రజాసేవకులు చట్టసభల్లో అడుగు పెట్టలేకపోతున్నారన్నారు. ఎవరు గెలిచినా ఓడిపోయేది ప్రజలే అన్నారు. చర్చలో కోటేశ్వరరావు, మల్లేశ్వరరావు, ఎ.హరి తదితరులు ప్రసంగించారు.

## అర్ధరాత్రి 2గంటల వరకు

## ఓటింగ్‌లో పాల్గొన్న ఓటర్లకు అవగాహన...అభినందన

**గుంటూరు కల్చరల్,మే 14,ప్రభాతవార్త :**

కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువత మొదలుకొని వృద్ధులవరకు వికలాంగులు మొదలుకొని అనారోగ్యంతో ఉన్న పెద్దలవరకు వేసవి తీవ్రతను లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటింగ్‌లోపాల్గొనటం గొప్పవిషయమని అర్ధ్రరాత్రి 2గంటల వరకు జరిగిన ఓటింగ్‌లో మహిళలుకూడా పట్టువదలకుండా పాల్గొన్నారంటే సామాన్యమైన విషయం కాదని ఓటర్లందర్ని అవగాహన సంస్థ అభినందిస్తుంది. ఉదయం 7గంటల నుంచి ఓటర్లు ఆసక్తిగా, స్వచ్ఛంధంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ఓటర్లలో చైతన్యానికి నిదర్శనమన్నారు. తొలిసారిగా ఓటుహక్కు పొందినవారు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడం ప్రజాస్వామ్యం పరిఢవిల్లిన తీరుకు నిదర్శమని, మరి ముఖ్యంగా యువతులు ఆనందంతో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన దృశ్యాలు ప్రత్యేకంగా ఉన్నాయని అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.

## ఏపి పీ సెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 14,ప్రభాతవార్త :**

వర్సిటీ నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024 విద్యా సంవత్సరానికి దరఖాస్తు చేసుకునే తేదీలను పొడిగించినట్లు పీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి.జాన్సన్ తెలిపారు. అభ్యర్థులు అపరాధ రుసుము లేకుండా ఈనెల 31వ తేది వరకు తమ దరఖాస్తులు సమర్పించుకోవచ్చన్నారు. రూ. 500ల అపరాధ రుసుముతో జూన్ 7వరకు, రూ. 1000ల అపరాధ రుసుముతో జూన్ 14వరకు తేదీలను ఖరారుచేసినట్లు పేర్కొన్నారు. దేహదారుఢ్య పరీక్షలు జూన్ 25నుంచి విశ్వవిద్యాలయంలోని క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పీసెట్‌కు మారిన తేదీలను పీసెట్ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. అలాగే పీసెట్ దరఖాస్తులకు సంబంధించి ఏదైనా సందేహాలుంటే 0863-2346218నంబర్‌లో సంప్రదించాలని జాన్సన్ తెలిపారు.

## 94.3% పోలింగ్ పూర్తి చేసుకున్న గొట్టుముక్కల..

**కంచికచర్ల, మే 14, ప్రభాతవార్త**

నందిగామ నియోజకవర్గంలోనే ఓటర్ పోలింగ్ 94.3% నమోదు చేసి కంచికచర్ల మండలంలోని ముందంజలో గొట్టుముక్కల గ్రామ ఉన్నదని పలువురు పేర్కొంటున్నారు. నందిగామ నియోజకవర్గ పరిధిలోనే ఎన్నికల పోలింగ్ లో చరిత్ర సృష్టించిన గొట్టుముక్కల గ్రామ ప్రజలు రాజకీయ చరిత్రలోనే ఎన్నడూ జరగనంత విధంగా సోమవారం జరిగిన స్థానిక సంస్థక ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ కాకుండా, గొట్టుముక్కల గ్రామంలో 3371 ఓట్లకు గాను 3179 ఓట్లు అనగా 94.3% ఓట్లు వేసి నందిగామ నియోజకర్గంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. నియోజకవర్గంలోని రాజకీయ చైతన్యం కలిగిన గొట్టముక్కల గ్రామంలో ఎలాంటి వివాధాలు లేకుండా గ్రామ ప్రజలందరూ ఏకమై పోలింగ్ శాతాన్ని పెంచటానికి శక్తి వంచన లేకుంగా తెలుగుదేశం నాయకులైన సర్పంచ్ రాజకుమార్ ఉప సర్పంచ్ అమర్నాథ్ గుదే రంగారావు పలువురు నాయకులు ఏకతాటిపై కృషి చేయడం వలన ఇంతటి భారీ పర్సంటేజీ రావడం జరిగిందన్నారు. 94.3% ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, ఇది మంచి శుభ పరిణామం అని పలువురు రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గొట్టుముక్కల గ్రామ రాజకీయ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంగా ఓట్లు నమోదు కావడం ఇదే తొలిసారి అని, ఇక ముందు కూడా ఇంత పెద్ద మొత్తంలో ఓట్లు నమోదు అవుతాయో అవ్వవో కూడా చెప్పలేమని గ్రామంలో 94.3% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఎన్నికల సంఘం గుర్తించి ఎన్నికల ఆదర్శగ్రామంగా ప్రకటించాలని ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామంలోని ఎన్ఆర్ఐలు సైతం ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవడం గమనార్హనియాం..

## వీరులపాడులో భారీ వర్షం...

**వీర్లపాడు మే 14 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ఒక్క సారిగా వాతావరణం చల్ల బడి భారీ వర్షం కురిసింది లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వర్షపు నీరు చేరినది. అకాల వర్షం వల్ల జనజీవన అస్తవ్యస్తమైనది. మండు వేసవి కాలంలో మే మాసంలో అకాల వర్షం కురవడం వల్ల వాతావరణ చల్లబడటంతో మండల వాసులుసేదా తీర్చుకోవటం జరిగినది.

## ఉపాధి పనులతో పేద ప్రజల ఆర్ధిక పరిస్ధితి మెరుగు

**కొల్లిపర,మే 14 ప్రభాతవార్త**



పేద ప్రజలు ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగించుకుని ఆర్ధిక స్థితి మెరుగుపర్చుకోవాలని డీఆర్‌డిఏ ఏపిఓ మందా రవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, చివలూరు తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉపాధి పనుల్లో పాల్గొనే కూలీలకు కొలతలను బట్టి వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంటు వల్లభాపురం బుజ్జిబాబు, కనపర్తి సాగర్, వి.రాజేంద్ర, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హోప్‌మిషన్ సుచంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**కొల్లూరు, మే 14 (ప్రభాతవార్త)**



మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాల ప్రక్కన మంగళవారం హోప్ మిషన్ సుచంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆ సంస్థ డైరెక్టర్ వి.ఇమ్మానియేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిస్సి జ్యోతి, పాస్టర్ వి.సురేష్, సంఘ సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వేమూరు నియోజకవర్గంలో 85.02శాతం ఓట్లు పోల్



**అమృతలూరు, మే 14, ప్రభాతవార్త:**

మే 13వ తేది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వేమూరు నియోజకవర్గంలో 85.02శాతం ఓట్లు పోలయ్యాయి. అయితే 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో సుమారు 88శాతం ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఓట్లు పోలింగ్ శాతం తగ్గింది. వేమూరు నియోజకవర్గంలో గత ఎన్నికల కంటే పోలింగ్ శాతం తగ్గడానికి కారణం మధ్యాహ్న సమయంలో కురిసిన వర్షమేనని, వర్షం లేకపోతే ఇంకా ఓట్ల పోలింగ్ శాతం పెరిగేదన పలువురు రాజకీయ నాయకులు అంటున్నారు.

## నేడు అజ్మీర్ ఖ్వాజా బాబా వారి మంత్లీ ఛట్టీ షరీఫ్

**ఎ కొండూరు, మే 14, ప్రభాత'వార్త' :**



ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఏ బాగ్దాద్ షరీఫ్‌లో అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ బాబా అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో ఈ నెల 15న బుధవారం రాత్రి 7 గంటలకు హుజూర్ హజరత్ సర్కార్ ఖ్వాజా మొహియుద్దీన్ హసన్ చిష్టి సంజరి అజ్మీరి గరీబ్ నవాజ్ (ర.అ) వారి మంత్లీ ఛట్టీ షరీఫ్ అత్యంత భక్తిశ్రద్దతలో ఘనంగా నిర్వహి స్తున్నట్లు ఆధ్యాత్మిక వారసుడు, పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా మంగళవారం మీడియాకు తెలిపారు. కులమతాలకతీతంగా బాబా వారి భక్తులు పాల్గొని బాబా వారి దివ్య ఆశీస్సులు పొందాలని పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ కోరారు.

## ఆర్టీసి బస్సు రద్దుతో రోగుల అవస్థలు

**ఎ కొండూరు, మే 14, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎపిఎస్ఆర్టీసి డిపో తిరువూరు నుండి పుట్రేల మీదుగా చీమలపాడు మైలవరం విజయవాడకు నడుస్తున్న బస్సును వెంటనే పునరుద్దరించాలని ఈ ప్రాంత ప్రయాణీకులు రోగులు విజయవాడ ఆర్టీసి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ డిపో బస్సుకు అధికారులు గత కొద్ది నెలల క్రితం రద్దు చేయడం వల్ల పుట్రేల, మాధవరం, రుద్రవరం, చీమలపాడు తదితర గ్రామాలకు చెందిన వివిధ రకాల రోగులకు ఈ బస్సు తెల్లవారు జామునే బయలుదేరి విజయవాడకు వెళుతుండడంతో ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఈ బస్సు వల్ల సకాలంలో వివిధ ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకుని వైద్యం చేయించడం వల్ల తమకు ఎంతో శ్రమ లేకుండా ఉందని ఈ బస్సు రద్దువల్ల తమకు సకాలంలో వైద్య సౌకర్యం, బస్సు అందుబాటుతో ఉండే విధంగా రద్దు చేసిన ఈ బస్సును వెంటనే పునరుద్దరించే విధంగా డిఎంపై చర్యలు తీసుకుని ఆదుకోవాలని ఈ ప్రాంత ప్రజలు రోగులు ప్రయాణీకులు కోరుతున్నారు.


## సోనీలైవ్‌లో ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్

**విజయవాడ, మే 14, ప్రభాత'వార్త' :**

నికిల్ అద్వానీ రాబోయే సిరీస్‌లో సరోజినీ నాయుడు, లియాఖత్ అలీఖాన్, విపి మీనన్‌ల పాత్రల్లో ఆర్‌జె మలిస్కా రాజేష్ కుమార్, కెసి శంకర్ వంటి తారాగణంతో ఎంతో ఆశక్తిగా ఎదురు చూస్తున్న "ఫ్రీడం ఎడ్ మిడ్‌నైట్" సోనీ లైవ్, ఎమ్మె ఎంటర్‌టైన్‌మెంట్ ప్రకటించాయి. మోనిషా అద్వానీ మరియు మధు భోజ్వానీ నిర్మాణంతో నికిల్ అద్వానీ షోరన్నర్ డైరెక్టర్‌గా, అభినందన్ గుప్తా, అద్వితీయ కరేంగే దాస్, గుందీప్ కౌర్, దివ్య నిధి శర్మ, రేవంత సారాభాయ్, ఏతాన్టేలర్ కథను అందించారు.

## తెదేపా గెలుపు ఖాయం.. గడ్డి కృష్ణారెడ్డి

**ఎ కొండూరు, మే 14, ప్రభాత'వార్త' :**



ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఎంపి తిరువూరు ఎమ్మెల్యే స్థానాల నుండి పోటీచేసిన కేశినేని శివనాథ్ (చిన్ని), కొలికపూడి శ్రీనివాసరావులను పోలింగ్ అనంతరం ఎ కొండూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి కలుసుకున్నారు. ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెదేపాకు అనుకూల ఫలితాలు వస్తాయని గెలుపు ఖాయమని కృష్ణారెడ్డి వీరిద్దరిని కలుసుకుని నియోజకవర్గంలో ఓటర్ల మనోభావాలు, చంద్రబాబు మేనిఫెస్టో సూపర్ సిక్స్ మైనార్టీ వర్గాలకు 50ఏళ్లకు పెన్షన్ సౌకర్యం లాంటి సంక్షేమ ఫలాల వల్ల ఓటర్లలో చైతన్యం వెల్లివిరిసిందని, ఈ చైతన్యం తెదేపా గెలుపుకు దోహదపడుతుందని కృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## యడ్లపాడు మండలంలో 89శాతం పోలింగ్

**యడ్లపాడు, మే 14, ప్రభాతవార్త**



జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలలో యడ్లపాడు మండలంలో 89శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల నిర్వహణా అధికారులు తెలుపుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నా ఎండ వేడిని సైతం లెక్క చేయకుండా మరియు ఇవిఎంలు మొరాయించుతున్నా అవి అందుబాటులోకి వచ్చేవరకు నిరీక్షించి మరీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటును సగర్వంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల పరిధిలోని 18పంచాయితీలలోని 23గ్రామాలలోని మొత్ం 57పోలింగ్ బూతులలో ఎక్కడా చెప్పుకోదగ్గ సమస్యలు లేకుండా ప్రశాంతంగా జరిగింది. మండలంలో ఇంత భారీ పోలింగ్ జరగటంతో అయా పార్టీల నాయకులకు అంతుచిక్కని ప్రశ్నగా మారింది. ఎవరికి వారు భారీ పోలింగ్ వల్ల తమకే అనుకూలంగా ఉంటుందని అంచనాలు వేస్తున్నారు. మరి ఓటర్లు తమ మద్దతు ఏవిధంగా ఇచ్చారన్నదే వేచిచూడవల్సి పరిస్తితి. మండల పరిధిలోని మొత్తం 21393మంది పురుషులు, 22988మంది మహిళలు కలసి మొత్తం 44381మంది ఓటర్లు ఉన్నారు. ఇందుకుగాను జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 39807మంది తమ ఓటును వినియోగించుకున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు తెలుపుతున్నారు. ఇందుకుగాను 89శాతం పోలింగ్ జరిగిందన్నారు. గత 2019వ సార్వత్రిక ఎన్నికలలో మండలంలో 91శాతం వరకు ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. గతేడాదికి ఈ ఏడాదికి రెండు శాతం పోలింగ్ శాతం తగ్గింది. ఇది ఎవరికి అనుకూలంగా ఉంటుందనే విషయం ఎవరికీ అంతుచిక్కని ప్రశ్నగా మారింది. జూన్ 4వ తేది వరకు వేచి చూడవల్సిందే అంటున్నారు.

## ఉద్దేశపూర్వకంగానే తెలుగుదేశం వారిపై వైకాపా దాడులు

### : మాజీమంత్రి, కూటమి అభ్యర్ది ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త**



కావూరు గ్రామంలో ఎన్నికల సందర్బంగా వైకాపావాళ్లు కావాలని పథకం ప్రకారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు, ఏజెంట్లపై దాడులు, హత్యాయత్నాలకు పాల్పడ్డారని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్ది ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. హింస ద్వారా భయపెట్టి రాజకీయ లబ్దిని పొందాలని చూసిన వారందరిపై ఎన్నికల సంఘం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. నిందితులు ఏ స్దాయివారైనా అరెస్ట్‌చేసి జైల్లో పెట్టాలని, వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి కోరారు. మండలంలోని కావూరు గ్రామంలో ఎన్నికల సందర్బంగా వైసిపి రాళ్లదాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తలను మంగళవారం ప్రత్తిపాటి పరామర్శించారు. కావూరు గ్రామానికి చెందిన మాలెంపాటి చరణ్, మద్దాలి వెంకటప్రసాద్, ఉడతా కోటేశ్వరరావు తన్నీరు జనార్దన్‌లను ప్రత్తిపాటి పరామర్శించారు. అదేవిధంగా నరసరావుపేట సాయి తిరుమల ఆసుపత్రిలో దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న కోడె ఉమామహేశ్వరరావును పరామర్శించి దాడి విషయాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కావూరు ఎస్‌పి కాలనీలో 211 పోలింగ్ కేంద్రంలో ఓటర్లు క్యూలో ఉన్నా ఈవియంలకు సీలు వేస్తున్నారని ప్రశ్నించడానికి వెళ్లిన టిడిపి వర్గీయులపై వైకాపా నాయకులు దాడులు చేశారు. ఈ దాడులలో టిడిపికి చెందిన కోడె ఉమామహేశ్వరరావు, మద్దాలి వెంకట ప్రసాద్, తన్నీరు జనార్దన్‌లకు గాయాలు అయ్యాయి. ఈ నెపద్యంలోనే వారిని పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో హింసా రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. పోలింగ్ సందర్భంగా జరిగిన అవాంఛనీయ ఘటనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఆ సంకేతం ప్రజలందరికి కూడా చేరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. చిలకలూరిపేట ప్రశాంతతను చెడగొట్టటానికి చూసిన వారిని ఉపేక్షించకూడదని అన్నారు. రికార్డు స్దాయిలో నమోదైన పోలింగ్ తప్పనిసరిగా మార్పుకు సంకేతమని, త్వరలో ఏర్పాటు కానున్న కూటమి ప్రజా ప్రభుత్వంలో ఇలాంటి రౌడీమూకలందరి ఆట శాశ్వతంగా కట్టిస్తామని ప్రత్తిపాటి హెచ్చరించారు.





### ఓటు ద్వారా ప్రజలు చైతన్యం చాటారు - ప్రజాస్వామ్య స్ఫూర్తిని కొనసాగించారు

### : జనసేన నాయకులు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త**



రాష్ట్రంలో రాక్షసపాలన అంతమొందించాలని, భావిభవిష్యత్ బంగారుమయం కావాలని, కూటమి పాలన రావాలని ఆశించి సుదూర ప్రాంతాలనుంచి వచ్చి తమ అమూల్యమైన ఓటు వేసిన ఓటర్లందరికి జనసేన సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్, ఉంగుటూరు నియోజకవర్గ పరిశీలకులు పెంటేల బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఓటర్లలో చైతన్యం వెల్లువెత్తడం, ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలు తెరిచే సమయానికి ఓటర్లు బారులు తీరడం, గంటలు తరబడి ఓపికతో క్యూలైన్లలో నిలబడి ఉత్సాహంగా ఓటు వేయడం, రాత్రి 10గంటల సమయానికి కూడా అనేక చోట్ల పెద్ద క్యూలు ఉండటం, యువత పెద్దసంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం, ఇతర రాష్ట్రాలనుంచి 6లక్షలకు పైగా ఓటర్లు తరలిరావడం వంటి పరిణామాలు రానున్న కూటమి ప్రభుత్వానికి భారీ విజయాన్ని సాధించి పెడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉద్యోగులు పోస్టల్ ఓటింగ్ ద్వారా ఇదే తరహ చైతన్యాన్ని ప్రదర్శించారని గుర్తుచేశారు. ప్రభుత్వంపై ప్రజలలో పెల్లుబుకుతున్న వ్యతిరేకత, ఉద్యోగాలు, ఉపాధిలేక యువత తీవ్ర నిస్ప్రహలో ఉండటం, ఉద్యోగ, వ్యాపార వర్గాలలో ప్రభుత్వంపై గూడుకట్టుకున్న అసంతృప్తి వంటివి కూటమి ప్రభుత్వానికి దోహదపడనున్నాయని తెలిపారు. రాష్ట్రం అరాచక శక్తుల రాజ్యంగా మారిందని, ఎన్నికల సమయంలో కొనసాగిన భారీ హింసతో ప్రజాస్వామ్యం ఖూని అయిందని బాలాజీ మండిపడ్డారు. ఐదేండ్లపాటు దాడులు, ప్రశ్నించిన వారిపై కేసులు, ఎన్నో అరాచకాలకు కేరాఫ్ అడ్రెస్‌గా మారిన వైసిపి రక్తదాహం ఇంకా తీరలేదన్నట్లు ఎన్నికల్లో మరింత పెట్రేగి పోయిందన్నారు. మాచర్ల, తెనాలి, అనంతపురం, నరసరావుపేట ప్రాంతాలలో జరిగిన ఘటనలకు భాద్యలైన వారిపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్వయంగా ఆదేశించిన విషయాన్ని గమనిస్తే పరిస్దితి ఎంత అదుపుతప్పిందో అర్దమవుతుందన్నారు. అరాచక పాలనతో ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకున్న వైసిపి మళ్లీ పీఠం ఎక్కేందుకు అడ్డదారులు ఎంచుకుందని, పచ్చనోటు, దొంగ ఓటు, మద్యం ప్రవాహం, ఇతరితర తాయిలాలతో అధికార పార్టీ ప్రలోభాల వల విసిరిన ఓటు ద్వారా ప్రజలు చైతన్యం చాటారని బాలాజీ వివరించారు.

## నరసరావుపేట జెన్‌టియులో చిలకలూరిపేట నియోజకవర్గ ఈవియం భద్రపరిచే సీలును పరిశీలించిన టిడిపి నాయకులు

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త**




చిలకలూరిపేట నియోజకవర్గానికి సంబందించిన ఈవియంలను నరసరావుపేట జెన్‌టియు ప్రాంగణంలో ఎన్నికల సంఘం అధికారులు రెండు స్ట్రాంగ్ రూంలలో భద్రపరిచారు. పార్లమెంట్‌కు ఒక రూం, అసెంబ్లీకి ఒక రూంను విడివిడిగా ఈవియంలను భద్రపరిచారు. కాగా ఆ రెండు రూంలకు చిలకలూరిపేట ఆర్ఓ అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు సమక్షంలో సీలు వేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేటకు చెందిన టిడిపి నాయకులు మురకొండ మల్లిబాబు, సీతారామిరెడ్డి, షేక్ అజారుద్దిన్, ఎస్ఎస్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

15-5pg5.qxd:15-5pg5.qxd 01/01/01 6:06 AM Page 1



# 200పైగా విమానాల్లో చోరీలు



## 100రోజుల్లోనే వేలాది కిలోమీటర్లు ప్రయాణం

## దొంగతనాల్లో బయటపడిన నయాట్రెండ్

**న్యూఢిల్లీ, మే 14:** వందరోజుల్లో వేలాది కిలోమీటర్లు ప్రయాణించాడు. చాకచక్యంగా కనెక్టింగ్ విమానసర్వీసుల్లోని ప్రయాణీకులనే టార్గెట్‌చేసుకున్నాడు. విలువైన ఆభరణాలను చోరీచేయడం ప్రారంభించాడు. ఢిల్లీపోలీసులు పట్టుకున్న నిందితుడి వివరాలు చెపుతుంటే ఆశ్చర్యంగా ఉన్నాయి. వందరోజుల్లోనే 200 విమానాల్లో ప్రయాణించి దొంగతనాలుచేసి విలువైన వస్తువులు దోచుకుపోయాడు. కొత్త స్టైల్‌లోని దొంగతనాలను ఢిల్లీపోలీసులు ఒక మహిళ ఫిర్యాదుతో ఛేదించారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీకివెళ్లేందుకు ఒక మహిళ విమానం ఎక్కింది. తన బ్యాగ్‌లో ఉన్న ఏడు లక్షల విలువైన ఆభరణాలు చోరీజరిగిందని ఫిర్యాదు చేసింది. అమెరికానుంచే మరో వ్యక్తికూడా ఫిర్యాదుచేసాడు. సుమారు 20 లక్షల విలువైన ఆభరణాలు కేబిన్‌బ్యాగ్ దొంగిలించారని ఫిర్యాదులో వివరించాడు.

పోలీసులు అమృత్‌సర్, ఢిల్లీ, హైదరాబాద్ ఎయిర్‌పోర్టుల్లోని సిసిటివి ఫుటేజిలను పరిశీలించారు. రాజేష్‌కపూర్ అనే వ్యక్తిని ఢిల్లీలోని పహర్‌గంజ్ ప్రాంతంలో అరెస్టుచేసారు. ఢిల్లీ పోలీస్ డిప్యూటికమిషనర్ ఉషా రాంగ్రాణి మాట్లాడుతూ హైలెవల్ ప్యాసింజర్లనే నిందితుడుటార్గెట్‌చేసాడని, ఎక్కువగా కనెక్టింగ్ ఫ్లైట్‌లలో వెళ్లేవారిని ఎంచుకునేవాడని తేలింది. హైదరాబాద్‌నుంచి ఢిల్లీవెళ్లి ఆతర్వాత అమెరికాకు వెళ్లేందుకు ఈమహిళ విమానంలో ఢిల్లీకి వచ్చింది. అలాగే అమెరికా నివాసి వర్జిందర్ జిత్‌సింగ్ ఢిల్లీమీదుగా అమృత్‌సర్‌నుంచి జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కువెళ్లారు. పెద్దవయసు మహిళాప్రయాణీకులను మాటలతోమచ్చిక చేసుకుని వారి పక్కసీట్లలోనే కూర్చునేవాడు. అనంతరం వారు ఆదమరిచి ఉన్న సమయంలో బ్యాగ్‌లనుంచి విలువైన వస్తువులను దొంగిలించుకుపోయేవాడు. బ్యాగ్‌లను సర్దే నెపంతో విమానంలో తలపై ఉన్న బాక్స్‌ల్లో బాగ్‌లు సర్దుతున్నట్లు నటించి నగలను దొంగిలించేవాడు. ఎయిర్‌లైన్స్‌నుంచి ఈ నిందితుడి ఫోన్ నెంబరు సాధించిన పోలీసులు బోగస్ నెంబరు ఇచ్చినట్లు తేలింది. మరొకరి పేరుతో ఈ సిమ్ ఉంది. ఢిల్లీలోని పహర్‌గంజ్ ప్రాంతంలో రికీ డీలక్స్ గెస్ట్‌హౌస్‌కూడా ఉంది. న్యూఢిల్లీరైల్వేస్టేషన్‌కు సమీపంలోనే ఈ గెస్టు హౌస్ ఉంది. మూడో అంతస్తులో ఈతడు ఉండేవాడు.

పోలీసుల దర్యాప్తులో మని ఎక్ఛేంజి బిజినెస్ నిర్వహించేవాడని, మొబైల్‌రిపైర్‌షాపు కూడా ఉందని తేలింది. ఢిల్లీ, చెన్నై, హైదరాబాద్; ఛండీఘర్, బెంగళూరు, ముంబయి, అమృత్‌సర్ ఎయిర్‌పోర్టులనుంచి వందలాది విమానాలు మారి ప్రయాణాలుచేసేవాడు. గెస్టుహౌస్‌పై దాడిచేసి భారీ మొత్తంలో బంగారం, వెండి ఆభరణాలను రికవరీచేసారు. అనేక సందర్భాల్లో శరద్‌జైన్ అనే జ్యూయెలరీ వ్యాపారికి ఆభరణాలు అమ్మేసినట్లు కూడా అంగీకరించాడు. అంతకుముందు రైళ్లలో దొంగతనాలుచేసేవాడు. పట్టుబడినపుడు మాత్రం సైలెంట్‌గా ఉండేవాడు. ఆ విధానం విఫలం అవుతుండటంతో ఇపుడు విమానాలపై ఫోకస్‌పెట్టి సంపన్న మహిళల నుంచే ఎక్కువ తస్కరించినట్లు తేలింది.

## ప్రధాని మోడీ ఆస్తులు రూ.3.02 కోట్లే!

### నామినేషన్ అఫిడవిట్‌లో వివరాలు వెల్లడించిన ప్రధాని

**న్యూఢిల్లీ, మే 14:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మొత్తం ఆస్తులు అన్నీ కలిపి మూడు కోట్లరూపాయలుగా ఉన్నాయి. ఆయనకంటూ సొంతభూమి, సొంత ఇల్లు, సొంతంగా కారు కూడా లేదు. ఈసమాచారం మొత్తం ఆయన ఎన్నికల అఫిడవిట్‌లోస్పష్టంగా పొందుపరిచారు. వారణాసిలో బిజెపిఅభ్యర్థిగా ఆయన మంగళవారం నామినేషన్ దాఖలుచేసారు. ఎన్నికల అఫిడవిట్‌లో మోడీ తన మొత్తం ఆస్తులు 3.02 కోట్లుగా చూపారు. ఫిక్సెడ్ డిపాజిట్ 2.86 కోట్లు ఎస్‌బిఐలో ఉన్నాయి. చేతిలో ఉన్న మొత్తం నగదు 52,920 రూపాయలుగాఉంది. గాంధీనగర్, వారణాసిల్లో ఉన్న రెండు బ్యాంకు ఖాతాల్లో 80, 304 రూపాయలు నగదు ఉన్నట్లు తేలింది. ప్రధానమంత్రికి ఎన్ఎస్ఎస్ పత్రాల రూపంలో 9.12 లక్షల రూపాయలు పెట్టుబడులుపెట్టారు. నాలుగు బంగారు ఉంగరాలు 2.68 లక్షల విలువైనవి ఉన్నాయి. ఆయన ఆదాయ వనరులు 2018-19లో 11.14 లక్షలనుంచి ప్రస్తుతం 23.56 లక్షలకు పెరిగింది. ఇక విద్యాపరంగా ప్రధాని తాను ఢిల్లీయూనివర్సిటీలో 1978లో డిగ్రీచేసానని తెలిపారు. గుజరాత్ వర్సిటీ నుంచి 1983లో ఎంఎ పూర్తిచేసినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు పెండింగ్‌లో లేవని అఫిడవిట్‌లో చూపించారు.



## స్వాతి మలివాల్‌పై దాడి నిజమే

### అంగీకరించిన ఆప్ నేత

**న్యూఢిల్లీ, మే 14 :** మద్యం కుంభకోణం కేసుతో సతమతమవుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ మరోసారి వివాదాల్లోకెక్కింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్‌కుమార్ తనపై దాడి చేశారని ఆప్ రాజ్యసభ ఎంపి, ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. దీనిపై తాజాగా పార్టీ సీనియర్ ఎంపి సంజయ్‌సింగ్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమెపై దాడి జరగడం నిజమేనన్నారు. స్వాతి చేసిన ఆరోపణలపై సంజయ్ అధికారికి ప్రకటన విడుదల చేశారు. కేజ్రీవాల్ నివాసంలోని డ్రాయింగ్ రూంలో స్వాతి సిఎం కోసం ఎదురుచూస్తుండగా బిభవ్‌కుమార్ అక్కడి వెళ్లాడు. ఆమెతో అమర్యాదగా ప్రవర్తించాడు. దాడి చేశాడు. ఇది తీవ్రంగా ఖండించాల్సిన ఘటన. దీన్ని సిఎం తీవ్రంగా పరిగణించారు. బిభవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటారు అని ఆప్ ఎంపి అందులో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నివాసం నుంచి ఉదయం తొమ్మిదిన్నర గంటలకు పోలీసులకు ఫోన్‌కాల్ వచ్చింది. కేజ్రీవాల్ సన్నిహితుడు బిభవ్‌కుమార్ తనపై దాడి చేశారని ఓ మహిళ ఫోన్‌లో చెప్పారు. అనంతరం కొద్దిసేపటికి ఎంపి స్వాతి మలివాల్ సివిల్ లైన్స్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. దాడి ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటే తప్పనిసరిగా వైద్య పరీక్ష నిర్వహించాలని ఆమెకు పోలీసులు వివరించారు. అయిదు నిమిషాల పాటు స్టేషన్‌లో ఉన్న స్వాతి తాను మళ్లీ వస్తానంటూ ఎటువంటి ఫిర్యాదు చేయకుండా వెళ్లిపోయారు అని నార్త్ డిసిపి ఎంకెమీనా విలేకరులకు తెలిపారు. ఈ ఘటనపై బిజెపి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేసింది.

## పతంజలి కేసులో మెడికల్ బోర్డు చీఫ్‌పై సుప్రీం ఆగ్రహం!



**న్యూఢిల్లీ, మే 14:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.ఆర్‌వీ అశోకన్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీం కోర్టు తప్పు పట్టింది. భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించటంలో తాము అందరికంటే ముందు ఉంటామని మంగళవారం విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. పతంజలి తప్పుదోవ పట్టించే ప్రకటన కేసులో..సుప్రీం కోర్టు విచారణ సందర్భంగా వ్యవహరిస్తున్న తీరుపై ఓ ఇంటర్వ్యూలో అశోకన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆయన వ్యాఖ్యలపై జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ అమానుల్లా బెంచ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎందుకంటే పతంజలి నకిలీ ప్రకటన కేసులో అశోకన్ పిటిషన్‌గా ఉన్నాయరని గుర్తుచేసింది. 'మీ (అశోకన్) నుంచి మరింత బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు ఆశిచాం. కోర్టు తీర్పుకు సంబంధించి ఇలాంటి వ్యాఖ్యలు చేయటం సరికాదు. ఇలా హఠాత్తుగా మారటానికి కారణం ఏంటి? అని సుప్రీం కోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ విషయంలో సుప్రీం కోర్టుకు అశోకన్ క్షమాపణలు తెలియజేశారు. 'మీరు చేసిన వ్యాఖ్యలపై మీ క్షమాపణలను ఒక వేళ కోర్టు అంగీకరిస్తే.. మిమ్మల్ని కించపరిచారని కోర్టు ఆశ్రయించారు. అలాంటప్పుడు మీకు ఎలాంటి పరీక్ష పెట్టాలి? అని కోర్టు నిలదీసింది. క్షమాపణల అఫడవిట్‌పై కోర్టు అసతృప్తి వ్యక్తం చేసింది. బహిరంగంగా ఎందుకు క్షమాపణలు చెప్పలేదని ప్రశ్నించింది.

'మీరు నిజంగా క్షమాపణుల చెప్పాలనుకుంటే మీ అఫిడవిట్‌ను ఎందుకు సరిదిద్దుకోలేదు? ఇంటర్వ్యూ అనంతరం మిమ్మల్ని మీరు ఏ విధంగా సరిదిద్దుకున్నారో చెప్పండ్షి అని ధర్మాసనం ప్రశ్నించింది. 'భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించటంలో మేము ముందుంటాము. కానీ స్వీయ నియంత్రణ ఉండాల్సిన సందర్భాలు ఉంటాయి. మీకు నియంత్రణ ఉన్నట్లు ఆ ఇంటర్వ్యూలో మాకు కనిపించలేద్షు అని జస్టిస్ హిమా కోహ్లి అన్నారు. 'న్యాయమూర్తులుగా మేము విమర్శలు ఎదుర్కొంటున్నాం. మేము స్పందించము. ఎందుకంటే మాకు వ్యక్తిగతంగా అహం ఉండదు. మేము ఉన్నతస్థాయిలో ఉన్నాం. మేమ చర్యలు తీసుకోవడానికి అర్హులం. చాలా అరుదుగా మాత్రమే చర్యలు తీసుకుంట్షా అని జస్టిస్ అమానుల్లా అన్నారు. 'మీరు ఇలాంటి వ్యాఖ్యలతో కోర్టు గురించి ఏమి చెప్పలేరు. ఇలాంటి వ్యాఖ్యలే మీ పైనే చేస్తే చేసేవార్షుఅని కోర్టు ప్రశ్నించింది.

అశోకన్ సమర్పించిన అఫడవిట్‌ను చాలా చిన్న, ఆలస్యంతో కూడినది కోర్టు పేర్కొంది. ఈ విషయంలో ఊరట కల్పించాలని అశోకన్ తరఫున న్యాయవాది కోరగా జస్టిస్ కోహ్లి స్పందిస్తూ.. మీరు ప్రతిదీ చెప్పడానికి లేదు. అశోకన్ ట్రాప్‌లో చిక్కుకున్నారని భావిస్తున్నారా? అని ప్రశ్నించింది.

ఈ కేసుపై విచారణను సుప్రీం కోర్టు జులై 9వ తేదీకి వాయిదా వేసింది. ఇక పతంజలి నకిలీ ప్రకటన కేసు విషయంలో బాబా రాందేవ్, బాలకృష్ణ ఇప్పటికే రెండుసార్లు క్షమాపణలు తెలిపినా కోర్టు తిరస్కరించిది.

## తీహార్ జైలును పేల్చేస్తామని బెదిరింపు!




**న్యూఢిల్లీ, మే 14:** ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు పెరిగాయి. ఇదే నెలలో నాలుగుసార్లు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. పాఠశాలలు, ఐజిఐ ఎయిర్‌పోర్టుకి సైతం బెదిరిస్తూ గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్స్ పంపారు. తాజాగా మంగళవారం నగరంలోని నాలుగు హాస్పిటల్స్‌కు బెదిరింపులు వచ్చాయి. సాయంత్రం తీహార్ జైలును పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు అధికారులకు మెయిల్ పంపారు. ఈ మేరకు జైలు అధికారులు ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించారు. బాంబు బెదిరింపుల నేపథ్యంలో ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్న ఫెసిలిటీల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇవాళ ఉదయం నాలుగు ఆసుపత్రులకు బాంబు బెదిరింపు ఈ మెయిల్స్ వచ్చాయని ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారులు తెలిపారు. జిటిబి హాస్పిటల్, దాదాదేవ్ హాస్పిటల్, హెడ్గేవార్ హాస్పిటల్, దీప్‌చంద్ర బంధు హాస్పిటల్‌కు బాంబు బెదిరింపులు వచ్చినట్లు ఫైర్‌సర్వీస్ అధికారులు తెలిపారు.

### సర్వత్రా ఆందోళనలు!

బెదిరింపుల నేపథ్యంలో అప్రమత్తమైన అగ్నిమాపక దళం, బాంబు డిటెక్షన్ టీమ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్థానిక పోలీసు బలగాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వస్తువులు ఏమీ గుర్తించలేదని హెడ్గేవార్ ఆసుపత్రి భద్రతా అధికారి వికె శర్మ చెప్పారు. ఢిల్లీలో పాఠశాలలు, ఆసుపత్రులు, విమానాశ్రయాలకు బెదిరింపులు రావడం ఇది నాలుగోసారి. మే 12న దాదాపు 20 ఆసుపత్రులకు బెదిరింపులు వచ్చాయి. అదే రోజు ఇందిరాగాంధీ విమానాశ్రయానికి సైతం బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. అయితే అవన్నీ తప్పని తేలింది. మే 1న ఢిల్లీలోని వంద పాఠశాలలు, నోయిడాలోని రెండు, లక్నోలోని పాఠశాలలకు సైతం బెదిరింపులు వచ్చాయి. అయితే ఈ వ్యహారంలో అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల వరుసగా వస్తున్న బాంబుబెదిరింపులతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## అవసరమైతే బైడెన్‌ను చంపాలనుకున్నా..

### వైట్‌హౌస్ దాడిలో నేరాన్ని అంగీకరించిన సాయివర్షిత్!

**వాషింగ్టన్, మే 14:** వైట్ హౌస్ పరిసరాల్లోకి ట్రక్కుతో దూసుకొచ్చి దాడి చేసిన కేసులో తెలుగు సంతతి కుర్రాడు సాయివర్షిత్ కుందుల నేరాన్ని అంగీకరించారు. తన లక్ష్యం కోసం అవసరమైతే బైడెన్‌ను చంపాలనుకున్నానని విచారణ చెప్పాడు. గతేడాది అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వద్ద ఓ యువకుడు ట్రక్కుతో దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నిందితుడైన భారత్ సంతతి కుర్రాడు 20 ఏళ్ల కుందుల సాయి వర్షిత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా అతడు కోర్టులో తన నేరాన్ని అంగీకరించారు. బైడెన్ ప్రభుత్వాన్ని దించి నాజీ సర్కారును తీసుకొచ్చేందుకు తాను కోర్టులో తన నేరాన్ని అంగీకరించాడు. బైడెన్ ప్రభుత్వాన్ని దించి .. నాజీ సర్కారును తీసుకొచ్చేందుకు తాను దాడికి పాల్పడ్డానని చెప్పినట్టు అటార్నీ తెలిపింది. దీంతో ఈ కేసులో అతడిని ఆగస్టు 23న శిక్ష ఖరారు చేయనున్నట్టు యూఎస్ డిస్ట్రిక్ కోర్టు వెల్లడించింది. 2023 మే 22న ఈ ఘటన చోటు చేసుకుంది. సాయివర్షిత్ అద్దె ట్రక్కుతో వైట్ హౌస్ వద్ద బీభత్సం సృష్టించారు. శ్వేత సౌధంలోకి వెళ్లి అధికారాన్ని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యమని నిందితుడు విచారణలో అంగీకరించారు. ఇందుకోసం అవసరమైతే అధ్యక్షుడు జో బైడెన్ ఇతరులను కూడా చంపాలని ముందుగానే ప్లాన్ చేసుకున్నట్లు చెప్పాడు.

ఉద్దేశపూరితంగా ప్రజా ప్రభుత్వానికి హాని చేసేందుకు ఈ ఘటనకు పాల్పడినట్లు విచారణలో రుజువైందని యూఎస్ అటర్నీ తెలిపింది. కోర్టు పత్రాల ప్రకారం.. మే 22 సాయత్రం మిస్సోరిలోని సెయింట్ లూయిస్ నుంచి సాయి వాషింగ్టన్ డీసీకిచేరుకున్నాడు. అక్కడ ఓ ట్రక్కును అద్దెకు తీసుకుని రాత్రి 9.35గంటల ప్రాంతంలో వైట్‌హౌస్ వద్దకు వెళ్లి సైడ్‌వాక్‌పై వాహనాన్ని నడిపారు. పాదచారులు భయాందోళనకు గురై పరుగులు పెట్టారు. అనంతరం శ్వేత సౌధం ఉత్తర భాగం వైపు భద్రత నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బారియర్స్‌ను ఢీకొట్టాడు. ఆ తర్వాత ట్రక్కును రివర్స్ చేసి మరోసారి ఢీకొట్టారు. వాహనం నుంచి కిందకు దిగి నాజీ జెండాను పట్టుకుని నినాదాలు చేశారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడి కోసం చాలాకాలం నుంచే ప్లాన్ చేసుకున్నట్లు సాయి వర్షిత్ విచారణలో తెలిపారు. గతేడాది ఏప్రిల్‌లో వర్జీనియాలోని ఓ ప్రవేటు సెక్యూరిటీ సంస్థను సంప్రదించి 25 మంది సాయుధ సిబ్బంది, సాయుధ కాన్వాయ్ కావాలని కోరారు. అది సాధ్యం కాకపోవడంతో ఇతర కంపెనీలను సంప్రదించాడు. ఓ పెద్ద కమర్షియల్ ట్రక్‌ను అద్దెకు తీసుకునేందుకు యత్నించాడు. అవి కుదరకపోవడంతో చివరకు సంస్థ నుంచి చిన్నపాటి ట్రక్కును రెంట్‌కు తీసుకుని దాడికి పాల్పడ్డాడు.

మిస్సోరిలోని ఛెస్ట్‌ఫీల్డ్‌కు చెందిన సాయి వర్షిత్ ది అమెరికాలోని శాశ్వత నివాసం పొందిన భారత సంతతికుటుంబం. 2022లో మార్క్వెట్ సీనియర్ హైస్కూలు నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ప్రోగ్రామింగ్, కోడింగ్ లాంగ్వేజీలపై పట్టున్న అతడు.. డేటా అనలిస్ట్‌గా కెరీర్‌ను ఎంచుకోవాలని చూస్తున్నట్లు అతడి లింక్డిన్ ప్రొఫైల్ ద్వారా తెలిసింది. కాగా.. నిందితుడిపై ఇంతకు ముందు ఎలాంటి క్రిమినల్ రికార్డ్ లేదని పోలీసులు గతంలో వెల్లడించారు.

# 'పోల్' పదనిసలు



మంగళవారం వారణాసిలో ప్రధాని మోడీ ర్యాలీలో పాల్గొన్న జెపి నడ్డా, అమిత్‌షా, యోగి ఆదిత్యనాథ్ చంద్రబాబు తదితరులు

## వారణాసిలో ప్రధానిమోడీ నామినేషన్

### ఆఖిరి విడతలో జరుగనున్న ఎన్నిక

**వారణాసి, మే 14:** ప్రధాని నరేంద్రమోడీ వారణాసి స్థానానికి తన నామినేషన్ పత్రాలను మంగళవారం దాఖలుచేసారు. వరుసగా మూడోసారి వారణాసి లోక్‌సభ స్థానంనుంచి పోటీచేస్తున్న ప్రధానికి ఈసారి మరింతగా రికార్డు మెజార్టీతో గెలుపొందేందుకు అనువుగా యూపి బిజెపి పావులు కదుపుతోంది. ప్రస్తుత ఎంపి బిజెపి అభ్యర్థిగా నరేంద్రమోడీ జిల్లామేజిస్ట్రేట్ కార్యాలయంలో తన నామినేషన్‌పత్రాలను అందచేసారు. ఏడోదశ ఎన్నికల్లో వారణాసి పోలింగ్‌జరుగుతుంది. శ్వేతవర్ణ కుర్తా,చురీదార్‌లతోపాటు బ్లూజాకెట్‌ధరించి ప్రధాని జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయానికి నామినేషన్ పత్రాలతో వచ్చారు. అంతకుముందు కాలభైరవాలయంలో ప్రధాని పూజలునిర్వహించారు. నామినేషన్‌కు ముందు ప్రధాని దశాశ్వమేధ్‌ఘాట్‌లో ప్రార్థనలుచేసారు. ఆ తర్వాత పెద్ద పడవలో నమోఘాట్‌కు చేరుకున్నారు. కాలభైరవ్ దేవాలయంలోపూజలునిర్వహించి భైరవునికి ఆరతి ఇచ్చారు. గంగా నది ఒడ్డున ప్రధాని గంగా ఆర్తికూడా నిర్వహించారు. గంగాసప్తమి కావడంతో మంచిరోజును పురస్కరించుకుని ప్రధాని పూజలుచేసారు. మొత్తం 25 మంది ఎన్డీయే నాయకులు నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరీ తదితరులు వచ్చారు. మహారాష్ట్రముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మాలు కూడా ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్డీయే మిత్రపక్షాలపరంగా టిడిపి చీఫ్ చంద్రబాబునాయుడు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, లోక్‌జనశక్తి నాయకుడు చిరాగ్‌పాశ్వాన్, ఎన్సీపీ చీఫ్ ప్రఫుల్‌పటేల్,హిందూస్థానీ అవామి మోర్చా చీఫ్ జితేన్‌రామ్ మాంఝి, ఎస్‌బిఎస్‌పి చీఫ్ ఓంప్రకాష్ రాజ్‌భర్; రాష్ట్రీయ లోక్‌మోర్చా ఉపేంద్ర కుష్వాహా, యుపి మంత్రి నిషాద్‌పార్టీ చీఫ్ సంజయ్ నిషాద్; కేంద్ర వాణిజ్యశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్, పసుపతికుమార్ పరాస్,భూపేంద్ర చౌదరి, ఆర్ఎల్‌డీ చీఫ్ జయంత్‌చౌదరి, తమిళ్ మానిల కాంగ్రెస్ జికె వాసన్, పిఎంకె చీఫ్ డా.అన్బుమణి రామ్‌దాస్‌లు జిల్లామేజిస్ట్రేట్ కార్యాలయానికి వచ్చారు. ముందురోజు ఐదు కిలోమీటర్లమేర భారీ రోడ్‌షోను నిర్వహించారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళలు ప్రధాని కాన్వాయ్ వెంట నడిచి వచ్చారు. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, బిజెపి రాష్ట్రచీఫ్ చౌదరి భూపేంద్రసింగ్ తదితరులు వాహనంపై మోడీ వెంట రాగా హర్‌హర్ మహాదేవ్,జైశ్రీరామ్ నినాదాలతో ర్యాలీ మొత్తం దద్దరిల్లింది. వారణాసి వీధులు మొత్తం కాషాయమయం అయిపోయాయి.

2014, 2019 ఎన్నికల్లో మోడీ రికార్డుస్థాయి మెజార్టీతో గెలిచారు. వారణాసి ఎంపి స్థానంలో రోహనియా, వారణాసి నార్త్, వారణాసి సౌత్, వారణాసి కంటోన్మెంట్; సేవాపురి స్థానాలున్నాయి. బిజెపికి, ప్రదానిమోడీకి మంచి పట్టున్న నియోజకవర్గంగా మారిపోయింది. ఈసారి కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా యుపి కాంగ్రెస్ చీఫ్ అజయ్‌రాయ్ పోటీచేస్తున్నారు. 2014,2019 ఎన్నికల్లోకూడా అజయ్‌రాయ్ పోటీచేసారు. రెండుపర్యాయాలు మూడోస్థానంలో నిలిచారు. ఈసారి కూడా ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. 2019 ఎన్నికల్లో మోడీ 6,74,664 ఓట్లతో గెలిచారు. 63.6శాతం ఓట్లు సాధించారు. 2014లో మోడీ గుజరాత్‌లోని వడోదర, యుపిలోని వారణాసి స్థానాల్లోపోటీచేసారు. వారణాసిని కొనసాగిస్తూ వడోదరకు రాజీనామాచేసారు.

## కాశీతో పెనవేసుకున్న బంధం: మోడీ భావోద్వేగం

**వారణాసి, మే 14:** నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన ప్రధానిమోడీ నియోజకవర్గంతో తనకున్న అనుబంధాన్ని సోషల్‌మీడియాలో పంచుకున్నారు. ఈ ప్రాంతంలో తనకు ముడిపడి ఉన్న జ్ఞాప కాలను గుర్తుచేసుకుంటూ ఒక విడియోను షేర్‌చేసారు. కాశీనగరంపై తనకున్న ప్రేమ, గంగానదితో ఏర్పడిన బంధం కాలక్రమంలో ధృఢమవుతూ వచ్చిందని ఈ విడియోలో మోడీ ఉద్వేగపూరితంగా చెప్పారు. ఈ ప్రాంతంలో నిర్వహించినరోడ్‌షోలు, ఆధ్యాత్మిక పర్యటనలు దానిలో మనకు కనిపిస్తాయి. 2014లో నేను కాశీకి వచ్చినపుడు గంగమ్మనది నన్ను ఈ నగరానికి ఆహ్వానించిందన్నట్లుగా అనిపించిందని, ఈపదేళ్లకాలం తర్వాత ఆ గంగమ్మ నన్ను దత్తత తీసుకుందని చెప్పగల నన్నారు. ఈసమయంలో కాశీతో నాబంధం దృఢంగా మారిందని, ఇపుడు ఈప్రాంతం నాది అని ఒక తల్లికుమారుడికి ఉన్న సాన్నిహిత్యంగా తాను ఫీలవుతున్నట్లు మోడీ చెప్పారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఆశీర్వాదం ఉండాలన్నారు. నామినేషన్‌కు ముందురోజే వారణాసి చేరుకున్న మోడీ యుపి సిఎం ఆదిత్యనాథ్‌తో కలిసి ఆరుకిలోమీటర్లమేర భారీ రోడ్‌షో నిర్వహించారు. తర్వాత కాశీవిశ్వనాధుడి ఆలయంలో పూజలుచేసారు. అనంతరం మంగళవారం తన నామినేషన్ దాఖలుచేసారు. జూన్ ఒకటవ తేదీ ఇక్కడ పోలింగ్ జరుగుతుంది.

## కాంగ్రెస్ లాంటి బలహీన సర్కార్లతో దేశానికి చేటు: ప్రధాని

**రాంచి, మే 14:** కాంగ్రెస్ వంటి బలహీన ప్రభుత్వాలు ఉంటే దేశం కూడా బలహీనపడుతుందని ప్రధాని నరేంద్రమోడీ హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోభాగంగా ప్రధానిమోడీ మంగళవారం కొడెర్మాలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ వంటి బలహీన ప్రభుత్వాలు దేశానికి ఎన్నడూ మేలుచేయవని అన్నారు. జార్ఖండ్ ప్రజలు ఇలాంటి బలహీన ప్రభుత్వాలను చూసారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో దేశంలో తీవ్రవాదంపెచ్చుమీరిందని ఆందోళన వ్యక్తంచేసారు. నక్సలిజం దేశానికిచేటుచేయడమే కాకుండా ఎందరోతల్లుల కలలను చిదిమేస్తుందని మోడీ అన్నారు. తప్పుడు పనులుచేయడంలో జార్ఖండ్ ముక్తిమోర్చా, కాంగ్రెస్, విపక్ష ఇండియా కూటమి ఆదర్శప్రాయంగా ఉంటాయని మండిపడ్డారు.

## ఆయనేమన్నా జ్యోతిష్కుడా..?: మోడీపై ప్రియాంక ధ్వజం



**రాయ్‌బరేలి,మే 14:** యుపిలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతుందని ప్రధాని నరేంద్రమోడీచేసిన వ్యాఖ్యలను ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తోసిపుచ్చారు. ప్రధాని ఏమైనా జ్యోతిష్కులా అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. తాము లోక్షభ ఎన్నికల్లో 400స్థానాలకుపైగా సాధించాలనే లక్ష్యంతో ముందుకువెళుతున్నామని, కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఏమాత్రం ఆదరణ లేదని, యుపిలో కాంగ్రెస్‌కనుమరుగవుతుందని ప్రధానిమోడీ చేసిన వ్యాఖ్యలపై ప్రియాంక తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపార్టీ ఏంచేసిందనేది ప్రజలు అర్థంచేసుకోవాలని అన్నారు. ముందు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తామేం చేశామో కాషాయ పాలకులు తెలుసుకోవాలని హితవు పలికారు. ఆపై కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఏంచేస్తున్నాయనేది అర్థంచేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ కంచుకోటలు రాయ్‌బరేలి, అమేథిలనుంచి పోటీచేస్తున్న రాహుల్‌గాంధీ కిశోరిలాల్‌శర్మ ఘనవిజయం సాధిస్తారని అన్నారు. ఈరెండుస్థానాల్లో బిజెపి అభ్యర్థులు దినేశ్‌ప్రతాప్‌సింగ్, కేంద్రమంత్రి స్మృతి ఇరానిలకు భంగపాటు తపప్పదని అన్నారు.

## బాలివుడ్‌తరహాలోనే రాజకీయాల్లోను రాణిస్తా:కంగనా

**మండి,(హిమాచల్),మే 14:** బాలివుడ్‌లో రాణించిన తాను రాజకీయాల్లోకూడా రాణించగలనని మండి బిజెపి అభ్యర్థి కంగనా రనౌత్ పేర్కొన్నారు. మంగళ వారం ఆమె మండినియోజకవర్గానికిగాను బిజెపి అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలుచేసారు. ఈసందర్భంగా కంగనా వెంట ఆమె తల్లి, సోదరి కూడా ఉన్నారు. మండి ప్రజల ప్రేమానురాగాలే తనను ఇక్కడకి రప్పించాయన్నారు. సినిమాల్లో తరహాలోనే రాజకీయాల్లోకూడా తనదైనముద్రవేస్తానని రనౌత్ చెప్పారు. దేశంలో అన్ని రంగాల్లో మహిళలు సత్తాచాటుతున్నారని, మండి మహిళలు సైన్యం, విద్య రాజకీయాల్లో రాణిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక వైఖరితో ముందుకెళ్లడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇక కంగనాకు మద్దతుగా ప్రజలు తరలివస్తున్నారని, ఇక్కడ తమ విజయం ఖాయమని నటి తల్లి ఆశారనౌత్‌పేర్కొన్నారు.

15-5p-6exHMNWJQE.qxd:15-5p-6exHMNWJQE.qxd 01/01/01 7:18 AM Page 1



# ఇవిఎంలలో అభ్యర్థుల భవితవ్యం

## - పోలింగ్ ముగిసినప్పటి నుండి అభ్యర్థులు, పార్టీల నేతల్లో స్తబ్ధత



జగ్గయ్యపేట నుండి ఇవిఎంలను స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలిస్తున్న ఎన్నికల నిర్వహణ సిబ్బంది

**జగ్గయ్యపేట, మే 14, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మున్నెన్నడూ లేని విధంగా అంకితభావంతో గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా 'జగ్గయ్యపేట' నియోజకవర్గ పరిధిలో మొత్తం 222 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ గతంలో జరిగిన సంఘటనలతో పోలిస్తే సజావుగానే సాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు ఆదేశాలతో మంగళవారం ఆర్‌ఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఇవిఎంలను నిమ్రా కళాశాల ప్రాంగణంలోని స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించారు. కాగా జగ్గయ్యపేట పట్టణంలోని చెరువు బజార్‌లో మాత్రమే రెండు ప్రధానపార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అధికారపార్టీ మున్సిపల్ కౌన్సిలర్ భర్త తన్నీరు నాగేంద్రం తనపై దాడి చేశారని ఆరోపిస్తూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును పరిగణలోకి తీసుకుని పోలీసులు కేసు నమోదుచేశారు. అయితే కూటమి టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ చిన్న సోదరుడు శ్రీరాం ధనుంజయ ప్రోత్సహించటం వల్లనే దాడి జరిగిందన్న ఫిర్యాదుతో నిందితుల పేర్లలో ధనుంజయ పేరు కూడా పోలీసులు చేర్చారు. జగ్గయ్యపేట ఎన్నికల నిర్వహణ అధికారి జి వెంకటేశ్వర్లు 89.88 శాతం పోలింగ్ జరిగినట్లు ప్రకటించారు. ఒకపక్క నవరత్నాలు, మరోపక్క సూపర్ సిక్స్ పథకాలు, ఇంకో పక్క కరెన్సీ ప్రభావాల మధ్య హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందనేది సహజమైన అంతుచిక్కని బేతాళ ప్రశ్నగానే మిగిలిపోయింది. అయితే ప్రభుత్వ వ్యతిరేకతను ఏవిధంగా ఎదుర్కొన్నారనే దానిపైనే అధికారపార్టీ భవితవ్యం ముడిపడి ఉ న్న ట ్ల చెప్పుకుంటున్నారు. కోట్లాది రూపాయలు నేరుగా లిక్విడ్ క్యాష్‌గా పంపిణీ కావటం విశేషం. ఇందులోకూడా వైఎస్ఆర్‌సిపి అగ్రస్థానంలో ఉన్నట్లు వినికిడి. గతంలో గ్రామ సీమల్లో ఓటుకు రూ.500ల నుండి రూ.1 వెయ్యి వరకు నజరానాగా పంచేవారు. ఇప్పుడు ఒకపార్టీ రూ.2 వేలు, మరోక పార్టీ రూ.1,500ల వంతున పంపిణీచేసినట్లు గ్రామీణుల ద్వారా తెలిసింది. ఈదఫా పట్టణంలో రూ.3 వేల నుండి రూ.5 వేల వరకు, స్లమ్ ప్రాంతాల్లో (మురికివాడల్లో)ని కుటుంబాలకు ఫ్యామ్లీ ప్యాక్ కింద మరోక ఫైనల్ ప్యాకేజీ కూడా పటిష్టంగా పోటాపోటీగా పంచినట్లు సమాచారం. పరిశీలకుల అంచనా ప్రకారం రూ.45 కోట్ల నుండి రూ.55 కోట్ల వరకు ప్రధాన పార్టీల అభ్యర్థులకు వ్యయం అయినట్లు ద్వితీయ శ్రేణి నేతలు, నోట్ల పంపిణీ బాధ్యతలు స్వీకరించిన వారి వ్యాఖ్యల ద్వారా తెలుస్తోంది. అయితే పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం ఉత్కంఠభరితంగా ఎదురు చూసినట్లు అభ్యర్థులు, వారి అనుయాయులు నిరీక్షిస్తున్నారు. సహజంగా పోలింగ్ పూర్తయిన తర్వాత లేదా మరుసటి రోజు పోలింగ్ సరళిపై అభ్యర్థులు, ఆయా పార్టీల నేతలు విలేకరుల సమావేశాలు పెట్టి తమ అభిప్రాయాలను వెల్లడించేవారు. ఈదఫా రెండు పార్టీల వారు మౌనం వహించారు. మండుటెండల్లో తిరిగి తిరిగి, ముకుళిత హస్తాలతో ఓట్లు అభ్యర్థిస్తూ, విశ్రాంతి లేకుండా శ్రమించిన అభ్యర్థులు వారి అనుయాయులు పోలింగ్ ముగిసిన అనంతరం సుషుప్తావస్థలోకి వెళ్ళిపోయారు. పట్టణం గ్రామాల వారీ పోల్ అయిన ఓట్లు, గతం కంటే భిన్నంగా ఓట్లు ఎలా సాధించాం, ఎంత తేడాతో విజయం సాధిస్తాం అనే విషయాలపై తర్జనభర్జన పడుతూ గెలుపు ఆశలతో సేదతీరుతున్నారు. ప్రభుత్వంపైవున్న ప్రజావ్యతిరేకత గాఢతను తగ్గించాం కాబట్టి, ఏవిషయంలో కూడా రాజీపడలేదు కాబట్టి విజయం మనదే అవుతుందన్న ధీమా అధికార పార్టీ వారి నుండి వ్యక్తమవుతోంది. కూటమిలో తెలుగు తమ్ముళ్ళు, జనసేనకులు బాగా కష్టపడగా బిజెపి నేతలను మాత్రం కూటమి అభ్యర్థి పరిమితంగానే ప్రచారంలో వినియోగించుకున్నట్లు తెలుస్తుంది. కాగా 2024 సాధారణ ఎన్నికల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవటం అభినందనీయమని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు అన్నారు. ఓటర్లలో వచ్చిన చైతన్యం ముదావహమని ఆయన హర్షం వ్యక్తంచేశారు.

# ఐటిఐలలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు: డైరెక్టర్ డాక్టర్ బి.నవ్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే14:** వచ్చే విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐలలో వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి, శిక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి.నవ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హతగల విద్యార్థులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం పోర్టల్ ఐటిఐడాట్ ఏపీడాట్‌గవ్‌డాట్‌ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ఆఖరు తేదీ జూన్ 10వ తేదీలోగా నిర్థారిం చామన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తి చేసే క్రమంలో ఎటువంటి తప్పులు లేకుండా సరిచూసుకుని ఆన్‌లైన్ ద్వారా పంపించాలన్నారు. ఇతర వివరాల కోసం దగ్గరలోని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని ప్రభుత్వ ఉపాధి, శిక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి.నవ్య తెలిపారు.



# ఎపిఆర్‌జెసి ఫలితాల్లో తిరుమల విద్యార్థుల హవా

## - ఎంపిసిలో స్టేట్ మొదటి, రెండవ ర్యాంకులు - బైపిసిలో స్టేట్ రెండవ ర్యాంక్ - తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఏపీఆర్‌జెసి ఎంట్రన్స్ పరీక్షా ఫలితాల్లో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని కాతేరు తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎంపిసి విభాగంలో మొదటి, రెండవ ర్యాంకులు మరియు బైపిసి విభాగంలో రెండవ ర్యాంకులతో పాటు టాప్‌టెన్‌లో 8 ర్యాంకులను సాధించి అత్యుత్తమ ఫలితాలను అందించారని తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిసి విభాగంలో జే.యశ్వంత్ సాయి స్టేట్ మొదటి ర్యాంకును, బి.ప్రభవ్ తేజ స్టేట్ రెండో ర్యాంకును, బైపిసి విభాగంలో ఎం.మారుతి సత్య శ్రీకర్ స్టేట్ రెండో ర్యాంకును, పివిఎన్ సూర్య ధావన్ ఐదవ ర్యాంకును, బిఎస్ఎస్ భవ్య స్టేట్ ఆరవ ర్యాంకును, ఎంకెఎస్ సాకేత్ స్టేట్ ఆరవ ర్యాంకును, డి.శ్రీవేద్ స్టేట్ ఏడవ ర్యాంకును, సిహెచ్ త్రివేణి స్టేట్ పదో ర్యాంకును కైవసం చేసుకున్నారని తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో ఎంపిసి మరియు బైపిసి విభాగాల్లో 1, 2, 2, 3, 4, 5, 6, 6, 7, 7, 8, 9, 10 పదిలోపు 13 మంది, 50లోపు 44 మంది, 100లోపు 72 మంది ర్యాంకులు సాధించారని ఆయన తెలిపారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ సరోజినీ దేవి, అకాడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# రాష్ట్రంలో భారీగా పోలింగ్ శాతం నమోదు

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ అనుహ్యంగా జరిగింది. నిన్న 13వ తేది పోలింగ్ ఆరుగంటలకే ముగిసినా క్యూలైన్స్‌లో ఉన్నవారికి ఓటింగ్‌కు అనుమతినివ్వడంతో తేది మారిదాకే పోలింగ్ జరిగింది. 14వ తేది ఉదయం 2గంటల వరకు పోలింగ్ సాగింది. ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి 81.30శాతం పోలింగ్ జరిగింది. ఇంకా లెక్కలు వేస్తున్నందున ఇది పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 82శాతం దాటే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు తెలుపుతున్నారు. ఆయా జిల్లా పోలింగ్‌శాతాన్ని జిల్లాల వారిగా అప్డేట్ ఎన్నికల అధికారులు వెల్లడివస్తున్నారు. ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న నివేదికలను అనుసరించి పోలింగ్ శాతం పెరుగుతూ వస్తుంది. ఈ రాత్రి 7గంటల ప్రాంతంలో ప్రాథమికంగా అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి పోలింగ్ శాతం జిల్లా వారిగా ఇలా ఉంది కోనసీమ అంబేద్కర్ జిలా 83.19శాతం తూర్పుగోదావరి జిల్లా 79.31 శాతం పశ్చిమగోదావరి జిల్లా 81.12శాతం ఏలూరు జిల్లా 83.04శాతం కాకినాడ జిల్లా 76.7శాతం విజయనగరం జిల్లా 80.33శాతం పార్వతీపురం మన్యం జిల్లా 75.24శాతం విశాఖజిల్లా 72.13శాతం శ్రీకాకుళం జిల్లా 74.99శాతం చిత్తూరు జిల్లా 84.87శాతం తిరుపతి జిల్లా 76.73 శాతం కృష్ణాజిల్లా 82.20శాతం ఎన్టీఆర్ జిల్లా 78.76 శాతం గుంటూరు జిల్లా 75,74శాతం అనంతపురం జిల్లా 74.01శాతం వరకు పల్నాడుజిల్లా 72.5శాతానికి పైగా అన్నమయ్య జిల్లా 72శాతానికిపైగా అనకాపల్లిలో జిల్లాలో 75.97శాతం కర్నూలు జిల్లాలో 80శాతం వరకు కడప జిల్లాలో 82.4శాతం వరకు అరకు పార్లమెంటు పరిధిలో 72శాతం వరకు నెల్లూరు జిల్లాలో 78.5శాతం వరకు ఒంగోలు జిల్లాలో 76.5శాతం వరకు పోలింగ్ నమోదైంది. గతంలో పోల్చుకుంటే ఈ పర్యాయం ఎన్నికల్లో రాష్ట్రంలో పోలింగ్ శాతం 5శాతం వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. కొన్ని జిల్లాలనుంచి ఇంకా ఫైనల్‌గా నివేదికలు పోలింగ్‌శాతాన్ని అనుసరించి రావాల్సివుందని. ఈ రాత్రికే వీటి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# మరో పర్యాయం సిఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారు : సజ్జల



**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో పర్యాయం సీఎంగా జగన్ జూన్ 4 తరువాత ప్రమాణస్వీకారం చేయనున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి దీమా వ్యక్తం చేసారు. మేము ప్రజలను నమ్ముకున్నాం, గెలుస్తున్నామన్నారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇప్పటికి దింపుడు కల్లెం ఆశలతో వ్యవహరిస్తోందన్నారు. ఎన్ని సీట్లయితే నిర్దేశిత లక్ష్యంగా పెట్టుకున్నామో ఆ దిశలో విజయాలు సాధిస్తామన్నారు. మహిళలు, వృద్ధులు అధికంగా పాల్గొన్న ఈ ఎన్నికల పోలింగ్‌లో తమ పార్టీ విజయం ఖాయమన్నారు. ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రభుత్వం ఎంతో శ్రద్ధపెట్టిందన్నారు. అనేక చోట్లు టీడీపీ కార్యకర్తలు తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారన్నారు. ప్రజలు ఓటింగ్‌పై ముందుగానే నిర్ణయించుకున్నారన్నారు. దాదాపు మంగళవారం వేకువ జాము వరకు క్యూలైన్లల్లో నిలబడి ఓట్లు వేసారన్నారు. జగన్ వదులుకునే దిశలో ప్రజలు లేరన్నారు. అందుకే కసితో ఓట్లు వేసారన్నారు. గతంలో ఈ ట్రెండ్ ఎప్పుడు లేదని తెలిపారు. సీఎం జగన్ పేదల కోసం చేసిన కృషి ఫలితంగానే వారు ఉప్పెనలా ఓటు వేసేందుకు ముందుకు వచ్చారన్నారు. సీఎం జగన్ ఈ ఎన్నికల్లో ఒక్కటే విజ్ఞప్తి చేసారు. తనపై విశ్వసనీయత ఉంటే. మీకు మంచి చేసానని అనుకుంటేనే ఓటు వేయమని అడిగారన్నారు. తనకు ప్రజలే ప్రచారకర్తలను, లబ్దిదారులే స్టార్ క్యాంపెనయిర్‌లను సృష్టం చేసారన్నారు. అందుకే జనం తమ ప్రియతమ నాయకుడిని గెలిపించుకోవడానికి పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారని తెలిపారు. టీడీపీ ఓటమి భయంతో సంది ప్రేలాపనలు చేస్తుందన్నారు. తమ ఎన్నికల ప్రణాళికను జనం విశ్వసించారన్నారు. నవరత్నాలు ప్లస్‌కు మంచి ఆదరణ ఉందన్నారు. చంద్రబాబు ఎన్నికల ప్రణాళిక ప్రజలను చేరలేదన్నారు.

# ఓటేసి,తిరిగి ఇళ్లకు బయలు దేరిన తెలంగాణ సెటిలర్స్

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** సొంత ఊరిలో ఓట్లేసెందుకు ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణా సెటిలర్స్‌గా ఉంటూ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన వారు నిన్న పనిపూర్తికావడంతో తిరుగుముఖం పట్టారు. సొంత కార్లు, బస్సులు..ఏ వాహనం దొరికితే అది పట్టుకొని హైదారాబాద్‌కు బయల్దేరారు. హైదరాబాద్ వైపు వచ్చే రహదారుల్లో మంగళవారం వేకువ జాము ఏపీలో జాతీయ రహదారులు, కీలకంగా 65వ జాతీయ రహదారిపై వాహనాలు ఇరుకుఇరుకుగా ముందుకు సాగాయి. వాస్తవానికి పోలింగ్ పూర్త కావడంతో నిన్న 5 గంటల సాయంత్రం నుంచే జాతీయ రహదారులపై రద్దీపెరిగింది. రాత్రంతా ఇదే పరిస్దితి కొనసాగింది. నేటి మధ్యాహ్నం కుడా జాతీయరహదారిపై వాహనాల రద్దీ కొనసాగుతుంది. ఎన్టీఆర్ జిల్లా కీసర, చిల్లకల్లు టోల్‌ప్లాజాల వద్ద సాధారణంగా 24 గంటల వ్యవధిలో 20 వేలకు పైగా వాహనాలు హైదరాబాద్ వైపు వెళ్తుంటాయి.

అయితే నిన్నటి సాయంత్రం 6:30 గంటలకు వీటి సంఖ్య 35 వేలకు పైగా చేరింది. నేడు ఆ సంఖ్య మరింతగా పెరిగింది. నిజానికి ఫాస్ట్‌ట్యాగ్ ఉంటే వాహనాలు పెద్దగా జాప్యంలేకుండా టోల్‌ప్లాజాల నుంచి ముందుకు సాగుతాయి. అయితే ట్యాగ్ రికార్డయ్యే కొద్ది నిమిషాల వ్యవధిలోనే రద్దీ ఎరుగుతోంది.

# నడి రోడ్డుపై హత్యాయత్నం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 14, ప్రభాతవార్త :** అమలాపురం పట్టణంలోని మోబరీ పేట వద్ద మంగా బాలయోగిపై కోం డ్రు కోటేశ్వరరావు కత్తితో హత్యాయత్నంకి పాల్పడ్డాడు. పట్టణంలో ఈ ఘటన జరిగింది. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నడిరోడ్డుపై జరుగుతున్న ఈ సంఘటనలో స్పందించిన స్థానికులు అడ్డుకోవడంతో మంగం బాలయోగి, ఆయన మనవరాలు చొప్పెల గుణశ్రీ స్వల్ప గాయాలతో బయటపడింది. హత్యాయత్నానికి పాల్పడిన కోండ్రు కోటేశ్వరరావుకు స్థానికులు దేహశుద్ది చేశారు. కొంతకాలంగా సమనస గ్రామానికి చెందిన కోండ్రు వెంకటేశ్వరరావు, మంగా బాలయోగి కుటుంబాల మధ్య సరిహద్దు వివాదం నడుస్తోంది. గతంలో కోండ్రు వెంకటేశ్వరరావు భార్యను అమలాపురం కాటన్ పార్కు రోడ్డులో హత్య చేసినట్లు మంగా బాలయోగిపై పోలీసు కేసు నమోదైంది. ఈ పాత కక్ష్యలు నేపథ్యంలోనే ఇప్పుడు ఈ దాడికి దారితీసింది. క్షతగాత్రులను అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు విచారణ చేపట్టారు. మెయిన్‌రోడ్డు మీద రెండు వర్గాల వారు కత్తులతో దాడి చేసుకున్నారనే సమాచారం తెలుసుకున్న అమలాపురం డిఎస్పి ఎం.మహేశ్వరరావు, అమలాపురం టౌన్ సబ్ - ఇన్‌స్పెక్టర్ కిషోర్, సిబ్బంది హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలతో ఉన్న వారిని స్వయంగా తమ పోలీసు వాహనంలో ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించారు. ఈ సంఘటనపై మానవత్వం చాటుకున్న అమలాపురం డిఎస్పి మహేశ్వరరావు, పోలీసు సిబ్బందిని ప్రజలు అభినందించారు. కాగా విషయం మీద అమలాపురం టౌన్ పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ స్థానాన్ని తిరిగి దక్కించుకునేందుకు బిఆర్ఎస్ వ్యూహం

## నేడు తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో అధినేత కెసిఆర్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే14:** నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై బిఆర్ఎస్ దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా బుధవారం తెలంగాణ భవన్‌లో నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు హాజరై దిశా నిర్దేశం చేయనున్నారు. తమకు సిట్టింగ్ స్థానంగా ఉన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని తిరిగి దక్కించుకునే యోచనలో బిఆర్ఎస్ ఉంది. ఈ క్రమంలోనే కెసిఆర్ వ్యూహ రచనకు సిద్ధమయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నికైన పల్ల రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో ఆయన ఎమ్మెల్సీకి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. కాగా, ఈ నియోజకవర్గంలో 4,61,806 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఇండిపెండెంట్‌గా అశోక్(అశోక్ సర్) అనే వ్యక్తి పోటీ చేస్తున్నారు. ఆయన విడుదల చేసిన కరపత్రాలు చర్చనీయాంశంగా మారాయి. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఇప్పటికే వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. గతంలో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. ప్రైవేటు టీచర్లు, టీచర్ల సంఘాలు, యువజన సంఘాలతో అభ్యర్థులు చర్చలు చేస్తూ తమకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారు. బిజెపి నుంచి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి క్రితంసారి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఆయనకే బిజెపి అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. బిఆర్ఎస్ తరఫున రాకేశ్‌రెడ్డి మొదటిసారి పోటీ చేస్తున్నారు. మొత్తగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ స్థానంలో స్వతంత్ర అభ్యర్థులతో కలిపి మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. జూన్ 5న ఎన్నికల కౌంటింగ్ ఉంటుంది. అదే రోజున ఫలితాల వెల్లడి అవుతాయి.

# భిన్న సామాజిక వర్గాలనుంచి మోడీకి నలుగురు ప్రతిపాదకులు



**వారణాసి, మే 14:** సార్వత్రిక ఎన్నికల్లో వారణాసి బిజెపి అభ్యర్థిగా ప్రధానినరేంద్రమోడీ మంగళవారం గంగా సప్తమి పుష్యనక్షత్రం కలగలిసిన శుభముహూర్తంలో తన అఫిడవిట్‌పత్రాలు సమర్పించారు. అయితే నామినేషన్‌ప్రక్రియలో మోడీపేరును నలుగురు సామాన్యులు ప్రతిపాదించారు. ఇందుకోసం భిన్న సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులనుప్రధాని ఎంచుకున్నారు. బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన పండిత్ గణేశ్వర్‌శాస్త్రి ప్రముఖ జ్యోతిష్కుడు. అయోధ్యలో కొత్తగా నిర్మించిన భవ్యమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టకు ముహూర్తాన్ని నిర్ణయించింది ఆయనే. ఇక రెండో వ్యక్తి వారణాసి పరిధిలోని సేవాపూరి ప్రాంతానికిచెందిన బైజ్‌నాథ్‌పటేల్. ఒబిసి వర్గానికి చెందిన పటేల్‌ఆర్ఎస్ఎస్ కార్యకర్త. సుదీర్ఘకాలంగా జన్‌సంఘ్, బిజెపిలతో కలిసి పనిచేస్తున్నారు. కుర్మీపటేల్ వర్గానికి చెందిన సేవాపురి రోహానియాలో గట్టిపట్టు ఉంది. లాల్‌చంద్ కుశ్వాహ్ మూడో వ్యక్తిగా బలపరిచారు. ఆయన కూడా ఒబిసి వర్గానికి చెందిన వ్యక్తే. కంటోన్మెంట్ పరిధి లోని సిగ్రా ప్రాంతానికి చెందిన 65 ఏళ్ల కుశ్వాహ్ సుదీర్ఘకాలంగా బిజెపిలో ఉన్నారు. స్థానికంగా టెక్స్‌టైల్ దుకాణం నడుపుతున్నారు. ఇకనాలుగో వ్యక్తి దళిత సామాజిక వర్గానికి చెందిన సంజయ్ సోంకర్. వాణాసి జిల్లా బిజెపి అధ్యక్షుడుగా ఉన్నారు. ఎస్సీ కమ్యూనిటీలో ఆయనకు మంచి పేరు ఉంది. ఎన్నికల్లో పోటీచేసే వ్యక్తినికొందరు ప్రతిపాదించాల్సి ఉంటుంది. వారు తప్పనిసరిగా అభ్యర్థి పోటీచేస్తున్న అసెంబ్లీ లేదా పార్లమెంటునియోజకవర్గ పరిధిలో నమోదిత ఓటరు అయి ఉండాలి.

నామినేషన్ పత్రాల్లో అభ్యర్థి సంతకంతోపాటుప్రతిపాదకులు కూడా సంతకం చేయాలి. ప్రజాప్రాతినిధ్య చట్టంప్రకారం గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలనుంచి పోటీచేసే అభ్యర్థులకు ఒక ప్రతిపాదకుడు ఉండాలి. అదే గుర్తింపులేని పార్టీలు లేదా స్వతంత్రులైతే పదిమందిప్రతి పాదించాలి. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చు.

# నిందితుల జాబితాలో ఆప్‌ను చేరుస్తామన్న ఇడి

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి నింది తుల జాబితాలో ఆప్ పార్టీని చేరుస్తామని ఈడీ అధికారులు మంగళవారం నాడు ఢిల్లీ హైకోర్టుకు తెలిపారు. ఇదే జరిగితే దేశ చరిత్రలో ఒక కేసులో ఒక ప్రధాన పార్టీ నిందితుల జాబితాలో చేరడం మొదటిసారి అవుతుంది. ఆప్ నేత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా ఈడీ అధికారులు తమ న్యాయ వాదులతో కలిసి ఢిల్లీ హైకోర్టుకు పలు విషయాలను వెల్లడించారు. లిక్కర్ స్కాంలో అరెస్టయి ఏడాదిన్నరగా తీహాడ్ జైల్లో వున్న సిసోడియా దాఖ లు చేసిన బెయిల్ పిటిషన్‌పై మంగళవారం ఢిల్లీ హైకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా సిసోడియా తర పున డిఫెన్స్ న్యాయవాది వాదిస్తూ తన క్లయిం ట్‌ను ఏడాదిన్నరగా అన్యాయంగా జైల్లో నిర్బంధించారని వాపోయారు. ఈ కేసుతో సిసోడియాకు ఎలాంటి సంబంధం లేకున్నా ఆయనను అన్యాయంగా అరెస్టు చేయ డంతో పాటు సుధీర్ఘ కాలంగా జైల్లో వుంచారని, ఆయనకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని డిఫెన్స్ న్యాయ వాది కోరారు. దీనికి ఈడీ తరపు న్యాయవాదులు బదులిస్తూ లిక్కర్ స్కాంలో సిసోడియా కీలక నిందితుడని, ఆయనకు బెయిల్ ఇవ్వడం సరైందికాదని వారు వాదించారు. ఈ కేసుకు సంబంధించి త్వరలో అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖు చేస్తామని, ఇందులో ఆప్ పేరును చేరుస్తామని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. మద్యం కుంభకోణంలో ప్రధాన లబ్దిదారు ఆప్ పార్టీ అని గతంలోనే ఈడీ పేర్కొనడం తెలిసిందే. దీనిపై సుప్రీం కోర్టు స్పందించి అలాంటపుడు నిందితుల జాబితాలో ఆప్‌ను ఎందుకు చేర్చలేదని గత అక్టోబర్ నెలలో ప్ర శ్నించడం విదితమే. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అప్పట్లో ఈడీ అధికారులు వెల్లడించగా దీని అనుసారం తాజాగా లిక్కర్ స్కాంలో ఆప్‌ను నిందితుల జాబితాలో చేర్చేందుకు భారీ కసరత్తులు మొదలు పెట్టింది. ఈ స్కాంలో వివిధ వ్యక్తుల నుంచి అందిన వంద కోట్ల రూపాయల ముడుపులను ఆప్ 2022 గోవా అ సెంబ్లీ ఎన్నికల ప్రచారానికి విని యోగించినట్లు ఈడీ ఆరోపించగా ఇప్పుడు ఇందుకు సంబంధించిన సాక్ష్యాలను, ఆధారాలను సేకరించి వీటిని ఢిల్లీ హైకోర్టుకు సమర్పిం చేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే సిసోడియా బెయిల్‌ను ఈడీ తీవ్రంగా వ్యతిరేక ిస్తోంది. గోవా ఎన్నికల ప్రచారంలో వెళ్లిన 100 కోట్ల రూపాయల నిధుల విష యంలో సిసోడియా సిసోడియా కీలక పాత్ర వహించినట్లు ఈడీ ఆరోపిస్తూ ఈ క్రమంలోనే ఆయనకు బెయిల్ ఇవ్వరాదని కోరుతోంది.

# ప్రభుత్వ కంపెనీలన్నింటినీ ప్రైవేటీకరిస్తాం:పాక్ ప్రధాని షెహబాజ్

**న్యూఢిల్లీ, మే 14:** దేశంలోని వ్యూహాత్మక కంపెనీలు మినహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తామని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక సమస్యల నుంచి బయటపడేయటానికి ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలపై సమావేశం నిర్వహించిన అనంతరం ఈ ప్రకటన చేశారు. ఐఎంఎఫ్‌తో దీర్ఘకాలం సాయంపై చర్చించిన అనంతరం ప్రైవేటీకరణ దిశగా ప్రధాని నిర్ణయం వెలువడటం గమనార్హం. ఇప్పటి వరకు తీవ్ర నష్టాల్లో ఉన్న సంస్థలు మాత్రమే పాక్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. ఇక ఐఎంఎఫ్ సుదీర్ఘ కాలంగా ఆ దేశాన్ని ప్రైవేటీకరణ దిశగా నిర్ణయం తీసుకోవాలని ఒత్తిడి చేస్తోంది.

ఈ నేపథ్యంలో ప్రధాని కార్యాలయం నుంచి కీలక ప్రకటన వెలువడింది. లాభాల్లో ఉన్నా నష్టాల్లో ఉన్నా సరే ప్రభుత్వ రంగ కంపెనీలు మొత్తాన్ని ప్రైవేటీక రిస్తాం అని దానిలో పేర్కొన్నారు.

# హోర్డింగ్ కూలిన ఘటనలో 14కు చేరిన మృతులు

**ముంబయి, మే 14:** బలమైన ఈదురు గా లులు ధాటికి ముంబ యిలోని భారీ హోర్డింగ్ ఒకటి కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 14 మంది మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరగొచ్చని అధికారులు ఆందోళన చెందుతున్నారు. మరో 74 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలుంటాయని ముంబయి పోలీస్ కమిషనర్ వివేక్ ఫన్సాల్కర్ తెలిపారు. ఇప్పటికే 'ఇగో మీడియా ప్రైవేట్ లిమిటెడ్జ్' యాడ్ ఎజెన్సీ యజమాని భవిశ్ భిండేపై కేసు నమోదు చేసినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. కూలిన హోర్డింగ్ కింద నుజ్జునుజ్జన కార్లలో ఇంకా కొంతమంది చిక్కుకొని ఉండొచ్చని అనుమానిస్తున్నారు. బలమైన ఈదురు గాలుల ధాటికి ఘట్‌కోపర్‌లోని సమతా నగర్‌లో 100 అడుగుల ఎత్తైన ఇనుప హోర్డింగ్‌కు అనుమ తులు లేవని పోలీసులు గుర్తించడం గమనార్హం. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

15-5P7exHMNWJQE.qxd:15-5P7exHMNWJQE.qxd 01/01/01 7:23 AM Page 1



## నిబంధనలు ఉల్లంఘించిన వైన్‌షాపు నిర్వాహకులు
### పోలింగ్ పూర్తికాకముందే మద్యం విక్రయాలు

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసే వరకూ మద్యం అమ్మకాలు నిలిపివేయాలన్న ఎక్సైజ్ శాఖ అధికారుల ఆదేశాలను వైన్ షాపుల నిర్వాహకులు ఉల్లంఘించారు. ఈనెల 13న రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు ముందు 11 తేదీ సాయంత్రం 5గంటల నుంచి 13 వ తేదీ ఎన్నికల పోలింగ్ ముగిసే వరకూ మద్యం అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు ప్రకటించారు. మద్యం దుకాణాలతో పాటు మద్యం డిపోలు, మద్యం తయారు చేసే కంపెనీల్లో కూడా మద్యం తయారీతో పాటు విక్రయాలు కూడా నిలిపివేయాలని స్పష్టం చేశారు. అయితే, ఈనెల 11న లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు ముందు మద్యం విక్రయాలను నిలిపివేసిన వైన్ షాప్, బార్, రెస్టారెంట్ల యజమానులు సోమ వారం పోలింగ్ ప్రక్రియ ఇంకా కొనసాగుతుం డగానే యథేచ్ఛగా విక్రయాలను ప్రారంభించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని కీలక ప్రాంతాలలో వైన్, బార్ అండ్ రెస్టారెంట్లు మూసివేయగా, నగర శివారు ఉప్పల్, ఎల్బీ నగర్, వనస్థలిపురం, రాజేంద్రనగర్, హయత్ నగర్ ప్రాంతాలలో సాయంత్రం 4గంటల నుంచే వైన్ షాపులు తెరవడంతో మద్యం ప్రియులు బారులు తీరారు. రెండు రోజులుగా వైన్ షాపులు మూసివేయడంతో తమకు అందినంత స్టాక్ కొను గోలు చేశారు. అయితే, పోలింగ్ ప్రక్రి యపూర్తి కానప్పటికీ వైన్ షాపులు తెరిచి విక్రయాలు జరిపిన విషయాన్ని ఎక్సైజ్‌శాఖ అధికారులు చూసీచూడనట్లు ప్రవర్తించడం గమనార్హం.

## కుక్క దాడిలో ఐదు నెలల పసికందు మృతి

**తాండూరు, మే 14, ప్రభాతవార్త :**వికారాబాద్ జిల్లా తాండూరులో అమానుషం చోటుచేసుకుంది. కుక్క దాడిలో ఐదు నెలల పసికందు మృతి చెందాడు. ఈ సంఘటన తీవ్ర కలకలం రేపింది. ఇందుకు సంబందించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన దత్తు, లావణ్య దంపతులు తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని బసవేశ్వర నగర్‌లో సంగెంకలాన్ గ్రామానికి చెందిన నాగభూషణంకు చెందిన పాలిషింగ్ యూనిట్లో పనిచేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత ఐదు నెలల క్రితం వీరికి బాలుడు (సాయినాథ్) జన్మించాడు. మంగళవారం ఉదయం దత్తు పాలిషింగ్ యూనిట్లో పనిచేస్తుండగా దత్తు భార్య ఇంటి బయట వస్తువులు కొంటుంది. ఇంతలో పాలిషింగ్ యూనిట్లోఉన్న కుక్క వెళ్లి పసికందుపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చింది. అప్పటికే కేకలు విన్న కుటుంబసభ్యులు వచ్చి చూసేసరికి తీవ్ర గాయాలతో పసికందు మృతిచెంది ఉన్నాడు. పసికందుపై దాడిచేసిన కుక్కను బాధిత కుటుంబ సభ్యులు ఆవేశంలో కొట్టి చంపారు. విషయం తెలుసుకున్న కరణ్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.



మంగళవారం వరుణ్‌మోటార్స్‌లో మొదటి ఎపిక్ న్యూ స్విఫ్ట్ కారును ఆవిష్కరించి దృశ్యం

## మారుతి సుజుకి కొత్త ఎపిక్ న్యూ స్విఫ్ట్ విడుదల

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:**మారుతి సుజుకి సరికొత్త జెడ్ సిరీస్ ఇంజన్‌తో ఎపిక్ న్యూ స్విఫ్ట్‌ను విడుదల చేసింది. హైదరాబాద్‌లో మంగళవారం మారుతి సుజుకి డీలర్ వరుణ్ మోటార్స్ మొదటి ఎపిక్ న్యూ స్విఫ్ట్ కారును ఆవిష్కరించింది. ఎంఎస్ఐఎల్ సిబిహెచ్ సురేశ్‌బాబు ఈ కారును ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ సంపత్ చంద్రశేఖర్‌రావు సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో స్విఫ్ట్ దాని సెగ్మెంట్‌లో అత్యంత ఇంధన సమర్థవంతమైన హ్యాచ్ బ్యాక్, ఒక లీటరు 25.75 కిలోమీటర్ల వరకూ కలిగిన సామర్థ్యంతో, గత కార్ల కంటే 14 శాతం మెరుగుదల కలిగి ఉన్నట్లు తెలిపారు. 2005లో ప్రారంభించినప్పటి నుండి దేశంలో 29 లక్షల మంది వినియోగదారులతో స్విఫ్ట్ బ్రాండ్ భారతీయ ఆటోమోటివ్ ల్యాండ్‌స్కేప్‌లో అత్యుత్తమతకు చిహ్నంగా ఉందని వెల్లడించారు. సరికొత్త జెడ్ సిరీస్ ఇంజన్ అనేది ఫ్యూచరిస్టిక్ పవర్ ట్రెయిన్, పనితీరు, స్థిరత్వం యొక్క క్రొత్త కోణాన్ని తీసుకువస్తుందన్నారు. యాక్టివ్, పాసివ్ సేఫ్టీ ఫీచర్‌ల సమగ్ర శ్రేణితో ఎపిక్ న్యూ స్విఫ్ట్‌లో భద్రతా ప్రధాన స్థానాన్ని ఆక్రమించిందని పేర్కొన్నారు. ప్రామాణిక భద్రతా ఫీచర్లు 6 ఎయిర్ బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, హిల్ హోల్డ్ అసిస్ట్, ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్‌తో కూడిన యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, బ్రేక్ అసిస్ట్, రిమైండర్‌లతో కూడిన అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్ బెల్ట్‌లు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ జిఎం కృష్ణకుమార్, డిజిఎం రామ్‌కుమార్, బిఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 92 వేల టన్నుల జొన్నల సేకరణ

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుత యాసంగి మార్కెంటింగ్ సీజనుకు సంబంధించి 91,865 టన్నుల జొన్నలను గోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ మార్క్‌ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించింది. అలాగే జొన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన 327 కోట్ల రూపాయల నిధులను సేకరించేందుకు గాను బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. జొన్నలను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 46 కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించింది. కాగా తెలంగాణలో యాసంగి సీజనులో 2.07 లక్షల ఎకరాల్లో జొన్న పంటను సాగు చేయగా, తద్వారా 1.83 లక్షల టన్నులు దిగుబడి అవుతుందని అంచనా.

# 20న ఎప్ సెట్-2024 ఫలితాలు

### ముగిసిన ప్రాథమిక కీపై అభ్యంతరాల గడువు
### ఎక్స్‌పర్ట్ కమిటీ పరిశీలన అనంతరం ఫైనల్ కీ విడుదల
### గత యేడాది 2374 అభ్యంతరాలు

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2024 పరీక్షల ఫలితాలను ఈ నెల 20న విడుదల చేయడానికి ఎప్ సెట్ అధికారులు కసరత్తుఉ చేస్తున్నారు. ఇప్పటికే ఎప్ సెట్-2024కి సంబంధించి అభ్యంతరాల గడువు ఇప్పటికే ముగిసింది. ఎప్ సెట్‌కి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించడానికి ఎక్స్‌ఫర్ట్ కమిటీని నియమించారు. అభ్యంతరాలను పరిశీలించి ఫైనల్ కీని విడుదల చేయనున్నారు. ఫైనల్ కీ ఆధారంగా ఫలితాలను విడుదల చేయనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ నెల 7 నుంచి 11 వరకు ఎప్ సెట్-2024 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ నెల 7, 8 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరిగాయి. అగ్రికల్చర్, ఫార్మసీకి రెండు రాష్ట్రాల నుంచి 99,890 దరఖాస్తులు వచ్చాయి. వారిలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకి హాజరయ్యారు. వారికి సంబంధించిన ప్రాథమకి కీని మే 11న విడుదల చేశారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఈ నెల 13ఉదయం 11 గంటల వరకు స్వీకరించారు. ఇంజనీరింగ్ పరీక్షలు ఈ నెల 9 నుంచి 11 వరకు జరిగాయి.. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెండు రాష్ట్రాల్లో కలిపి 94 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇంజనీరింగ్‌కి సంబంధించిన ప్రాథమిక కీని మే12న విడుదల చేశారు. ప్రాథమిక కీపై ఉన్న అభ్యంతరాలను ఈ నెల 14(మంగళవారం) ఉదయం 10 గంటల వరకు స్వీకరించారు. ఎక్స్‌పర్ట్ కమిటీ అభ్యంతరాలను పరిశీలించి ఫైనల్ కీని ఇవ్వనుంది. ఫైనల్ కీ ఆధారంగా ఫలితాలను విడుదల చేయనుంది. గత ఏడాది నిర్వహించిన ఎంసెట్-2023కి సంబంధించి ప్రాథమిక కీపై విద్యార్థుల నుంచి మొత్తం 2374 అభ్యంతరాలు వచ్చాయి. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షల ప్రాథమిక కీ పై 674 అభ్యంతరాలు వచ్చాయి. ఇంజనీరింగ్ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీపై 1700 అభ్యంతరాలు వచ్చాయి. ఈ ఏడాది ఎన్ని అభ్యంతరాలు వచ్చాయో ఎప్ సెట్ అధికారులు ప్రకటించి.. ఫైనల్ కీని ప్రకటించి తద్వారా ఫలితాలను ఈ నెల 20న విడుదల చేయడానికి ఎప్ సెట్-2024 అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎప్ సెట్-2024ని జేఎన్‌టీయూ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నెల 21నతో జేఎన్‌టీయూ వీసీపదవీ కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో వీసీ పదవీ కాలం ముగిసే లోపుగానే ఎప్ సెట్ ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. గత ఏడాది పరీక్షలను నిర్వహించిన అనంతరం 11 రోజుల్లో ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది పరీక్షలు ముగిసిన తరువాత 9 రోజుల్లో ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## ఎన్నికల విధుల్లో మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలి

### ఉపాధ్యాయులపై లాఠీ-చార్జీకి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి
### సీఈవోకి టీఎస్ యూటీఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల శిక్షణ, పోలింగ్ సందర్భంగా వడదెబ్బ, రోడ్డు ప్రమాదాలు, గుండె, మెదడు సంబంధిత సమస్యలతో హఠాన్మరణానికి గురైన ఉపాధ్యాయులు, ఉద్యోగుల కుటుంబాలను ఎన్నికల సంఘం ఆదుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమండ్ చేసింది. తీవ్ర అనారోగ్యానికి గురైన ఉద్యోగులు మెరుగైన వైద్య చికిత్సను అందించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ఎన్నికల సంఘాన్ని కోరారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ జిల్లాలో మైనారిటీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ, సిద్దిపేట జిల్లాలో లకావత్ రామన్న, భద్రాద్రి జిల్లాలో జిల్లాపరిషత్ సీనియర్ అసిస్టెంట్ శ్రీకృష్ణ మరణించారని వారు తెలిపారు. ములుగు జిల్లా బూరుగుపేట ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు పోరిక మధుకర్ బ్రెయిన్ స్ట్రోక్‌తో తీవ్ర అనారోగ్యానికి గురై సికింద్రాబాద్ కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల విధుల్లో ఉండగా చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాలకు రూ. 15 లక్షలు ఎక్స్‌గ్రేషియా, జిల్లా ఎన్నికల అధికారులు మంజూరు చేయాల్సి ఉన్నదని.. ఈ మొత్తాన్ని ముందుగా రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి చెల్లించి తదనంతరం కేంద్ర ప్రభుత్వం నుంచి రీయింబర్స్ చేసుకోవాల్సి ఉన్నందున వెంటనే సత్వరమే రాష్ట్రప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాను అందించాలన్నారు. అలాగే కిమ్స్‌లో చికిత్స పొందుతున్న మధు కుమార్‌కి ఎన్నికల సంఘం ఖర్చుతో మెరుగైన వైద్య చికిత్సను అందించాలన్నారు. ఎన్నికల విధుల్లో రెమ్యూనరేషన్‌లో తేడాలను ప్రశ్నించినిందుకు నారాయణఖేడ్ రిసెప్షన్ సెంటర్‌లో ఉపాధ్యాయులపై లాఠీఛార్జీ చేసిన పోలీసులు, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని చావ రవి, జంగయ్య డిమాండ్ చేశారు.

**నారాయణఖేడ్ ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి: సీఈవోకి టీఆర్‌టీఎఫ్ విజ్ఞప్తి**

సమాన రెమ్యూనరేషన్ కోరిన ఉపాధ్యాయులపై నారాయణఖేడ్‌లో పోలీసుల లాఠీఛార్జీకి కారణమైన ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టీఆర్‌టీఎఫ్)రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి అశోక్ కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి విజ్ఞప్తి చేశారు.

## లబ్దిదారుల్లో 7 శాతం మందికి రైతు బంధు నో

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** రైతు బంధు పథకం అమలు విషయంలో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రైతు బందులో సీలింగ్ మొదలు పెట్టిన ప్రభుత్వం తాజాగా రాష్ట్రంలో 7 శాతం రైతులకు రైతు బంధును కట్ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ఏడు శాతంలో పాడుబడ్డ, సాగు చేయని భూములు, ట్యాక్స్ పేయర్లు, పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు ఉన్నట్లు సమాచారం. వీరి భూములకు రైతు బంధు నిలిపివేసేందుకు ఇటీల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సైతం ఆమోదం తెలిపినట్లు వెల్లడైంది. అయితే రైతు భరోసా అమలు చేసే సమయానికి ఈ సీలింగ్ మరింత ఉండే అవకాశాలు కూడా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

## వరి కొయ్యకాలు తగలపెట్టొద్దు
### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :** తెలంగాణలో వరి కొయ్యకాలు తగులపెట్టవద్దని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. దీంతో అనేక ప్రమాదాలు సంభవించడమే కాకుండా ఆస్తి, ప్రాణనష్టంతో పాటు, పర్యావరణ ఆరోగ్యం దెబ్బ తింటుందని చెప్పారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో వరి కొయ్యకాలు తగుపెట్టకుండా చూసేందుకు అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. వీటిని నిరోధించేలా చూడాలని పేర్కొన్నారు. లేని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సీబీఎస్ఈ టెన్త్, 12వ తరగతి ఫలితాల్లో నేషనల్ టాపర్‌గా నారాయణ స్కూల్

### టెన్త్‌లో 500 మార్కులకి గానూ 498
### 12వ తరగతిలో 500 మార్కులకు గానూ 493, 492

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** సీబీఎస్ఈ-2024 ఫలితాల్లో మరోమారు నారాయణ జైత్రయాత్ర కొనసాగింది. అత్యుత్తమ మార్కులతో అగ్రస్థానం కైవసం చేసుకుంది. 10వ తరగతిలో 500 మార్కులకి గానూ 498 మార్కులతో అగస్త్య రేమాని సంచలనం సృష్టించారు. 12వ తరగతిలో ఖ్యాతి శర్మ 500 మార్కులకు 493 మార్కులతో, శామ్ శ్రేయస్ జోసెఫ్. సానా తబస్సుం 492 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. 10వ తరగతిలో 9 మంది విద్యా ర్థులు 495కి పైగా మార్కులను, 49 మంది 490కి పైగా మార్కులను, 156 మంది 485 పైగా మార్కులు సాధించారు. 12వ తరగతిలో మొత్తం 667 మంది 90 శాతంకిపైగా మార్కులను, 1909 మంది 80 శాతంకిపైగా మార్కులు సాధించారు. 10వ తరగతిలో 90 శాతంకి పైగా మార్కులను 2012 మంది విద్యా ర్థులు, 80 శాతంకిపైగా మార్కులను 4219 మంది విద్యార్థులు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్స్ డాక్టరన పి సింధూర, పి శరణి తెలిపారు. ఈ రికార్డును నారాయణ 5 సంవత్సరాలు ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ద్వారా సాధించినట్టు తెలిపారు. ఇలాంటి రికార్డు దక్షిణ భారతదేశంలో మరే ఇతర విద్యాసంస్థ సాధిం చలేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, ఒడిషా, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల్లోని 138 బ్రాంచీల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. టాప్ మార్కులుగానీ సబ్జెక్టుల వారీగా గానీ, అత్యధిక సంఖ్యలో ఫలితాలు సాధించడం నారాయణకు ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ఈ ఫలితాలు నారాయణ పటిష్ట ప్రనాళికకు, ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్ అయిన సీవో స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో మరియు మెడిస్పార్క్, ప్రోగ్రామ్స్‌తో బోధన చేయడం కారణంగానే ఘన విజయాలను కైవసం చేసుకున్నట్టు తెలిపారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల వలనే అద్భుత విజయాలు సాధిస్తున్నట్టు తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు అధ్యాపకేతర సిబ్బందిని నారాయణ డైరక్టర్ కె పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

## 12 సీట్లు గెలవబోతున్నాం

### సర్వే సంస్థలకు అందని ఫలితాలు రాబోతున్నాయి: బిజెపి సీనియర్ నేత ఈటల రాజేందర్



మంగళవారం బిజెపి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**హైదరాబాద్,మే 14 ప్రభాతవార్త:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో మొదటి మీటింగ్‌లో చెప్పినట్లుగా 12 సీట్లు గెలువబోతున్నామని బిజెపి సీనియర్ నేత ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బిజెపి ఎల్పి నేత మహేశ్వర్‌రెడ్డి, కట్టాసుధాకర్, అందె బాలయ్య, మురళీధర్, మాణిక్‌రెడ్డి, అశోక్‌గౌడ్, రాణాన ప్రతాప్‌లతో కలిసి మాట్లాడారు. పది సంవత్సరాల తరువాత ప్రభుత్వం పాలనమీద వ్యతిరేకత ఉంటుందని కానీ మోడిపై పాజిటీవ్ ఓటు పడిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పాడిందే పాడరా అన్నట్లుగా మాట్లాడుతున్నారన్నారు. పది సంవత్సరాల క్రితం మోడి వస్తే దేశం వచ్చిన్నం అవుతుంది అని ఏదైతే మాట్లాడారో ఇప్పుడు కూడా అదే మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ నీచ రాజకీయాలకు మోడి పదేళ్ల పాలననే సమాధానం అన్నారు. మోడి సారధ్యంతో హింసకు తావులేదని, బాంబుల మోతలు లేవన్నారు. దేశప్రతిష్టత పెరిగిందన్నారు. దేశమంతా మోడి మోడి అంటున్నారన్నారు. రేవంత్ ఊరంతా ఒకదారి అయితే ఊసరవెల్లిది ఒకదారి అన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఖయాల్ తప్పి మాట్లాడుతున్నారన్నారు. ఇక్కడ ప్రభుత్వం ఉండగా, ఇన్ని డబ్బులు ఖర్చు పెట్టగా, ఇన్ని హామీలు ఇవ్వగా ఓడిపోతున్నామనే ఫ్రస్టేషన్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు. అతి తక్కువ కాలంలోనే ప్రజలు దృష్టిలో పలచన అయిన సిఎం అన్నారు. పదేళ్ల తరువాత ప్రభుత్వ పాలనమీద వ్యతిరేకత ఉంటుందని, కానీ మోడి పాలన మీద పాజిటీవ్ పడిందన్నారు. ఖమ్మంతో పాటు అన్ని నియోజకవర్గాలలో బిజెపి గట్టిపోటీ ఇచ్చిందన్నారు. సర్వే సంస్థలకు అందని ఫలితాలు రాబోతున్నాయన్నారు. తెలియని నిష్షబ్ద విప్లవం జూన్ 4వ తేదిన ఆవిష్కరించబోతుందన్నారు. తెలంగాణలో భవిష్యత్తు తెలంగాణదే న్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీలేని పోరాం చేస్తామన్నారు.

ఇచ్చిన హామీలు అన్ని తూచ తప్ప కుండా అమలు చేస్తామన్నారు. బిజెపికి మద్దతు తెలిపిన యావత్ తెలంగాణ ప్రజానీకానికి, ఎన్నికల సిబ్బంది, పోలీసు సిబ్బందికి దన్య వాదాలు తెలిపారు.

## రూ.54 కోట్ల జీఎస్టీ చెల్లించాలని నోటీసులు

### ఎక్సైజ్, వాణిజ్య శాఖల మధ్య ముదిరిన వివాదం

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** విలువ ఆధారిత పన్ను (జీఎస్టీ) విషయంలో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖకు మధ్య ఏర్పడిన వివాదం ముదిరి పాకాన పడింది. తాజాగా హాలో గ్రామ్‌ల అమ్మకాలకు సంబంధించి 54 కోట్ల రూపాయల మేర పన్ను చెల్లించాలని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఎక్సైజ్ శాఖ కమిషనర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రధానంగా మద్యం బాటిళ్లపై వేసే హాలోగ్రామీలను డిస్టిలరీలు, బ్రూవరీలు, డిపోలు విక్రయించినందుకు గాను జీఎస్టీ చెల్లించాలంటూ నోటీసులో పేర్కొన్నారు. హాలోగ్రామ్ ఒక్కొక్కటి 30 పైసలు చొప్పున విక్రయించగా, 2017-18 నుండి 2023-24 వరకూ వాటిపై మొత్తం 302,95 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరిందని లెక్క కట్టారు. ఈ మొత్తంపై జీఎస్టీ కింద 54.53 కోట్ల రూపాయలు పన్నుగా చెల్లించాలని నోటీసులో స్పష్టం చేశారు. కాగా డిస్టిలరీల్లో ఉత్పత్తి అవుతున్న మద్యం ఎక్సైజ్ శాఖ గోదాముల ద్వారా సరఫరా కాకుండా పక్కదారిలో మళ్లించడంతో వాణిజ్య పన్నుల ఆదాయం తగ్గినట్లు ఆ శాఖ అధికారులకు అనుమానం వచ్చింది. దీంతో మద్యం వ్యాపార లావాదేవీల్లో ట్రేస్ అండ్ ట్రాకింగ్ సేవలు అందిస్తున్న సి టెల్ కార్యాలయంలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ అకాగమీలో ఉన్న హాలో గ్రామ్‌ల తయారీ కేంద్రం, పంపిణీ సంస్థల్లో సోదాలు నిర్వహించారు. అయితే హాలోగ్రామ్‌ల విక్రయాలపై 2017 నుండి జీఎస్టీ చెల్లించడం లేదని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్‌శాఖ అధికారులకు 54.53 కోట్ల రూపాయల మేర పన్ను చెల్లించాలని నోటీసులు జారీ చేశారు.

## సీబీఎస్‌సీ 10వ తరగతి ఫలితాల్లో డాక్టర్ కేకేఆర్ స్కూల్స్ విద్యార్థుల హవా

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్టు స్కూల్ యాజమాన్యం ప్రకటించింది. స్కూల్ విద్యార్థులు జయన్త్ నాగ్ గట్టు 500 మార్కులకు గాను 489 మార్కులు మరియు అర్జున్ జాగర్లమూడి, వై చరిష్మాలు 487 మార్కులు సాధించారు. 480 మార్కులుపైబడి 16 మంది 475 మార్కులుపైబడి 33 మంది, 470 మార్కులు పైబడి 61 మంది, 460 మార్కులు పైబడి 113 మంది, 450 మార్కులు పైబడి 205 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. స్కూల్ సగటు యావరేజ్ 76.7 శాతంగా నమోదైయింది. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు సిబ్బందికి స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలిపారు.

## సంక్షేమ, అభివృద్ధి పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయి: మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త :**రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం విడుదల చేసిన పత్రికాప్రకటనలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే 200యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్దిదారులు, మహాలక్ష్మిపథకంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సాగించిన మహిళలు, రూ.500కే సిలిండర్లు పొందిన మహిళలు, భవిష్యత్తులో ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆకాంక్షించిన ఓటర్లు, రూ.4000 పెన్షన్ వస్తుందని ఆశించిన ఓటర్లు, రెండు లక్షల రూపాలయ రుణ మాఫీ జరుగుతుందన్న ఆశతో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చారని తెలిపారు. బీజేపీ పార్టీ రిజర్వేషన్లను ఎత్తివేస్తారనే భయంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ఓటర్లకు ఈ సందర్భంగా మంత్రి పొన్నం కృతజ్ఞతలు తెలిపారు.

## కిడ్నీవ్యాధితో జూపార్కులోని బెంగాలీ టైగర్ మృతి

**హైదరాబాద్ (చార్మినార్),మే 14 ప్రభాతవార్త :** కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో మంగళ వారం అభిమన్యు (9) బెంగాలీ టైగర్ మృతి చెందింది. జూపార్కులో 2015వ సంవత్సరం జనవరి నెల రెండవ తేదీన బద్రీ, సురేఖల తల్లిదండ్రులకు అభిమన్యు మగ తెల్ల పులి పుట్టింది. కాగా 21-4-2023 నుంచి అభిమన్యు టైగర్ కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నది. ఈ నెల 12వ తేదీ నుంచి అభిమన్యు బెంగాలీ టైగర్ ఆహారాన్ని తీసుకోవటం లేదు. తీవ్ర అనారోగ్యానికి గురైన అభిమన్యు టైగర్ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జూపార్కులో మృతి చెందింది.

జూపార్కుకు చెందిన వైద్యులు కిడ్నీ వ్యాధితో చనిపోయిన అభిమన్యు టైగర్‌కు పోస్టుమార్టం నిర్వహించారు.

కాగా అభిమన్యు బెంగాలీ టైగర్ మృతి చెందటంతో ప్రస్తుతం జూపార్కులో 17 తెల్ల పులులు ఉన్నాయి.

## బిజెపి అన్ని పార్టీలకంటే ఎక్కువ సీట్లు సాధించబోతోంది

### కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదు
### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్,మే 14 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి 370 సీట్లు, ఎన్‌డిఏ కూటమికి 400 సీట్లు రాబోతున్నాయని బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి హామీలను, దేవుళ్లపై పెట్టిన ఒట్లకు ప్రజలకు ఏ మాత్రం విశ్వసనీయత లేదన్నారు కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుకు నోచుకోవాలంటే రూ.2లక్షల కోట్లు కావాలని వివరించారు. అయితే రాష్ట్రాన్ని మరింత అప్పులకుప్పగా మార్చి, తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి తీసుకెళ్తోందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి రేవంత్‌రెడ్డి సైతం కెసిఆర్ బాటలలోనే నడుస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతి పరులపై చర్యలు తీసుకోలేదన్నారు. ధరణి సమస్యల పరిష్కారానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ చచ్చిన పాముల మారిందని విమర్శించారు. గ్యారెజ్ నుంచి కారు బయటకు వచ్చే పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కటడమే గగమని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ విలీనం ఖాయమన్నారు. తెలంగాణ వచ్చినప్పుడే బిఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని కెసిఆర్ కుటుంబంతో కలిసి సోనియాగాంధీ కాళ్ల ముందు మోకరిల్లిన సంగతి తెలంగాణ సమాజానికి తెలుసునన్నారు. అయితే అధికారం దాహంతో విడిగా పోయిన విషయం ప్రజలు మర్చిపోలేదన్నారు. ప్రధాని నరేంద్రమోడి పట్ల ప్రజాధరణను సహించలేక పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకును అడ్డుకునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పరోక్షంగా ఏకమై అనేక కుట్రలు చేశారంటూ ఆరోపించారు. కానీ తెలంగాణ ప్రజలు దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న నరేంద్రమోడికి మద్దతుగా నిలిచి బిజెపిని గెలిపించేందుకు ముందుడుగు వేశారన్నారు. లోకసభ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేలవిడిచి సాము చేసి అలవిగానీ హామీలు ఇచ్చారన్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టిన రేవంత్‌రెడ్డి ఆస్టులోపు రైతులకు రుణమాఫీ చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి ఆగస్టు సంక్షోభం తప్పదని హెచ్చరించారు. బిజెపి రాజ్యాంగాన్ని మార్చుతుందన్న సిఎం రేవంత్‌రెడ్డి చేసినన ప్రచారాన్ని ప్రజలు ఎవరూ నమ్మలేదన్నారు. హామీలు అమలు చేయకపోతే ప్రజలు కాదు, కాంగ్రెస్ నాయకులే తిరగతబడతాన్నారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా ఎస్సీ, ఎస్టీ, బిసి ఆప్రజలు ఆ పార్టీకి విశ్వసఇంచలేదన్నారు. ఫేక్ వీడియో తయారు చేసిన రేవంత్‌రెడ్డి ఫేక్ సిఎం అంటూ ఎద్దేవా చేశారు. లోకసభ ఎన్నికల్లో సహకరించిన ప్రజలకు, మీడియాకు దన్యవాదాలు తెలిపారు.

15-5pg10.qxd:15-5pg10.qxd 01/01/01 6:12 AM Page 1



# పడి లేచిన బెంగళూరు



## పది రోజుల్లో పది నుండి ఐదో స్థానం
## మరో మ్యాచ్‌తో ప్లే ఆఫ్స్‌కు టీమ్
## 18న చెన్నైతో చివరి లీగ్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో దారుణ వైఫల్యాలతో విమర్శల పాలైన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు పని ఇక అయిపోయిందనుకున్న తరుణంలో మళ్లీ విధ్వంశాలు సృష్టిస్తూ తన సత్తా ఏంటో చూపుతోంది. వరుస మ్యాచులోనఓటమి పాలై ప్లే ఆఫ్స్‌కు దూరమైందనుకున్న తరుణంలో పడి లేచిన కెరటంలా విజృంభిస్తోంది. ఓ దశలో తొలి 8 మ్యాచ్‌ల్లో ఒకటిగెలిచి ప్లేఆఫ్స్ రేసు నుండి అన్ని జట్ల కంటే ముందే నిష్క్రమించినట్లు కనిపించిన బెంగుళూరు ఆ తర్వాత మాత్రం టాప్ గేర్‌లో దూసుకెళుతోంది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో వరుస విజయాలు సాధిస్తూ 10రోజుల వ్యవధిలోనే అట్టడుగు స్థాయి నుండి 5వ స్థానానికి వచ్చి చేరింది. అంతేకాకుండా తన నెట్ రన్ రేట్‌ను గణనీయంగా పెంచుకుంటూ, ఇప్పుడు ప్లేఆఫ్స్ దిశగా దూసుకెళుతోంది. దీంతో ప్లేఆఫ్స్ చేజారిందనుకున్న క్రికెట్ అభిమానుల నిరాశకు తాజాగా ఆశల ఊపిరిపోస్తోంది. వరుస విజయాలతో ఎట్టకేలకు ప్లే ఆఫ్స్‌కు కూత వేటు దూరానికి దగ్గరైంది. మరో మ్యాచ్‌లో గెలిస్తే ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశానికి దగ్గరైంది. తాజాగా జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు వరుసగా ఐదో విజయాన్ని నమోదు చేసింది. దీంతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానానికి చేరింది. ఈ సీజనులో తొలి 8 మ్యాచ్‌ల్లో ఒకే విజయం సాధించి బెంగుళూరు రెండు పాయింట్లు మాత్రమే కలిగి ఉంది. నెట్ రన్‌రేట్ కూడా 1.05తో ఉంది. దీంతో ఈ జట్టు ఇంటికి చేరిందనుకుని అందరకూ భావించారు. ఆతర్వాత వరుసగా 5 మ్యాచ్‌ల్లో గెలుపొందింది. గుజరాత్ టైటాన్స్‌ను రెండు సార్లు, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. మెరుగైన నెట్ రన్ రేట్ పెరగడంతో కేవలం పది రోజుల వ్యవధిలోనే పాయింట్ల పట్టికలో పదో ప్లేస్ నుండి ఐదవ ప్లేస్‌కు ఎగబాకింది. లీగ్ దశలో చివరి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, అందులో గెలిస్తే ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం ఉంటుంది. కాగా ఈ నెల 18న చెన్నై సూపర్ కింగ్స్‌తో తన చివరి లీగ్ దశ మ్యాచ్ ఆడనుంది. ఏడు ప్లేసులో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ ఈ నెల 14 మ్యాచ్‌తో కలిపి మరో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగు పడాలంటే ఈ రెంటింట్లో కనీసం ఒక్క దాంట్లో అయిన లక్నో ఓడిపోవాలి. ఇక బెంగుళూరు జట్టు తన చివరి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఫస్ట్ బ్యాటింగ్ చేస్తే దాదాపు 18 పరుగుల తేడాతో ఓడించాల్సి ఉంది. రెండో బ్యాటింగ్ చేస్తే 18.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేజ్ చేయాలి. ?ఇక ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నోసూపర్ జెయింట్స్‌లు సైతం రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో సమానంగా పాయింట్లు కలిగి ఉన్నా నెటన రన్ రేట్ తక్కువగా ఉంది.



## ఎలోర్డా కప్‌లో నిఖత్ శుభారంభం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక మైన ఎలోర్డా కప్‌లో వరల్డ్ ఛాంపియన్, ఇండియన్ స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ శుభారంభం చేసింది. కజకిస్తాన్‌లోని ఆస్టానా వేదికగా జరిగిన 52 కేజీ తొలి రౌండ్‌లో నిఖత్ తన ప్రత్యర్థి రఖైంబర్ది ఝున్‌సయాపై పంచ్‌ల వర్షం కురిపించింది. 5-0తో ఘన విజయం సాధించింది. 48 కేజీల విభాగంలో మీనాక్షి 4-1తో కజకిస్థాన్ బాక్సర్ గాస్సిమోవా రోక్సానాను ఓడించింది. అలాగే 50 కేజీల బౌట్‌లో అనామిక కూడా గెలిచింది. ఆమె పంచ్‌ల దెబ్బకు ప్రత్యర్థి జుమాబయేవా అరైలిమ్ తట్టుకోలేకపోవడంతో మొదటి రౌండ్ లోనే పోటీని ఆపిన రిఫరీ అనామికను విజేతగా ప్రకటించారు. అయితే ఇష్మీత్ సింగ్ 75 కేజీల విభాగంలోను, సోనియా 54 కేజీల విభాగంలో తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు.



## ఒలింపిక్స్‌కు భారత్ షూటర్లకు బెర్త్ ఖాయం

**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్‌లో భారత్ మహిళా షూటర్లు బెర్త్ సాధించారు. వీరిలో హైదరాబాద్‌కు చెందిన షూటర్ ఇషా సింగ్ కూడా ఒలింపిక్స్ బెర్తును దక్కించుకున్న వారిలో ఉంది. భోపాల్ వేదికగా జరుగుతున్న ఒలింసిక్స్ సెలక్షన్ ట్రయల్స్‌లో భాగంగా మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్ టీ 4లో భారత్ స్టార్ షూటర్లు మనూ భాకర్ 586 స్కోరు చేయగా, ఇషా సైతం 586 పాయింట్లతో టాప్-2లో నిలిచింది. దీంతో పారిస్ ఒలింపిక్స్‌లో ఖరత్ కోటాను ఖాయం చేశారు. కాగా ఇదే విభాగంలో అనిష్ భన్వాలా, విజయ్‌వీర్ సింగ్‌లు సైతం ఒలింపిక్స్‌కు అర్హత సాధించడం విశేషం.



## టీమిండియా హెడ్ కోచ్ భర్తీకి నోటిఫికేషన్
### దరఖాస్తులకు ఈ నెల 27 చివరి తేదీ

**ఢిల్లీ:** టీమిండియాకు కొత్త హెడ్ కోచ్ నియామకంపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) దృష్టి సారించింది. 1971 నుండి 2021 వరకూ హెడ్ కోచ్‌లుగా పలువురు పనిచేశారు. 2021 నుండి పనిచేస్తున్న ప్రస్తుత కోచ్ రాహుల్ ద్రవిడ్ జూన్1 నుండి అమెరికా వేదికగా జరగబోయే టీ 20 వరల్డ్ కప్ ఈవెంట్‌తో పదవీ కాలం ముగుస్తోంది. దీంతో ఈ పదవి భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత కలిగిన వారు ఈ నెల 27వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అప్లికేషన్లను పరిశీలించి షార్ట్ లిస్ట్ చేసిన క్యాండిడేట్లను మాత్రమే పర్సనల్ ఇంటర్వ్యూకు పిలుస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. బోర్డు నిర్దేశించిన అర్హతలు ప్రకారం 60 ఏళ్ల కంటే తక్కువ వయస్సుతో పాటు, కనీసం 30 టెస్టులు, 50 వన్డేలు ఆడి ఉండాలని పేర్కొంది. అంతే కాకుండా కనీసం రెండేళ్లు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని వెల్లడించింది. ఎంపికైన హెచ్ కోచ్ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ ముగిసిన వెంటనే జూలై 1 నుండి బాధ్యతలు స్వీకరిస్తారు. 2027 డిసెంబరు 31 వరకూ ఈ పదవిలో కొనసాగుతారు. కొత్త కోచ్‌గా బాధ్యతలు చేపట్టబోయే వారు శ్రీలంకలో జరిగే టెస్టు మ్యాచ్ బాధ్యతలు అందుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, సొంతగడ్డపై జరిగే బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో టెస్టు సిరీస్‌లు, 2025లో పాకిస్తాన్ వేదికగా ఛాంపియన్ ట్రోఫీ, ఇంగ్లాండ్ టూర్, తదుపరి శ్రీలంకతో జరగబోయే టీ 20 వరల్డ్ కప్, 2027లో దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే వరల్డ్ కప్‌లకు కూడా అటెండ్ కావాల్సి ఉంటుంది. వీటన్నింటితో పాటు టీమిండియాలో ప్రస్తుత సీనియర్లు అయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో కలిసి జట్టును ముందుకు నడిపించాల్సి ఉంటుంది.

## వాణిజ్యం

## మూడోరోజూ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, మే 14:** స్టాక్ సూచీలు మూడో రోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. నిఫ్టీ 22,200 స్థాయిలో స్థిరపడితే సెన్సెక్స్ 73,104.61 పాయింట్ల వద్ద ట్రేడింగ్ నిలిపి వేసింది. నిఫ్టీలో మెటల్, ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీలు లాభాల్లో నడిచాయి. ఎఫ్ఎంసిజి, ఫార్మా, హెల్త్‌కేర్ షేర్లు క్షీణించాయి. ఇక ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్‌పరంగా చూస్తే 328.48 పాయింట్లు పెరిగి 73,104.61 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచి 113.80 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. కీలక సూచీలన్నీ ఎంతో మద్దతుగానిలిచాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 1.14శాతం, స్మాల్‌క్యాప్ సూచి 1.79శాతం పెరిగాయి. మార్కెట్లలో 2698 కంపెనీల షేర్లు పెరిగాయి. 1116 కంపెనీల షేర్లు క్షీణించాయి. మొత్తం 109 కంపెనీల షేర్లు స్థిరంగా ముగిసాయి. ఎన్ఎస్ఇ ఇండియా అనిశ్చితి సూచీ 1.96శాతం క్షీణించి 20.20కి చేరింది. నిఫ్టీ మెటల్‌సూచి 2.77శాతం పెరిగి 9347.15కి పెరిగింది. సూచీ 5.72శాతం మేర మూడు ట్రేడింగ్‌లలో పెరిగింది. నేషనల్ అల్యూమినియం కంపెనీ 6.87 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 5.49శాతం, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా 4.81శాతం, వేదాంత 4.66శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 4.63శాతం జిందాల్ స్టీల్ అండ్ పవర్ 4.12శాతం, ఎన్ఎండిసి 3.56శాతం, హిందూస్థాన్ కాపర్ 3.35శాతం, జెఎస్‌డబ్ల్యు స్టీల్ 2.37శాతం, హిందాల్కో ఇండస్ట్రీస్ 2.06శాతం పెరిగాయి. ఇతరత్రా హిందూస్థాన్ జింక్ మాత్రం 3.13శాతం క్షీణించింది. ఆరతి ఫార్మాల్యాబ్స్ 16.65శాతం పెరిగింది. నికరలాభాలు 52శాతం పెరగడమే ఇందుకు కారణం. ఎథోస్ 5.14శాతం పెరిగింది. ఎలక్ట్రోస్టీల్ క్యాస్టింగ్స్ 7.82శాతం పెరిగింది. వీటన్నింటికీ కంపెనీ నికరలాభాలు ఎంతో మద్దతు నిచ్చాయి. జిందాల్ స్టీల్ అండ్ పవర్ 4.33శాతం కొచిన్ షిప్ యార్డ్ 11.82శాతం, కోరమాండల్ ఇంటర్నేషనల్ 2.33శాతం పెరిగాయి. ఇక జైడస్ వెల్‌నెస్ షేర్లు 0.75 శాతం పెరిగాయి. కంపెనీ నికరలాభాలు 3.4శాతం పెరగడంతో షేర్లకు దన్నుగా నిలిచాయి. దేవయాని ఇంటర్నేషనల్ 0.71శాతంపెరిగింది. ఐఆర్ఐనాక్స్ 1.43 శాతం క్షీణించింది. గ్లోబల్ మార్కెట్లపరంగాచూస్తే యూరోప్, ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడ్‌అయ్యాయి. గ్లోబల్ ఇన్వెస్టర్లు అమెరికా తాజా ద్రవ్యోల్బణగణాంకాలపై ఫోకస్ పెంచారు. జపాన్ టోకు ధరల ద్రవ్యోల్బణ సూచి 0.9శాతం పెరిగింది. అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగిసాయి. డౌజోన్స్ 0.21శాతం క్షీణించింది. ఎస్అండ్‌పి 500 నిలకడగా కొనసాగింది. ఇక నాస్‌డాక్ స్వల్ప లాభాలు అంటే 0.29 శాతం పెరిగింది.



## ఆఫీసుకు రాకుంటే ఉద్వాసన తప్పదు..

**ముంబై, మే 14:** ఆఫీసులకు రావాలని చెప్పినా పెడచెవిన పెడుతున్న టెక్కీలను తొలగించవచ్చని ఐటి మేజర్ కాగ్నిజెంట్ హెచ్చరించిందని వెల్లడైంది. ఏప్రిల్ 15న ఉద్యోగులకు రాసిన లేఖ ప్రకారం కంపెనీ హెచ్చరించినప్పటికీ ఆఫీసులకు రాని ఉద్యోగులు ఎప్పటి నుంచి హాజవుతారో చెప్పాలని కోరింది. ఆఫీసులకు హాజరు కావడంలో వైఫల్యం కంపెనీ విధానాల ప్రకారం తీవ్రమైన దుష్ప్రవర్తనకు దారితీస్తుందని అందులో పేర్కొంది. అలాంటి ఉద్యోగులపై తగిన క్రమశిక్షణ చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. దీనికి ముందు ఫిబ్రవరిలో ఐటి సేవల సంస్థ భారతదేశంలోని తన ఉద్యోగులను వారానికి మూడు రోజులు ఆఫీసుల నుంచి పనిచేయాలని కోరిన విషయం విదితమే. ఈ విషయాన్ని కాగ్నిజెంట్ సిఇఒ రవి కుమార్ ఫిబ్రవరిలో ఉద్యోగులకు కమ్యూనికేట్ చేశారు. వారానికి మూడు రోజులు ఆఫీసులకు రావాలని లేదా వారి టీమ్ లీడర్ చెప్పినట్లుగా హాజరవ్వాలని చెప్పారు. వార్షిక నివేదిక ప్రకారం కంపెనీలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,47,700 ఉండగా, వీరిలో 2,54,000 మంది భారతదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. ఒక అడుగు ముందుగానే ఉన్న భారతీయ టెక్ కంపెనీలు టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రోలు తమ ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు రావాల్సిందిగా 2023లోనే నిర్దేశించాయి. టెక్ దిగ్గజం టిసిఎస్ ఏకంగా వారంలో 5 రోజులు ఆఫీసులకు రావాల్సిందేనని చెబుతూ తదనుగుణంగా షెడ్యూల్ రూపొందించింది. తాజా డేటా ప్రకారం కాగ్నిజెంట్ అట్రిషన్‌రేటు 10శాతం పాయింట్లు తగ్గి 12 నెలల ప్రాతిపదికన 13.1 శాతానికి చేరుకుంది. మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో రేటు ఒకశాతం పెరిగి 82 శాతానికి చేరుకుంది. కాగ్నిజెంట్ క్లయింట్లు విచక్షణతో ఖర్చు చేయడం వల్ల ఆదాయం యేడాది ప్రాతిపదికన 1.1శాతం పడిపోయి 4.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

## విన్‌సోల్ ఇంజినీర్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, మే 14:** దేశీయస్టాక్ మార్కెట్లో విన్‌సోల్ ఇంజినీర్స్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. పునరుత్పాదక ఇంధన సంస్థ ఐపిఒ షేర్లు మొదటి రోజే 386శాతం కంటే ఎక్కువ లాభాలను ఇన్వెస్టర్లకు అందించి అద్భుతమైన లిస్టింగ్ నమోదు చేశాయి. వాస్తవానికి కంపెనీ తన ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరుకు గరిష్ఠ ధరను రూ.75గా నిర్ణయించిన విషయం విదితమే. మార్కెట్ లిస్టింగ్ సమయంలో విన్‌సోల్ షేర్లు ఎన్ఎస్ఇలో 386 శాతం లాభంతో ఒక్కోటి రూ.365 రేటు వద్ద బలమైన జాబితాను నమోదు చేశాయి. వాస్తవానికి కంపెనీ ఐపిఒ తొలిరోజు నుంచే ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందనను అందుకుంది. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు 3 రోజుల్లో 46.86 కోట్ల ఈక్విటీ షేర్లను కొనుగోలుకు బిడ్డింగ్ వేశారు. వాస్తవానికి కంపెనీ ఐపిఒ కోసం విక్రయానికి ఉంచిన మొత్తం ఈక్విటీ షేర్లు కేవలం 22.32 లక్షలు మాత్రమే. అంటే కంపెనీ ఇష్యూ చేసిన షేర్ల కంటే 209.98రెట్లు ఎక్కువ సబ్‌స్క్రైబ్ చేయబడ్డాయి. దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్లు తాజా ఇష్యూకి అత్యధికంగా సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. వారు తమ రిజర్వ్ చేసిన వాటా కంటే 357.4 రెట్లు ఎక్కువ దరఖాస్తులు చేశారు. ఇదే క్రమంలో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు రెండో స్థానంలో కేటాయించిన కోటా కంటే 200.66 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు వారికి కేటాయించిన భాగం కంటే 16.5 రెట్లు ఎక్కువ సబ్‌స్క్రైబ్ చేశారు. రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఐపిఒ మే 6 నుంచి మే 9 వరకు అందుబాటులో ఉంది. పునరుత్పాదక ఇంధన పరిశ్రమకు సేవలను అందించే సంస్థ విన్‌సోల్ తన ఐపిఒ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.71-75గా నిర్ణయించింది.



## కార్లు, టూవీలర్ల ఎగుమతుల్లో 20% వృద్ధి

**ముంబై, మే 14:** ప్యాసింజర్‌కార్లు, టూవీలర్ల ఎగుమతులు గతనెలలో 20శాతానికిపైగా పెరిగాయి. ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సమాఖ్య వెల్లడించిన గణాంకాలను చూస్తే టూవీలర్ ఎగుమతులు 5.3శాతంపెరిగి 3.458 మిలియన్ యూనిట్లకు చేరాయి. ఇక ప్యాసింజర్ వాహనాల ఎగుమతులు కూడా 1.5శాతం పెరిగి 6.72 లక్షలయూనిట్లుగా ఉన్నాయి. ఇటీవలి నెలల్లోనే కొంతమేర ఎగుమతి మార్కెట్లలో పెరుగుదల నమోదు చేసింది. ఏప్రిల్‌లో టూవీలర్ ఎగుమతులు 24.3శాతం పెరిగాయి. 3,20,877యూనిట్లుగాఉంది. ప్యాసింజర్ వాహనాల ఎగుమతులు కూడా 21.1శాతం పెరిగి 49,563 యూనిట్లుగా ఉన్నాయి. ఇన్వెస్టర్ల కాన్ఫరెన్స్ కాల్‌లోనే హీరో సిఇఒ నిరంజన్‌గుప్తా మాట్లాడుతూ నాలుగో త్రైమాసికంలో మళ్లీ ఎగుమతులు రికవర్ అయ్యాయన్నారు. మారుతిసుజుకి కార్పొరేట్ అఫైర్స్ అధిపతి రాహుల్ భారతి మాట్లాడుతూ కంపెనీ సుమారుగా 2.83 లక్షల యూనిట్లు ఈ ఏడాదిఎగుమతిచేసింది. నాలుగేళ్లక్రితం లక్ష యూనిట్లు మాత్రమే ఎగుమతిచేసిందని, ఆ రికార్డును మేమే అధిగమించామన్నారు. వచ్చే ఏడాది 3 లక్షల యూనిట్ల వరకూ ఎగుమతి చేయగలమని ఆయన ధీమా వ్యక్తం చేసారు. లాభదాయకతపరంగా మరింతగా వృద్ధి నమోదు చేస్తామన్నారు.



## లాభాల్లో ప్రభుత్వ బ్యాంకులు రికార్డ్!

**న్యూఢిల్లీ, మే 14:** ప్రభుత్వ రంగ బ్యాంకులు రికార్డు లాభాలను నమోదు చేశాయి. మార్చితో ముగిసిన 2023-24 ఆర్థికసంవత్సరంలో అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల లాభం రూ.1.4 లక్షల కోట్లు దాటింది. మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు నికర లాభం అంతకుముందు యేడాది రూ.1,04,649 కోట్లు లాభాన్ని ఆర్జించగా, 35శాతం వృద్ధితో రూ.1,41,203 కోట్ల నికర లాభం నమోదైంది. ఇందులో బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ వాటానే 40శాతం కావడం గమనార్హం. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో 2023-24పూర్తి ఆర్థికసంవత్సరానికి ఎస్‌బిఐ రూ.61,077 కోట్ల లాభాన్ని నమోదుచేసింది. అంతకుముందు యేడాదివచ్చిన లాభం రూ.50,232 కోట్లతో పోలిస్తే ఇది 22శాతం అధికం. పంజాబ్ నేషనల్ బ్యాంకు లాభం ఏకంగా 228శాతం వృద్ధి చెందిం ది. సమీక్షిస్తున్న ఆర్థిక సంవత్స రంలో రూ.8,245 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. యూనియన్ బ్యాంకు 62శాతం వృద్ధితో రూ.13,649 కోట్లు, సెంట్రల్ బ్యాంకు 61శాతం వృద్ధితో రూ.2,549 కోట్ల లాభాన్ని ప్రకటించాయి. బ్యాంకు ఆఫ్ ఇండియా 50శాతం వృద్ధితో రూ.6,318 కోట్లు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర 56శాతం వృద్ధితో రూ.4,055 కోట్లు, ఇండియా బ్యాంకు 53 శాతం వృద్ధితో రూ.8,063కోట్ల నికర లాభాన్ని నమోదు చేశాయి. 12 బ్యాంకుల్లో పంజాబ్ సింధ్ బ్యాంకు ఒక్కటే లాభాల్లో క్షీణత నమోదైంది. ఆ బ్యాంకు లాభం 55శాతం క్షీణించి రూ.595 కోట్లుగా నమోదైంది. ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులైన బ్యాంకు ఆఫ్ బరోడా 17,788 కోట్ల రూపాయలు, కెనరా బ్యాంకు 14,554 కోట్ల రూపాయలకు పైగా నికర లాభాన్ని ప్రకటించాయి.



## పెరగనున్న మొబైల్ రీఛార్జ్ ధరలు!

**ముంబై, మే 14:** మొబైల్ ఫోన్ యూజర్లకు షాక్. త్వరలో ఫోన్ బిల్లులు తడిసి మోపెడు కానున్నాయి. దేశంలోని మొత్తం లోక్‌సభ స్థానాల ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే నాలుగో రౌండ్ టారిఫ్ ధరల్ని పెంచేందుకు టెలికం కంపెనీలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. 25శాతం టారిఫ్‌ధరల పెంపు భారీగా ఉన్నప్పటికీ పట్టణ, గ్రామీణ ప్రాంతాల యూజర్లకు భరించే ఆర్థిక సామర్థ్యం ఉన్నట్లు వెలుగులోకి వచ్చిన నివేదికలుచెబుతున్నాయి. ముఖ్యంగా టెలికం సేవల్ని వినియోగించుకునేందుకుగాను ప్రస్తుతం పెట్టే ఖర్చు 3.2శాతంతో పోలిస్తే పట్టణ గృహాల మొత్తం వ్యయంలో 3.6శాతానికి పెరుగుతుందని అంచనా. అదేవిధంగా గ్రామీణ చందాదారుల కోసం ఈ సఖ్య ప్రస్తుత 5.2 శాతం నుంచి 5.9శాతానికి పెరుగుతుందని అంచనా. టారిఫ్ 25శాతం పెంచితే టెలికాం ఆపరేట ర్ల ఎఆర్‌పియు 16శాతం పెరుగుతుందని నివేదిక వెల్లడించింది. ఎయిర్‌టెల్‌కు ఒక్కో యూజర్ నుంచి వచ్చే ఆదాయం అత్యధికంగా రూ.29, జియో 26శాతం ఉందని యాక్సిస్ కేపిటల్ ఎస్టిమేట్ తెలిపింది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో జియో ఎఆర్‌పియు రూ.181.7గా ఉంది. ఎయిర్‌టెల్‌కు రూ.208, వొడాఫోన్ ఐడియాకు రూ.145గా ఉంది. టారిఫ్ ధరలు పెరిగితే ఒక్కో యూజర్ నుంచి వచ్చే ఆదాయం పెరుగుతుంది. ఆ ప్రభావం కంపెనీ లాభాలు పెరిగేందుకు దోహదం చేస్తోంది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14